


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:65:- శనివారం 18 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 20:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## భారత్‌ను ఎవ్వరూ ఆపలేరు



- దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం తుది దశలో ఉందన్న ప్రధాని మోదీ
- మావోయిజం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తా.. ఇది నా గ్యారెంటీ అన్న ప్రధాని
- గత 72 గంటల్లో ఏకంగా 303 మంది నక్సలైట్ల లొంగుబాటు
- ఒకప్పుడు 125 జిల్లాల్లో ఉంటే.. ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితం
- గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై మోదీ విమర్శలు

**దిల్లీ,అక్టోబర్ 17 (మనసులోమాట):** అన్ని అవరోధాలు ఎదురైనా భారత్ వృద్ధిని ఎవ్వరూ ఆపలేరని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి అని.. ద్రవ్యోల్బణం రేటు 2శాతానికి తక్కువగా, జీడీపీ వృద్ధి 7శాతానికి పైగా ఉందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వహించిన సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. ఉగ్రదాడులపై భారత్ మౌనంగా ఉండటం లేదన్నారు. గగనతల, సర్జికల్

మిగతా 2

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

-26 మందితో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ దేవవ్రత్

-క్యాబినెట్‌లో క్రికెటర్ రవీంద్ర జడేజా సతీమణి రివాబాకు చోటు

2





## నేడు బీసీ బంద్

సమాజంలోని అన్నివర్గాలు వారు తమ ఆకాంక్షల మేరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ లబ్ధిపొందుతూ ముందుకువస్తున్నారు. కానీ వెనుకబడిన తరగతులు మాత్రం ఇప్పటికీ వారి హక్కుల సాధనలో వెనకబడే ఉన్నారు. రాష్ట్ర జనాభాలో అధికశాతం బీసీలే. వారిని పార్టీలు, ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తూ వచ్చాయి. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడంలో జరుగుతున్న పరిణామాలే దీనికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుచూస్తుంటే రిజర్వేషన్ల కోసం బీసీలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ నెరవేరేనా.. అనే అనుమానం కలుగుతున్నది. గడిచిన రెండేళ్ల కాలంలో చోటుచేసుకున్న అనేక మలుపులను గమనిస్తే, రాజకీయ ప్రయోజనాల నడుమ బీసీలు తీవ్రంగా మోసపోయారని స్పష్టమవుతున్నది. రిజర్వేషన్లు అమలు చేయాలంటే చట్ట సవరణ అవసరమనే విషయం కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తెలియనిది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్వతంత్ర భారతదేశాన్ని అత్యంత ఎక్కువ కాలం పాలించింది.. ఇటు ఉమ్మడి ఏపీలో అత్యధికంగా పాలించింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం తెలిసిందే. కాంగ్రెస్ హయాంలోని కేంద్ర ప్రభుత్వంలోనూ ఇలాంటి నిర్ణయాలు జరిగాయి. కానీ ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ధోరణి అందుకు భిన్నంగా ఉందని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే చట్ట సవరణ లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయడం సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మభ్యపెడుతున్నదనే ఆగ్రహం వ్యక్తమవుతున్నది. బీసీ డిక్లరేషన్‌లో రిజర్వేషన్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీసీలను మోసగించిందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

### అన్ని పార్టీల మద్దతు..!

### బీసీలను ఏమార్చేందుకేనా.. ?

### మరి 42శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్నది ఎవరు ?

### కాంగ్రెస్, బీజేపీ రాజకీయ ఎత్తుగడ..!అయోమయంలో బీసీలు, ప్రజలు.!

హైదరాబాద్ (మనసులో మాట): అందరూ శాఖాహారులే- రొయ్యల మూట మాయం అయిందన్న చందంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో నేడు బీసీ బంద్ జరగబోతుంది. రాష్ట్రంలో గత కొంత కాలంగా బీసీ రిజర్వేషన్ల చుట్టు తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగానే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9ని తీసుకువచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ జీవోపై న్యాయస్థానం స్టే విధించింది. దీంతో స్థానిక ఎన్నికలకు బ్రేక్ పడింది. కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. అయితే ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఏమైనా మెరిట్స్ ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించుకోవచ్చని సూచించింది. ఫలితంగా రిజర్వేషన్ల పెంపు అంశం మరింత సంక్లిష్టంగా మారినట్లు అయింది. తాజా పరిణామాలపై బీసీ సంఘాలు తీవ్రస్థాయిలో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హై కోర్టు స్టే ఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్ ను పక్కన పెట్టడంతో బీసీ సంఘాలు తమ పోరాటాన్ని

మిగతా 2

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం




**అమరావతి, 17 అక్టోబరు (మనసులోమాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా

మిగతా 2

## ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం

- వడ్డెర్లకు మైనింగ్ లీజుల విధానం సిద్ధం చేయండి
- రాష్ట్రంలో ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం
- మైనింగ్ లో శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషణ
- గనులు, ఉచిత ఇసుక విధానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి, అక్టోబరు 17: (మనసులో మాట ) :** రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34

మిగతా 2

## ఉపరాష్ట్రపతి నివాసానికి బాంబు బెదిరింపు




**మైలాపూర్,.అక్టోబరు 17: (మనసులో మాట) :** చెన్నైలో మైలాపూర్ లోని ఉపాధ్య క్షుడు సి.పి. రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు వచ్చిం దని, అది కేవలం బూటక మని పోలీ సులు శుక్రవారం తెలిపారు. ఇక్కడి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి ఈమెయిల్ బెదిరిం పులు వచ్చిన తర్వాత, బాంబు

మిగతా 2

## ఉక్రెయిన్‌కు 2 వేలతో మహాక్ క్షిపణులు

- పుతిన్‌తో ట్రంప్ ఫోన్ సంభాషణ
- ప్రతిపాదనపై పుతిన్ నుంచి వ్యతిరేకత వచ్చిందని ట్రంప్ స్పష్టీకరణ




**వాషింగ్టన్, అక్టోబరు 17: (మనసులో మాట) :**ఉక్రెయిన్ రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం

మిగతా 2

## ఆర్జేడీ-కాంగ్రెస్‌ను ఊడ్చేద్దాం

- బీహార్‌లో ఓటర్లకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు
- సరన్ జిల్లా నుంచి బీజేపీ ఎన్నికల ప్రచారం ప్రారంభం
- మహాఘట్బంధన్‌పై విమర్శలు



2

## ఆయుధం వీడిన ఆశన్న

- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సమక్షంలో లొంగుబాటు
- ములుగు జిల్లా నర్సింగాపూర్ ఆశన్న స్వస్థలం చంద్రబాబుపై అలిపిరి బ్లాస్ట్ వ్యూహకర్త?
- నాటి హోంమంత్రి మాధవరెడ్డి, ఐపీఎస్ ఉమేశ్‌చంద్ర హత్య వెనుక సూత్రధారి?
- ఆయనతో పాటు మరో 210 మంది పార్టీ సభ్యులు
- వీరిలో 110 మంది మహిళలే.. 153 ఆయుధాల అప్పగింత



**రాయ్‌పూర్/హైదరాబాద్, అక్టోబర్ 17: (మనసులో మాట) :** మావోయిస్టు పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులు తున్నాయి. పార్టీ సెంట్రల్ కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 60 మంది పార్టీ సభ్యులతో కలిసి లొంగిపోయిన రెండు రోజుల వ్యవధిలోనే పార్టీకి చెందిన మరో అగ్రనేత ఆశన్న అలియాస్ తక్కెళ్ల పల్లి

మిగతా 2



# భారత్‌ను ఎవ్వరూ ఆపలేరు

**మొదటి పేజీ తరువాయి**

స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ ద్వారా దీటుగా బదులిస్తోందని గుర్తు చేశారు.

**ప్రపంచానికి విశ్వసనీయ దేశంగా..**

"యుద్ధాలపై అంతర్జాతీయంగా ప్రధాన చర్చ జరుగుతోన్న వేళ.. వేగంగా అభివృద్ధి చెందుతూ విమర్శకుల వాదన తప్పని భారత్ నిరూపించింది. గత మూడేళ్లుగా సరాసరి వృద్ధిరేటు 7.8శాతంగా నమోదు చేస్తోంది. భారత్‌ను నమ్మకమైన, బాధ్యతాయుతమైన, సుస్థిర భాగస్వామిగా, ఎన్నో అవకాశాలకు కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. సవాళ్లను సంస్కరణలుగా మార్చుకుంటున్న భారత్‌కు ఇదో గొప్ప అవకాశం. మునుపటి ప్రభుత్వాలు సంస్కరణలను బలవంతంగా అమలు చేశాయి. కానీ, ఇప్పుడు మాత్రం దృఢ నిశ్చయంతో చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**అప్పట్లో గ్యాస్ కనెక్షన్‌కూ ఎంపీ సిఫార్సు..**

"గత ప్రభుత్వాలు గరీబీ హటావో అని గొప్ప నినాదాలు ఇచ్చినప్పటికీ ఫలితం కనిపించలేదు. మేం 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ ఆధ్వర్యంలోని కంపెనీలను కాంగ్రెస్ మూసివేసేది. ఇప్పుడు అన్ని ప్రభుత్వరంగ సంస్థలు రికార్డుస్థాయి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో గ్యాస్ కనెక్షన్‌కు కూడా ఎంపీల సిఫార్సు అవసరమయ్యేది. మేం 10 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా కనెక్షన్లు ఇచ్చాం. బ్యాంకింగ్ రంగంలో అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రజల శ్రేయస్సు, రాజ్యాంగానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల జీవితాలను మరింత సులభతరం చేయడంపైనే మా దృష్టి" అని మోదీ అన్నారు.

**60ఏళ్లలో తొలిసారి దీపావళి..**

"మావోయిస్టు దాడులు, వారి సానుభూతిపరుల వల్ల ఎంతో నష్టం జరిగింది. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 2014 నుంచి తాము చేసిన కృషి వల్ల మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 125 నుంచి 11కు తగ్గింది. గడిచిన మూడు రోజుల్లో 303 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 303 రైఫిళ్లు, భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నాం. ఇప్పటివరకు ప్రభావితమైన ప్రాంతాలు 60–70 ఏళ్లలో తొలిసారి దీపావళి చేసుకుంటున్నాయి. త్వరలోనే మావోయిస్టు హింసకు ముగింపు పడనుంది. ఇది కూడా మోదీ గ్యారంటీ" అని ప్రధాని ఉద్ఘాటించారు.

### హైకోర్టు న్యాయమూర్తిగా

# జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం

**మొదటి పేజీ తరువాయి**

ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ, అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్, రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థసారధి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేడీ-కాంగ్రెస్‌ను ఊడ్చేద్దాం

పాట్నా, **అక్టోబరు 17: (మనసులో మాట ) :** అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ– కాంగ్రెస్ (మహాఘట్బంధన్) కూటమిలను ఊడ్చేసి.. ఎన్డీ యే అత్యధిక సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వచ్చినప్పుడు నాలుగో దీపావళిని జరుపుకోవా లని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బీహార్ ఓటర్లకు పిలుపునిచ్చారు. బీహార్‌ని సరన్ జిల్లాలో శుక్రవారం ఆ యన ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించి మాట్లాడారు. ఈ సంవత్సరం బీహార్ ప్రజలకు నాలుగు దీపావళులు జరుపుకునే అవ కాశం ఉందని అమిత్ షా చెప్పారు‘ మొదటిది, అయోధ్యలో శ్రీరాముని రాక సందర్భంగా వచ్చే దీపావళి, రెండవది నితీష్ జీ, మోదీ జీ బీహార్‌లోని మహిళలకు రూ. 10,000 అందిస్తే ఇప్పటికే పూర్తయ్యిందని. మూడవ దీపావళి 395 ఉత్పత్తులపై జీఎస్టీని 5 శాతం, 0 శాతానికి తగ్గించడం. ఇక నాల్గవ దీపావళి.. ‘లాలూ, రాహుల్ వారి పార్టీలను ఓడించి, ఎన్డీఏ అధికారంలోకి వచ్చినప్పుడు జరుపుకుందాం’ అని షా ప్రకటించారు. లాలూ, రబ్రీ దేవిది ఆటవిక పాలనఅప్పట్లో లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి హయాంలో 'జంగిల్ రాజ్' (ఆటవిక పా లన) రోజులను యువతరం గుర్తుంచుకోవాలని కోరారు. ‘సరన్ నుంచే ప్రచారం ప్రా రంభిస్తే విజయం ఖాయమని.. లాలూ, రబ్రీల అడవి పాలన గురించి బీహార్ యు వతకు గుర్తుచేయడం, దానికి వ్యతిరేకంగా పోరాడటానికి ప్రతిజ్ఞ చేయించడానికి ఛప్రా, సరన్ కంటే మంచి ప్రదేశం లేదు‘ అని ఆయన ఉద్ఘాటించారు.అమిషా తన ప్రసంగంలో నితీష్‌కుమార్ కుమారుడు బీహార్‌ను అడవి పాలన నుంచి విముక్తి కల్పించారని కొనియాడారు. ఆర్జేడీ – రాష్ట్రీయ జనతా దళ్ అభ్యర్థుల జాబితా షహబుద్దీన్ కుమారుడి పేరును చూసి ఆశ్చర్యపోయానని అమిషా తెలిపారు. షహబుద్దీన్ కుమారుడికి ఆర్జేడీ టికెట్ ఇస్తే బీహార్ సురక్షితంగా ఉం టుందా?‘ అని ప్రశ్నించారు.

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

గాంధీనగర్, అక్టోబరు 17: (మనసులో మాట ) : గుజరాత్‌లో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మి గతా మంత్రులంతా రాజీనామా చేయడం తో శుక్రవారం కొత్త మంత్రివర్గం కొలువుదీరింది. రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో శుక్ర వారం 26 మందితో కూడిన మంత్రివర్గం తో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకా రం చేయించారు. హెూం మంత్రిగా హ ర్ష్ రమేశ్‌భాయ్ సంఘవీ, డిప్యూటీ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించా రు. క్యాబినె ట్ కూర్పులో బీజేపీ అధిష్ఠానం సామాజిక సమతుల్యత కు పాటించింది మంత్రివర్గంలో ఏడుగురు పాటిదార్లు, ఎనిమిది మంది ఓబీసీలు, ముగ్గురు ఎస్సీ లు, నలుగురు ఎస్టీలకు అవకా శం కల్పించింది. మంత్రుల్లో ము గ్గు రు మహిళలు. వీరిలో ఎక్కువ మంది కొ త్తవారే కావడం విశేషం. గత క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో కేవలం ఆరుగురు మాత్ర మే తిరిగి పదవులు చేపట్టారు. క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, జామ్ నగర్ నార్త్ ఎమ్మె ల్యే రివాబా జడేజా కూడా మంత్రి వర్గంలో చోటు దక్కింది. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునఃవ్యవ స్థీకరించాలనే ప్రణాళికలో భాగం గా రాజీనామా ప్రక్రియ చోటుచేసు కున్నట్లు బీజేపీప్రకటించింది. రివాబా నేపథ్యం. 1990లో రాజ్‌కోట్‌లో జ న్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా రు. 2016 ఏప్రిల్ 17న 2019లో ఆమె బీజేపీలో చేరారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమె బీజేపీలో చేరకముందు 2018లో కర్ణిసేన అనే సంస్థ మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# ఉక్రెయిన్‌కు 2 వేలతోమహాక్ క్షిపణులు

**మొదటి పేజీ తరువాయి**

ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే అంశంపై రష్యా అధ్య క్షుడు పుతిన్‌ను బతిమాలో, భయపెట్టో ఒ ప్పించాలని సమయం కోసం వేచిచూస్తున్నా రు. తాజాగా ఉక్రెయిన్‌కు 2 వేల దీర్ఘశ్రేణి తోమహాక్ క్షిపణులు అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయంపై తాను రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌కాల్‌లో సం భాషించినట్లు తాజాగా మీడియాకు వెల్లడించారు.‘ఉక్రెయిన్‌కు తోమహాక్ క్షిపణులు అందించొద్దని పుతిన్ మిమ్మల్ని కోరారా?’ అని ఒక మీడియా ప్రతినిధి ట్రంప్‌ను ప్రశ్నించగా, ‘ఉక్రెయిన్‌కు దయచేసి తోమహాక్ క్షిపణులు ఇవ్వండి. అలా చేస్తే నేను అభినందిస్తానని పుతిన్ అంటాడని, మీరు అనుకుంటున్నారా?’ అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరా రు. ‘మీ ప్రత్యర్థికి 2 వేల తోమహాక్ క్షిపణులు ఇస్తే మీకు అభ్యంతరం ఉంటుందా? అని తా ను పుతిన్‌ను ప్రశ్నించాను’ అని తెలిపారు. ఆ ప్రశ్నతో పుతిన్ నుంచి బలమైన వ్యతిరేకత వ్యక్తమైందని స్పష్టం చేశారు.మరోవైపు ట్రం ప్‌తో ఫోన్‌కాల్‌లో తోమహాక్ క్షిపణుల గు రించి పుతిన్ మాట్లాడారని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషాకోవ్ ధ్రువీకరించారు. ఒకవేళ ఉక్రెయిన్‌కు ఆ క్షిపణులు అందిస్తే, అమెరి కా,రష్యా మధ్య సంబంధాలు దెబ్బతింటా యని పుతిన్ హెచ్చరించినట్లు తెలిపారు. మరికొద్దిరోజుల్లో ట్రంప్ హంగరీ రాజధాని బుడాపెస్ట్‌లో పుతిన్‌తో భేటీ కానున్నారని, దాంతోనైనా రష్యా, ఉక్రెయిన్ మధ్య యు ద్ధం ముగింపునకు అడుగులు పడితే బాగుంటుందని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం.

# పంజాబ్ డీఐజీ ఇంట్లో కరెన్సీ కట్టలు

చండీగఢ్, అక్టోబర్ 17: సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (సీబీఐ) ఓ కేసులో చేపట్టిన సోదాల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) అవినీతి బాగోతం బట్టబయలైంది. డీఐజీ ఇంట్లో సీబీఐ అధికారులకు లెక్కాపత్రం లేని రూ.5 కోట్ల నగదు, కిలోన్నరకు పైగా బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి. అలాగే రూ.కోట్ల విలువైన ఆస్తి పత్రాలు, ఖరీదైన రెండు కార్లు, 22 ఖరీదైన గడియారాలు, ఒక డబుల్ బ్యారెల్ గన్, పిస్టల్, రివాల్వర్, ఎయిర్ గన్‌తో పాటు మందుగుండు సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారుఈ అవినీతి తిమింగలం అక్రమ సంపాదన వ్యవహారం దేశంలో సంచలనం సృష్టించింది. మండి గోబింద్‌గఢ్ పట్టణానికి చెందిన స్క్రాప్ వ్యాపారి ఆకాశ్ బట్టాపై 2023లో ఓ కేసు నమోదైంది. కేసును మాఫీ చేసేందుకు రోపర్ రేంజ్ డీఐజీ (2009 ఐపీఎస్ అధికారి) హర్‌చరణ్ భుల్లార్ రూ.8 లక్షల లంచంతోపాటు నెలవారీ మామూళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అందుకు వ్యాపారి, డీఐజీ మధ్య కిషన్ అనే వ్యక్తి మధ్యవర్తిత్వం చేశాడు.

# నేడు బీసీ బంద్

**మొదటి పేజీ తరువాయి**

ఉద్ధృతం చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగా ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ కు పిలుపినిచ్చింది. అందరూ కలసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరింది.

**అన్ని పార్టీల మద్దతు..!**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జారీ చేసిన జీవోపై హైకోర్టు అక్టోబర్ 9న స్టే విధించింది. దీనికి వ్యతిరేకంగా బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. బీసీలు ఇప్పటికీ సామాజిక వివక్షకు గురవుతున్నారని, వారికి సమాన హక్కులు, గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కోర్టులు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపిస్తూ, 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పట్టుబడుతున్నారు. ఈ బంద్ కు బీసీ సంఘాల జేఏసీ అన్ని పార్టీల మద్దతు కోరింది. వీరి విజ్ఞప్తిని పరిశీలించిన బీజేపీ, బీఆర్ఎస్ తో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా బంద్ కు మద్దతు ప్రకటించాయి. .

**రాష్ట్ర బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతుందో...అర్థం కావట్లే...!**

రాజకీయ పార్టీలకు అనేక ఎజెండాలు ఉండొచ్చు. కానీ కోర్టులు భారత రాజ్యాంగాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటాయి. ఇక్కడ ఎటువంటి వివక్ష ఉండదు. ఇది అందరికీ తెలిసిన అంశమే. తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల అంశం 9వ అధికారంలోకి చేర్చకుండా అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. బీసీ లకు రిజర్వేషన్ అమలు చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెబుతూనే బీజేపీ పై నెపం మోపేందుకు ప్రయత్నం చేసింది. కానీ హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆ చట్టంలో ఉన్న బొక్కలను ప్రజలు అర్థం చేసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీల మద్దతుతో తమిళనాడు తరహాలో రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రయత్నిస్తే తమ చిత్తశుద్ధిపై ఎవరికి అనుమానం రాకపోయేది. ఈ విషయాన్ని బీసీ సంఘాలు కూడా గుర్తించకుండా కోర్టులు న్యాయం చేయడం లేదని బంద్ నిర్వహించడం వలన ఎవరికి ప్రయోజనం కలగదు. పార్లమెంటు లో ఒత్తిడి తీసుకురావడం ద్వారా మాత్రమే బీసీ రిజర్వేషన్ సాధ్యమవుతుంది తప్ప అసెంబ్లీ తీర్మానాలతో ఒరిగేది ఏమీ ఉండదు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందన్నారు సిపిఎం నాయకులు. కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు ఇచ్చిందని రాష్ట్ర బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు కేంద్రం తీరుకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించాలని వారు కోరారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వడంతో ప్రజలకు సరైన దిశ ఉండబోదన్నారు. ఈ నెల 18న బీజేపీకి వ్యతిరేకంగా బంద్ చేపడితే పాల్గొంటామని, లేదంటే అదేరోజు తమ పార్టీ ఆధ్వర్యంలో మండలాలు, పట్టణాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, బైక్ యాత్రలు నిర్వహిస్తామని, కేంద్రం తీరును నిరసిస్తామన్నారు సిపిఎం నాయకులు

# ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం

**మొదటి పేజీ తరువాయి**

శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20–30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

**వడ్డెర్లకు మైనింగ్ లీజులు కేటాయింపుపై మార్గదర్శకాలు**

వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్లు, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని.. ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు

# ఉపరాష్ట్రపతి నివాసానికి బాంబు బెదిరింపు

**మొదటి పేజీ తరువాయి**

గుర్తింపు, నిర్వీర్య దళం నిపుణులతో కూడిన పోలీసు బృందం, ఒక స్నిఫర్ డాగ్ ఉపరాష్ట్రపతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. "ఈ బెదిరింపు బూటకపు చర్యగా కనిపిస్తోంది" అని ఒక పోలీసు అధికారి తెలిపారు. చెన్నై పోలీసులకుగత నెల రోజులుగా ఇలాంటి ఈమెయిల్ బెదిరింపులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. ఫేక్ ఈమెయిల్ పంపిన వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. నిన్న సాయంత్రం నగర పోలీసులకు వచ్చిన బెదిరింపు మెయిల్‌లో ఉపాధ్యక్షుడి మైలాపూర్ ఇంటి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించబడిందని పోలీసు వర్గాలు తెలిపాయి.అయితే, కొంతకాలంగా ఆ ఇల్లు ఉపయోగంలో లేదని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఖచ్చితంగా చెప్పాలంటే, బృందాలు పోయెస్ గార్డెన్‌లోని ఆయన ప్రస్తుత నివాసాన్ని కూడా సోదా చేశాయి. బాంబు నిర్వీర్య, డాగ్ స్క్వాడ్‌ల విస్తృత తనిఖీల తర్వాత రెండు ప్రాంగణాలను సురక్షితంగా ప్రకటించారు. చెన్నైలోని వీఐపీలు, పాఠశాలలు, మీడియా కార్యాలయాలు, ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇమెయిల్ ఆధారిత బాంబు బెదిరింపులు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో తాజా సంఘటన జరిగింది. ఇటీవలి నెలల్లో పోలీసులు అనేక ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు.

ఇది తరచుగా ప్రజా, సంస్థాగత కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇటీవల, నటుడు–రాజకీయ నాయకుడు విజయ్ కు ఇలాంటి రెండు ఈమెయిల్ బెదిరింపులు వచ్చాయి. దీంతో భద్రతను పెంచారు. ఒక కేసులో ఈ నకిలీ మెయిల్ పంపినందుకు ఒక హెూటల్ ఉద్యోగిని అరెస్టు చేశారు. గుర్తింపులను దాచడానికి తరచుగా నకిలీ ఖాతాలు లేదా అంతర్జాతీయ సర్వర్‌లను ఉపయోగించే ఇటువంటి ఈమెయిల్‌ల మూలాన్ని గుర్తించడానికి ఒక సమగ్ర ప్రయత్నం జరుగుతోందని సీనియర్ అధికారులు తెలిపారు.

# ఆయుధం వీడిన ఆశన్న

**మొదటి పేజీ తరువాయి**

వాసుదేవరావు ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు.శుక్రవారం ఆ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లో ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ సమక్షంలో ఆశన్నతోపాటు మరో 210 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో సీసీఎం స్థాయి సభ్యుడు ఒకరు, డీకేఎస్‌జెడ్‌సీ స్థాయి సభ్యులు నలుగురు, ప్రాంతీయ కమిటీ సభ్యుడు ఒకరు, డీవీ సీఎం స్థాయి సభ్యులు 22 మంది, ఏసీఎం స్థాయి సభ్యులు 61 మంది కాగా, సాధారణ సభ్యులు 99 మందిఅలాగే లొంగిపోయిన మొత్తం సభ్యుల్లో 110 మంది మహిళా మావోయిస్టులు కాగా, 98 మంది పురుషులు. మావోయిస్టు పార్టీ చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. 153 తుపాకులు అప్పగించగా, వాటిలో 19 ఏకే 47 రైఫిళ్లు, 17 ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, ఒక ఇన్సాస్ ఎల్‌ఎంజీ, 303 రైఫిళు ,, 11 బీజీఎల్, నాలుగు కార్బన్లు, 41 బోర్ షాట్‌గన్లు, పిస్తోళ్లు ఉన్నాయి. కార్యక్రమంలో బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిల్, హెూం మంత్రి విజయ్‌శర్మ పాల్గొన్నారుఐపీఎస్ ఉమేశ్‌చంద్ర, మంత్రి మాధవరెడ్డి హత్యల వెనుక..ఆశన్న అలియాస్ తక్కెళ్లపల్లి వాసుదేవరావు స్వస్థలం ప్రస్తుత ములుగు జిల్లా వెంకటాపూర్(రామప్ప) మండలంలోని నర్సింగాపూర్. పాఠశాల విద్య లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో పూర్తిచేశారు. హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)లో చేరారు. 1991లో ఆయన 25 ఏళ్ల వయసులో పీపుల్స్‌వార్ గ్రూప్‌లో చేరారు.ఆ తర్వాత పదేళ్లలోనే ఆయనపై అప్పటి వరంగల్ జిల్లావ్యాప్తంగా 48 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మావోయిస్టు పార్టీలో ఆశన్నకు వ్యూహకర్తగా పేరున్నది. పార్టీ దండకారణ్య సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా ఆయన రూపేశ్ పేరుతో అనేక వ్యూహాలు రచించారని ఇంటెలిజెంట్ వర్గాలు భావిస్తున్నాయి1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్ర హత్య, 2000లో నాటి హెూంమంత్రి మాధవరెడ్డి హత్య, 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై అలిపిరి వద్ద జరిగిన బ్లాస్టింగ్ వంటి ఎన్నో ఘటనలకు ఆశన్నే నేతృత్వం వహించినట్లు పోలీస్‌వర్గాలు చెప్తుంటాయి. ప్రస్తుతం ఆశన్న వయస్సు 60 ఏళ్ల వరకు ఉంటుంది. ఆయనపై అనేక కేసులున్నాయి. ఆయన తలపై రివార్డులూ ఉన్నాయి.చివరిసారి భావోద్వేగ ప్రసంగ‘తప్పనిసరి పరిస్థితుల్లో మనం ఆయుధాలు వదిలిపెడుతున్నాం.. ఇది లొంగుబాటు కాదు.. జనజీవన స్రవంతిలో కలుస్తున్నాం. ఇప్పుడు ఎవరికి వారే తమ రక్షణ కోసం పోరాటం చేసుకోవాల్సిన సందర్భం వచ్చింది. ఎవరైనా లొంగిపోవాలనుకుంటే నన్ను కాంటాక్ట్ చేయండి. సహచరులందరూ ఎక్కడవాళ్లు అక్కడే లొంగిపోవడం మంచిది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే జనజీవన స్రవంతిలో కలుస్తున్నాంజనజీవన స్రవంతిలో కలిసిపోయి ప్రజల కోసం పోరాటం చేస్తాం. ఉద్యమంలో అమరులైన వారందరికీ జోహార్లు. ఇకపై మన పోరాటం రాజ్యాంగానికి లోబడి కొనసాగాలి. మనం సాయుధ పోరాటానికి మాత్రమే విరమణ ఇచ్చాం. ఇకపై శాంతియుగ మార్గంలో పోరాటం చేద్దాం' అని ఆశన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లొంగిపోయే ముందు చివరిసారిగా తన సహచర మావోయిస్టులకు ఆయన భావోద్వేగ సందేశమిచ్చారఈ సందర్భంగా తాము పెట్టిన ప్రధాన షరతులపై ప్రభుత్వ స్పందన గురించి కూడా మాట్లాడారు. తాము పెట్టిన డిమాండ్లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించాయన్నారు. మాపార్టీ, అనుబంధ సంఘాల్లో పనిచేశారనే ఆరోపణలపై జైళ్లలో పెట్టిన వారిని వెంటనే విడుదల చేయాలని, మూలవాసీ బచావో మం సంస్థపై నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశామన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్‌జీ)లో చేరబోమని స్పష్టం చేశామని ఆయన వెల్లడించారు.హింస వీడాలి: ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్‘దేశ చరిత్రలోనే ఇది మంచిరోజు. కేవలం ఛత్తీస్‌గఢ్‌కే కాదు.. యావత్ దేశానికి చరిత్రాత్మకమైన రోజు. మావోయిస్టులు పార్టీ హింసాయుత మార్గాన్ని వీడాలి. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. లొంగిపోయిన వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుంది. వారిలో నైపుణ్య శిక్షణ ఇచ్చి, పునరావాసం కల్పిస్తాం' అని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.

# 'గౌరవెల్లి'లో మునిగిన గుడాటిపల్లె

హుస్నాబాద్, అక్టోబర్ 17 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుడాటిపల్లె గౌరవెల్లి ప్రాజెక్టులో మునిగిపోయినా, అవినీతి రికార్డులలో తేలుతూ కనిపిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంతో ఈ గ్రామం ఇప్పటికే ముంపునకు గురై, అధికారికంగా భూసేకరణ జరగడంతో నివాసాలు లేకుండా పోయాయి. అయితే ప్రభుత్వ పథకాల లబ్ధి చూపుతూ కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి రూ.48 లక్షల వరకు మింగా రనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రామం లేని చోట హరితహారం, వీధి దీపాలు, మోటార్ల పేరిట ఆ ప్రజాధనం దుర్వినియోగం అయినట్టు తెలుస్తోంది. గ్రామ పంచాయతీ రద్దయిన తర్వాత కూడా ప్రభుత్వ రికార్డుల్లో 'పనులు' కొనసాగినట్టు చూపడం ఈ అక్రమాల లోతును స్పష్టం ంఅధికారికంగా 2023 అక్టోబర్ 5న గుడాటిపల్లిని ముంపు గ్రామంగా ప్రకటించారు. గ్రామస్తులు తమ ఇండ్లను, జ్ఞాపకాలను వదిలి వెళ్లిపోయారు. గ్రామ పంచాయతీ భవనంతోపాటు ఇతర ప్రభుత్వ భవనాలు, ఇండ్లు నేలమట్టమయ్యాయి. అయినా ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం 'అభివృద్ధి' ఆగలేదు. ప్రభుత్వ నిధుల వినియోగ వివరాలను వెల్లడించే అధికారిక వెబ్సైట్ను క్షుణ్ణంగా పరిశీలిస్తే, గ్రామం కనుమరుగైన తర్వాత కూడా భారీగా నిధులు విడుదలైన వైనం కండ్లు బైర్లు కమ్మేలా ఉంది. 2023 అక్టోబర్ 23న : రూ.1,14,912 వీధి దీపాల ఏర్పాటుకు ఖర్చయినట్లు చూపారు. గ్రామంలో ఒక్క వీధి కూడా లేనప్పుడు, ఈ లైట్లు ఎక్కడ వెలిగాయో అధికారులు సమాధానం చెప్పాలి2024 అక్టోబర్ 25న: రూ.2,94,000 హరితహారం మొక్కల కోసం వెచ్చించారు. నేలమట్టమైన గ్రామశివార్లలో మొక్కలు పెరిగే మాయాజాలం ఎక్కడ జరిగిందో వివరించాలి. 2024 అక్టోబర్ 24న: రూ.70,000 హరితహారం కట్టెల కోసం ఖర్చయినట్లు నమోదు చేశారు. అసలు మొక్కలే లేనప్పుడు, కట్టెలు ఎక్కడ పెట్టారో అర్థం కావడం లేదు. దీంతోపాటు 2024–25 ఫైనాన్స్ ఇయర్ లో ఒక మహిళ పేరుమీద 13బిల్లులతో కూడిన రూ.5,18,638 స్వాహా చేశారు. కారోబార్ పేరుపై 7 బిల్లులతో కూడిన రూ.4,55,200 మింగారు. దీనిపై సమగ్ర విచారణ జరిపితే ఈ కుంభకోణం వెనుక ఎవరున్నారు? ఎంత ధనాన్ని మింగారనేది తేలుతుంది. పంచాయతీ రద్దుకు ముందే స్కెచ్ఈ కుంభకోణం కేవలం నిధుల దుర్వినియోగంతో ఆగలేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీని వెనుక పాత ప్రజాప్రతినిధులు, కొందరు అధికారుల అండదండలు ఉన్నాయని వారు బలంగా అనుమానిస్తున్నారు.

# విదేశీ మారకం నిల్వల్లో పతనం

**న్యూఢిల్లీ (మనసులో మాట) అక్టోబర్ 17:** భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 10తో ముగిసిన వారంలో 2.18 బిలియన్ డాలర్లు తగ్గి 697.78 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం అక్టోబర్ 3న నమోదైన 699.96 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 5.61 బిలియన్ డాలర్లు తగ్గి 572.10 బిలియన్లకు పరిమితమయినట్లు ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.60 బిలియన్లు పెరిగి 102.37




బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 18.68 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 36 మిలియన్ డాలర్లు తగ్గి 4.63 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి.

# రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు రూ.22,092 కోట్ల లాభాలు




**న్యూఢిల్లీ (మనసులో మాట) అక్టోబర్ 17:** ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండిస్ట్రీస్ లాభాలు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 14 శాతం వృద్ధితో రూ.22,092 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.19,323 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.2.35 లక్షల కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో రూ.2.59 లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ అప్పులు 1 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు చేరాయిగడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ జియో రెవెన్యూ 4 శాతం పెరిగి రూ.36,332 కోట్లుగా నమోదయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.35,032 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇదే సమయంలో రూ.7,110 కోట్లుగా ఉన్న లాభాలు.. గడిచిన క్యూ2లో 4 శాతం పెరిగి రూ.7,379 కోట్లకు పెరిగిం'గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఆయిల్, జియో, రిటైల్ వ్యాపారాల నుంచి బలమైన సహకారంతో మెరుగైన పనితీరును కనబర్చాము. ఏకీకృత లాభాలు 14.6 శాతం పెరిగాయి. ఇది చురుకైన వ్యాపార కార్యకలాపాలకు నిదర్శనం. భారత ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక వృద్ధిని ప్రతిబింబిస్తుంది." అని రిలయన్స్ ఇండిస్ట్రీస్ చైర్మన్ ముకేష్ అంబానీ పేర్కొన్నారు.

# కొత్త బంగ్లాదేశ్ ఆవిర్భావం !

**ఢాకా (మనసులో మాట) అక్టోబర్ 17:** 'జులై చార్టర్' గా పిలిచే జాయింట్ డిక్లరేషన్‌పై సంతకాలతో 'కొత్త బంగ్లాదేశ్' ఆవిర్భవించిందని తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ మహ్మద్ యూనస్ శుక్రవారం ప్రకటించారు. పార్లమెంట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నేతలు దీనిపై సంతకాలు చేశారు. దీంతో నూతన బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని యూనస్ వ్యాఖ్యానించారు. జులై ఫైటర్లకు దేశం రుణపడి వుందని యూనస్ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని ఖలీదా జియాకి చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ సహా 25 పార్టీలు దీనిపై సంతకాలు చేశాయని పత్రికా విభాగం తెలిపింది. ప్రభుత్వాన్ని నడిపేందుకు గానూ వివిధ రంగాల్లో 80కి పైగా సంస్కరణల సిఫార్సులను పొందుపరుస్తూ జాతీయ ఏకాభిప్రాయ కమిషన్ ఈ చార్టర్‌ను రూపొందించింది. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్, రాజకీయ పార్టీల మధ్య బృహత్తరంగా సాగిన చర్చల అనంతరం 'జులై చార్టర్'ను రూపొందించారు. అయితే బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మహ్మద్ యూనస్‌కు కీలక మిత్రపక్షమైన నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సిపి) విద్యార్థి



విభాగం ఈ డాక్యుమెంట్‌పై సంతకాలు చేయబోమని తెలిపింది. ఈ డాక్యుమెంట్‌కు సరైన చట్ట ప్రాతిపదిక లేదంటూ ఈ సంతకాల కార్యక్రమాన్ని బహిష్కరించింది. జాతీయ ఏకాభిప్రాయం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు ఈ డాక్యుమెంట్‌పై సంతకం చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాయని ఎన్‌సిపి కన్వీనర్ నహీద్ ఇస్లామ్ విమర్శించారు. సంతకాల కార్యక్రమానికి కొద్ది గంటల ముందు యూనస్ నేతృత్వంలోని జాతీయ ఏకాభిప్రాయ కమిషన్ ఈ చార్టర్‌కు సవరణను తీసుకువచ్చినట్లు ప్రకటించింది. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు సమయంలో వారు పోషించిన పాత్రకు గానూ జులై ఫైటర్లను గుర్తిస్తూ చార్టర్‌లోని ఒక క్లాజుకు సవరణ తీసుకువచ్చారు. ఎన్‌సిపిని బుజ్జగించేందుకే ఈ సవరించిన ముసాయిదాలో ఫాసిస్ట్ అవామీ లీగ్ అనే పదాలను చేర్చారు. కాగా ఈ చార్టర్‌లోని పలు ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధంగా వున్నాయని పేర్కొంటూ వీటిపై అసమ్మతిని వ్యక్తం చేస్తున్నామని అంతకుముందు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ వెల్లడించింది. పార్లమెంట్ వద్ద ఆందోళనలు'జులై చార్టర్' సంతకాల కార్యక్రమాన్ని నిరసిస్తూ వందలాదిమంది ఆందోళనకారులు అక్కడ ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరారు. వారిని అక్కడ నుండి వెళ్ళిపోవాల్సిందిగా కోరినా ఎవరూ అక్కడ నుండి కదలకపోవడంతో పోలీసులు లాఠీలతో రంగంలోకి దిగారు. బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు సమీపంలో మోహరించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను, గ్రెనెడ్లను ప్రయోగించారు. లాఠీలు ఝుళిపించారుగతేడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపిన నిరసనల్లో గాయపడిన వారికి చట్టపరమైన రక్షణ కల్పించి, వారికి పునరావాసం కల్పించాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. నిరసనకారులు అక్కడ గల రెండు పోలీసు వాహనాలను ధ్వంసం చేశారు. ఎంపీల భవనం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ రూమ్‌ను, కంట్రోల్ రూమ్‌ను, ఫర్నిచర్‌ను తగలబెట్టారు.

# డిజిటల్ అరెస్టుల పట్ల సుప్రీం తీవ్ర ఆందోళన - కేంద్రానికి, సిబిఐకి నోటీసులు

**న్యూఢిల్లీ (మనసులో మాట) అక్టోబర్ 17:** డిజిటల్ అరెస్టుల కేసులు పెరిగిపోతుండడం పట్ల సుప్రీం కోర్టు శుక్రవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ముంబయి ఇడి అధికారి హోదాలో ఫోర్జరీ చేసిన సీల్‌ను కలిగివున్న అరెస్టు ఉత్తర్వులను, ఫోర్జరీ చేసిన జ్యుడీషియల్ అధికారుల నిఘా ఉత్తర్వులను కూడా వారు చూపించడం పట్ల కోర్టు నివ్వెరపోయిందని బెంచ్ పేర్కొంది. ఫోర్జరీ చేసిన కోర్టు ఉత్తర్వులతో, డిజిటల్ అరెస్టు పేరుతో సాగిస్తున్న దురాగతాలను సుమోటోగా తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం దీనిపై కేంద్రం, సిబిఐ, హర్యానా ప్రభుత్వాల నుండి స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది. 27న తదుపరి విచారణ చేపట్టేలోగా దర్యాప్తు స్థితిగతులపై నివేదికను అందజేయాలని ఆదేశించింది. హర్యానాలోని



అంబాలాకు చెందిన 70ఏళ్ల మహిళ రాసిన లేఖ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకుంది. సిబిఐ, ఇడి, జ్యుడీషియల్ అధికారులమని చెప్పుకుని కొంతమంది ఫోన్, వీడియో కాల్స్ చేసి, తనను, తన భర్తను డిజిటల్ అరెస్టు చేసి దాదాపుగా కోటిన్నర రూపాయిలు కాజేయడాన్ని ఆమె ఆ లేఖలో వివరించారు. ఫోర్జరీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను చూపించారు. తమ జీవితకాలంలో దాచుకున్న మొత్తాలను వివిధ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసేలా ఒత్తిడి తీసుకొచ్చారని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. సాధారణ పరిస్థితుల్లో అయితే దర్యాప్తును వేగవంతం చేయాలనే రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసే వారమని, ఈ కేసులో సుప్రీం కోర్టు పేరుతో అనేక బూటక జ్యుడీషియల్ పత్రాలను ఆ మోసగాళ్ళు సంపాదించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా కఠిన కార్యాచరణ వుండాలని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల పోలీసు అధికారులు సంఘటితంగా కృషి చేయాలని పేర్కొంది.

# అదానీ సేవలో తరిస్తున్న మోడీ సర్కార్

**న్యూఢిల్లీ (మనసులో మాట) అక్టోబర్ 17:** భారత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త అదానీ సేవలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరితపిస్తోంది. ఆయనకు కష్టం వస్తే ఆదుకునేందుకు ముందుండే కేంద్ర ప్రభుత్వం.. మరోసారి దానిని నిరూపించింది. జార?ండ్‌లోని గొడ్డా థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఇండియన్ నేషనల్ ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు అనుసంధానించేందుకు లైన్ క్లియర్ చేసింది. ఇందుకు అదానీ పవర్ లిమిటెడ్ (ఎపిఎల్)కు అనుమతినిచ్చింది. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ మొత్తం బంగ్లాదేశ్‌కు సరఫరా అయ్యేది. ఇప్పుడు దీనిని భారత గ్రిడ్‌కు అనుసంధానిస్తూ మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇవ్వటం గమనార్హం. తాజా నిర్ణయంతో ఏపీఎల్ ఇప్పుడు గొడ్డా ప్లాంట్‌ను భారతదేశ ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టిఎస్)కు అనుసంధానించే కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్ (పవర్‌లైన్)ను వేస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విద్యుత్‌ను తరలించే హై-వోల్టేజ్ జాతీయ గ్రిడ్. ఇది ఇప్పటికే ఉన్న కహల్గావ్ ఏ-మైథాన్ బి 400 కెవి లైన్‌కు లైన్-ఇన్-లైన్-అవుట్ (ఎల్‌ఐఎల్‌ఓ) కనెక్షన్‌ను ఉపయోగించి చేయబడుతుంది. ఈ ట్రాన్స్‌మిషన్ లైన్ గొడ్డా జిల్లాలోని 56 గ్రామాల గుండా వెళ్లనున్నది. మోడీ సర్కార్.. అదానీ పవర్‌కు కొన్ని న్యాయ అధికారాలనూ కట్టబెట్టింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్, 1885 కింద టెలిగ్రాఫ్ అథారిటీకి ఉండే అధికారాలనే కేంద్రం అదానీ పవర్‌కు కల్పించింది. దీని అర్థం.. ప్రయివేటు ప్రాపర్టీ మీదుగా స్తంభాలు, లైన్లను వేసే అధికారం ఉంటుంది. అయితే దీనికి కొన్ని షరతులు ఉంటాయి. ఎలక్ట్రిసిటీ యాక్ట్, 2003లోని సెక్షన్ 164ను అనుసరించి ఈ అధికారాలను కట్టబెట్టారు.

కేంద్రం నిర్ణయంపై ఆందోళనలు

అయితే అదానీ పవర్‌కు మోడీ సర్కార్ మార్గం సుగమం చేసేలా అనుమతివ్వటంపై పలు అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే.. గొడ్డా ప్లాంట్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్)లో ఉన్నది. మార్చి, 2019లో అప్పటి కేంద్రం ప్రభుత్వమే ఈ ప్రకటన చేసింది. ప్రత్యేకించి బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను ఎక్స్‌పోర్ట్ చేసేందుకు ఈ ప్లాంట్‌ను నిర్మించారు. అయితే గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో అక్కడి ప్రభుత్వం మారింది. కొత్త వచ్చిన తాత్కాలిక ప్రభుత్వం గొడ్డా




ప్లాంట్ నుంచి విద్యుత్ కొనుగోలును తగ్గించటం, లేదా ఆపేయటం చేసింది. దీంతో బంగ్లాదేశ్‌కు అవసరం లేకుంటే.. వినియోగంలో లేని ఈ విద్యుత్‌ను భారత్‌లో విక్రయించటానికి అనుమతి కోసం అదానీ పవర్ అభ్యర్థించింది. అదానీ పవర్ కోసం పలు ప్రభుత్వ ఏజెన్సీలు కదిలాయి. నిబంధనలు, మార్గదర్శకాలను సవరించాయి.

కదిలిన ప్రభుత్వ యంత్రాంగాలు..

మారిన నిబంధనలు, మార్గదర్శకాలు

భారత్‌లో విద్యుత్ విక్రయానికి అనుమతి కోసం గతేడాది ఆగస్టులో అదానీ కంపెనీ అనుమతి కోరింది. దీంతో విద్యుత్ మంత్రిత్వ శాఖ క్రాస్-బోర్డర్ ఎలక్ట్రిసిటీ ట్రేడ్ గైడ్‌లైన్స్‌ను గతేడాది ఆగస్ట్‌లో సవరించింది. ఇక గతేడాది ఆగస్ట్‌లోనే కేంద్ర విద్యుత్ సంస్థ (సిఇఎ) కూడా తన సాంకేతిక నిబంధనలను మార్చింది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) సైతం తన నియమాలను అదే ఏడాది డిసెంబర్‌లో సవరించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కేంద్రం ట్రాన్స్‌మిషన్ కనెక్షన్‌కు అధికారికంగా ఆమోదం తెలిపింది. తాజాగా కేంద్రం గ్రీన్ సిగల్ ఇవ్వటంతో అదానీ గొడ్డా ప్లాంట్ నుంచి భారత గ్రిడ్‌కు విద్యుత్ సరఫరాకు మార్గం సుగమమైంది. ఈ అనుమతి 25 ఏండ్ల పాటు చెల్లుబాటు అవుతుంది. ఎపిఎల్.. రైల్వే, రహదార్లు, ఏవియేషన్, రక్షణ వంటి స్థానిక, జాతీయ సంస్థల నుంచి తప్పక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ట్రాన్స్‌మిషన్ రూట్ అనేది జిబిబి ప్రొటెక్టెడ్ జోన్స్ గుండా వెళ్తే.. కంపెనీ సుప్రీంకోర్టు జారీ చేసిన పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాల్సి ఉంటుంది.

ప్లాంట్ నేపథ్యం

అదానీకి చెందిన గొడ్డా ప్లాంట్ 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ స్టేషన్. ఇది జార?ండ్‌లోని గొడ్డాలో ఉన్నది. ఇది భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ విద్యుత్ ప్రాజెక్ట్. దీని ప్రధాన లక్ష్యం బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేయడం. ఈ ప్లాంట్ అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అదానీ పవర్ ద్వారా నిర్వహించబడుతోంది. 2019లో ఈ ప్లాంట్‌ను స్పెషల్ ఎకనామిక్ జోన్‌గా ప్రకటించారు. దీంతో పన్నులు, సుంకాలపై గణనీయమైన రాయితీలను ఈ ప్లాంట్ పొందింది. బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందం ప్రకారం ఈ ప్లాంట్ బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. 2023లో ఇది పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. 2024 ఆగస్ట్‌లో బంగ్లాదేశ్‌లో పాలనా మార్పుల తర్వాత.. మోడీ ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను భారతీయ పవర్ గ్రిడ్‌కు తాత్కాలికంగా అనుసంధానిం చడానికి అనుమతినిచ్చింది. బంగ్లాదేశ్ నుంచి డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు లేదా చెల్లింపుల్లో సమస్యలు తలెత్తినప్పుడు ఈ ప్లాంట్ నుంచి భారత్‌లోని గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా చేయడానికి ఇది వీలు కల్పించింది. కేంద్రం తాజా ఆమోదంతో ఈ అనుసంధానానికి 25 ఏండ్ల పాటు శాశ్వత ఆమోదం లభించినట్టయ్యింది.

గొడ్డా ప్లాంట్‌పై పలు వివాదాలు

అదానీ గొడ్డా ప్లాంట్‌పై ఇప్పటికే అనేక వివాదాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో ఈ ప్లాంట్ నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇక భూసేకరణ చట్టం-2013 ను ఉల్లంఘించి మరీ బలవంతంగా భూములను స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలూ వెల్లువెత్తాయి. ఆ సమయంలో స్థానిక రైతులు, గిరిజనులు దీనిపై నిరసనలు కూడా చేశారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో పర్యావరణ కాలుష్యం పెరుగుతుందనీ, కార్మికులకు సరైన ఉపాధి ప్పందాలు లేవని పర్యావరణవేత్తలు, కార్మిక సంఘాల నుంచి ఆందోళనలూ వ్యక్తమయ్యా యి. ఇక విద్యుత్ ఎక్స్‌పోర్ట్ కోసం సెజ్ హోదా పొందినప్పటికీ.. ఈ ప్లాంట్ దేశీయంగా విద్యుత్‌ను విక్రయించేందుకు నిబంధనలను మార్చడం అదానీ గ్రూపునకు మాత్రమే లబ్దిని చేకూరుస్తుందని విశ్లేషకులు, మేధావులు ఆరోపిస్తున్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులను ఖండించిన ఇరాన్



**టెహ్రాన్ (మనసులో మాట) అక్టోబర్ 17:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ చర్యను కాల్పుల విరమణ ఉల్లంఘనగా అభివర్ణించింది. ఇజ్రాయిల్ దాడులు "లెబనాన్ సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రతను స్పష్టంగా ఉల్లంఘించడమే" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖై ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్ పదేపదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ప్పటికీ.. యుద్ధ విరమణకు హామీ ఇచ్చిన ఫ్రాన్స్, అమెరి కాలు ఆ దేశం పట్ల నిరంతరం నిష్క్రియాత్మకంగా మరియు బుజ్జగింపు ధోరణిలో వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈదాడులు ప్రజల మౌలిక సదుపాయాలను దెబ్బతీశాయని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ పేర్కొన్నారు. ఈ దాడులు హిజ్బుల్లా-ఇజ్రాయిల్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లఘించాయని మండిపడ్డారు. దక్షిణ లెబనాన్‌పై గురువారం ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ఒకరు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. అయితే అయితే హిజ్బుల్లా, అనుబంధ సమూహాల లక్ష్యంగా దాడులు జరిపినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. రెండు నెలల బహిరంగ యుద్ధం తర్వాత హిజ్బుల్లా -ఇజ్రాయిల్‌లు నవంబర్‌లో యుద్ధ విరమణకు అంగీకరించాయి. అయితే పదేపదే ఇజ్రాయిల్ లెబనాన్


# మడగాస్కర్ అధ్యక్షుడిగా ఆర్మీ కల్నల్ రాండ్రియానిరినా ప్రమాణస్వీకారం

**ఆంతననరివో (మనసులో మాట) అక్టోబర్ 17:** సైనిక తిరుగుబాటుతో అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ కల్నల్ మైఖేల్ రాండ్రియా నిరినా మడగాస్కర్ కొత్త ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయననున్నారు. మడగాస్కర్ రాజ్యాంగన్యాయస్థానం శుక్రవారం ఒక వేడుకలో కల్నల్ మైఖేల్ రాండ్రియానిరినా నియామకాన్ని అధికారికంగా ఆమోదించింది. దేశ ఉన్నత రాజ్యాంగన్యాయస్థానంలో ప్రమాణస్వీకారం చేస్తారని రాష్ట్రమీడియా ఒక ప్రకటనలో తెలిపింది.విద్యుత్, నీటి కొరతపై యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఘర్షణల్లో 22మంది మరణించగా, సుమారు 100మందికి పైగా గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి నివేదించిందిప్రజా తిరుగుబాటుతో సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకోవడంతో మాజీ అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా దేశం నుండి పారిపోయిన సంగతి తెలిసిందే. విధులను విడిచిపెట్టడంతో రాజోలీనాను అభిశంసించిన గందరగోళ పరిస్థితుల్లో .. మూడు రోజులకే



సైన్యాధికారి అధ్యక్ష పదవి చేపట్టడం గమనాంమూడువారాల యువత ప్రభుత్వ వ్యతిరేక నిరసనల తర్వాత దేశాన్ని సైన్యం స్వాధీనం చేసుకోవడాన్ని ఐక్యరాజ్యసమితి ఖండించింది. మడగాస్కర్‌ను ఆఫ్రికన్ యూనియన్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సైనికులతో తన ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ దేశాన్ని విడిచిపెట్టిన అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ వివరాలు తెలియదు.

# జపాన్ మాజీ ప్రధాని తోమిచి మురయామా కన్నుమూత



**టోక్యో (మనసులో మాట) అక్టోబర్ 17:** శుక్రవారం జపాన్ మాజీ ప్రధాని తొమిచి మురయామా (101) కన్నుమూశారు. ఈ విషయాన్ని జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ వెల్లడించింది. మురాయామా గత కొన్నిరోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. ఆయన నైరుతి జపాన్‌లోని తన స్వస్థలమైన ఒయిటాలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ అధిపతి మిజుహొా ఫుకుషిమా ప్రకటనలో తెలిపారుకాగా, తోమిచి మురయామా జపాన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ అధినేత. ఆయన జూన్ 1994 నుంచి జనవరి 1996 వరకు సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు. రెండవ ప్రపంచ యుద్ధాన్ని ముగించిన జపాన్ బేషరతుగా లొంగిపోయి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. 1995 ఆగస్టు 15న తన దేశ దురాక్రమణకు గురైన ఆసియా బాధితులకు క్షమాపణలు చెబుతూ తొమిచి ప్రకటన చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన ప్రసిద్ధి చెందారు. 2013 వరకు ఉన్న ప్రధానులు తోమిచి సంప్రదాయాన్ని కొనసాగించారు. యుద్ధ సమయంలో ఆసియా బాధితులకు అప్పటి ప్రధానులు క్షమాపణలు చెప్పారు. కానీ 2013లో అప్పటి ప్రధాని షింజో అబే మాత్రం పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పడం ఆపేశారు. దీనిపై ఆయన పలు విమర్శలు ఎదుర్కొన్నారు.

# చైనాలో పెట్టుబడులు పెంచుతాం : ఆపిల్

**బీజింగ్ (మనసులో మాట) అక్టోబర్ 17:** చైనాలో పెట్టుబడులు పెంచుతామని ఆపిల్ కంపెనీ తెలిపింది. అమెరికా, చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఆపిల్ కంపెనీ చేసిన ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆపిల్ కంపెనీ సీఈఓ టిమ్ కుక్ బుధవారం చైనా పరిశ్రమల మంత్రి లీ లెచంగ్‌తో సమావేశమయ్యారు. ఆ వివరాలను చైనా ప్రభుత్వం విడుదల చేసింది. ఆపిల్ కంపెనీ చైనా మార్కెట్‌లో మరిన్ని ఉత్పత్తులు ప్రవేశపెడుతుందని, చైనా సరఫరాదారులతో కలిసి అభివృద్ధి చెందుతుందని సమావేశం సందర్భంగా లీ లెచంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపిల్ సహా విదేశీ కంపెనీలకు మంచి వ్యాపార వాతావరణం కల్పిస్తామని చెప్పారు. చైనా పర్యటన సందర్భంగా కుక్ షాంఘైలోని ఆపిల్ స్టోర్‌ను సందర్శించారు. చైనా గేమ్ డెవలపర్లతో సమావేశమయ్యారు. కాగా ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ చైనాలో ఏ మేరకు పెట్టుబడులు పెడుతుందన్న సమాచారం ప్రభుత్వ ప్రకటనలో ఇవ్వలేదు. అమెరికా, చైనా మధ్య నడుస్తున్న వాణిజ్య యుద్ధం ఇప్పటి వరకూ ఈ కంపెనీపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దేశీయ దిగ్గజ కంపెనీలకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. హూవై వంటి చైనా కంపెనీలపై అమెరికా చాలా కాలం క్రితమే ఆంక్షలు విధించింది. ప్రపంచంలో అతి పెద్ద వినియోగదారుల



మార్కెట్ అయిన చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తే అధ్యక్ష భవనం ఆగ్రహించి తమ వ్యాపార ప్రయోజనాలను దెబ్బతీస్తుందేమోనని అనేక దేశీయ కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. అందుకే చైనాలో పెట్టుబడులపై అవి ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దేశీయ తయారీ రంగంలో మరో వంద బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని ఆగస్టులో ట్రంప్‌కు కుక్ హామీ ఇచ్చారు. దీంతో ఉబ్బితబ్బిబయిన ట్రంప్ ఆయనకు 24 క్యారట్ల బంగారు స్టాండ్‌పై అమర్చిన ఫలకాన్ని బహుకరించారు. ఆపిల్ సంస్థ చైనాకు చెందిన సరఫరాదారులు, ఫ్యాక్టరీలపై ఆధారపడు తోంది. అది ఉత్పత్తి చేస్తున్న ఐఫోన్లలో చాలా వరకూ చైనాఫ్యాక్టరీలలోనే అసెంబుల్ అవుతున్నాయి. చైనా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడికి ఆపిల్ ఎగుమతులు పెరుగుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## పెండింగ్ కేసులకు మోక్షమెప్పుడో!

భారతదేశంలోని వివిధ కోర్టుల్లో 5 కోట్ల 38 లక్షల 99వేల 701 పెండింగ్ కేసులతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు నేషనల్ జ్యూడిషియల్ ల్ గ్రిడ్, నీతి ఆయోగ్ నివేదిక పే ర్కొంది. ఈ పెండింగ్ కేసులను క్లియర్ చెయ్యడానికి సుమారు 324 సంవత్సరా లు పైనే పడుతుందని కూడా అంచనా వే సింది. ఈ పెండింగ్ కేసుల వల్ల ఎందరో నిర్దోషులు కూడా తమ జీవితాలు ఏ విచారణ లేకుండానే జైలులోనే మగ్గాల్సి వస్తో ందని మానవ హక్కుల సంఘాల అభిప్రాయంఎందరో అండర్ ట్రయల్ ఖైదీ లకు పూచీకత్తు ఇచ్చేవారు లేక, ఆర్థిక భా రంతో న్యాయ సహాయం పొందలేని నిస్సహాయతే ఇందుకు కారణాలు. ఎన్నో పెద్ద నేరాల్లో ఉన్న నేరస్థులు కోర్టులకు రాకపోయినా, ఏళ్ల తరబడి బెయిల్ మీదే ఉంటు న్నారుసామాన్యుల విషయంలో విచారణకు రాక ఏళ్ళ తరబడి అండర్ ట్రయల్ ఖైదీలుగా జైళ్ళల్లో మగ్గడం లాంటి విషయాలు న్యాయ కోవిదులు, మేధావులు అంతుచిక్కని విషయంగా పేర్కొంటున్నా రు. ఇదే కొన్ని సంవత్సరాలుగా న్యాయ వ్యవస్థ ప్రతిష్టను మసకబారుస్తోందని ఆవేద న చెందుతున్నారుట్రయల్ ఖైదీలకు శాపంలఇటీవల తమిళనాడులోని కట్టం కులత్తూరులోని ఎస్ఆర్ ఎం స్కూల్ ఆఫ్ లా లో 'ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జూరిస్ట్స్' పేరు తో నిర్వహించిన కాంక్లేవ్‌లో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నెక్కం టి వెంకటరమణ కీలకోపన్యాసం చేశారు. 'సకాలంలో న్యాయమూర్తుల ఖాళీలను భర్తీ చేసి ప్రాసిక్యూటర్లను నియమించటం పైనే న్యాయవ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుందిఇప్పుడు మనం పరిపాలనా జోక్యం అతిగా ఉన్న రోజుల్లో జీవిస్తున్నాం. ఈ సంస్కృతే న్యాయ వ్యవస్థపై కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది' అని పేర్కొన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థ ఏదై నా ఒక నిర్ణయం తీసుకునేముందు సహజ న్యాయ సూత్రాలు పాటించాల్సి వుంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోర్టు ల్లో సుదీర్ఘ విచారణ ప్రక్రియే అండర్ ట్రయల్ ఖైదీలకు శిక్షగా మారిందన్నారుఅయితే దీన్ని సరిదిద్దేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుండే సంస్కరణలు మొదలెట్టి వారికి సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చి కోర్టులకే జవాబు దారిగా ఉండేలా చూడాలి. ఇలాంటి పొరపాట్లు చేసి పెండింగులకు కారకులైన పోలీసులను కూడా జవాబుదారి చెయ్యాల్సిన అవసరముంది. అయితే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సమయంలో మార్పునకు జస్టిస్ వెంకటరమణ ఒక అడుగు ముందుకేసి అంకురార్పణ చేస్తే బాగుండేదిజిల్లా కోర్టుల్లోనే ఎక్కువఐక దేశంలోని కోర్టుల్లో పెండింగ్ కేసు ల విషయం పరిశీలిస్తే.. భారత సుప్రీంకోర్టులో గత నెల ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్న మొత్తం కేసుల సంఖ్య 87,560 కా గా.. వివిధ రాష్ట్రాల హైకోర్టుల్లో 63,68,480, వివిధ జిల్లా కోర్టులలో 4,74,43,661.. మొత్తంగా 5,38,99,701 పెండింగ్ లో వున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. సుప్రీం, హైకోర్టులు కలిపి మొత్తం గా 64,56,040 ఉండగా.. మిగిలిన మొత్తం కేసులు జిల్లా కోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉండడం గమనార్హంకాగా పెండింగ్‌లో ఉన్న 20 శాతం కేసుల్లో భూమి, ఆస్తి వివాదాల కేసులే అత్యధికం. భారత న్యాయవ్యవస్థ ముందు ఇంత భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండటం అతిపెద్ద సవాలుగా మారింది. కోర్టుల్లో కేసులు సమయం తీసుకుంటుండటంతో బాధితులకు న్యాయం అందించడంలో జా ప్యం జరుగుతుందన్నది వాస్తవం. ఏప్రిల్ 2022లో, బీహార్ రాష్ట్రంలోని ఒక కోర్టు లో అండర్ ట్రయల్ ఖైదీకి 28 సంవత్సరాలు జైలులో గడిపిన తర్వాత ఆధారాలు లేకపోవడంతో హత్య కేసులో ఆ వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేశారు.అంటే ఏ నేరం చేయకపోయినా సకాలంలో విచారణ జరగకపోవడంతో జైలుశిక్ష అనుభవించిన ఒక నిరపరాధి తన జీవితాన్నే కోల్పోవాల్సి వచ్చింది. వందమంది నేరస్తులు తప్పుకు న్నా గాని ఒక నిర్దోషికి శిక్ష పడకూడదని భారత న్యాయ సూత్రం మాటేమయిందని నిర్దోషుల కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ ప్రచురించిన దేశ ర్యాంకింగ్ అయిన రూల్ ఆఫ్ లా ఇండెక్స్ 2023, ప్రకారం పౌర న్యాయంలో 142 దే శాలలో భారతదేశం 111వ స్థానంలో, నేర న్యాయంలో 142 దేశాల్లో 93వ స్థానంలో ఉందని పేర్కొందంటే ఆ విషయం ఆలోచించాల్సి ఉంతగినంత సంఖ్య లేనేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) గతంలో విడుదల చేసిన ప్రిజన్ స్టాటిక్స్ ఆఫ్ ఇండియా 2022 నివేదిక ప్రకారం అప్పటికి జైలులో వున్న ఖైదీలలో 75.8 శాతం అండర్ ఖైదీలే కాగా 76.33 శాతం మహిళా విచారణ ఖైదీలే. కాగా వారిలో 8.6 శాతం మంది మూడు సంవత్సరాలకుపైగా ఏ విధమైన విచారణ లేకుండా జైలులో జీవితం గడిపేశారు. ఇక సుప్రీంకోర్టు అనుబంధం అయిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ ప్రకారం భారతదేశంలోని జైళ్లు స్థాయికంటే అధికంగా 131 శాతం ఆక్యుపెన్సీతో పనిచేస్తున్నాయని తెలిపింది.ఆర్టికల్ 39 ప్రకారం ఉచిత న్యాయ సహాయానికి ప్రభుత్వం హామీ ఇస్తున్నా అత్యధికంగా ఉన్న విచారణ ఖైదీలకు.. న్యాయవాదుల సంఖ్య నిష్పత్తి తగినంత లేకపోవటం కూడా ఆలస్యానికి ఒక కారణం. 2022లో, భారత దేశంలో మంజూరు చేయబడిన న్యాయమూర్తుల సంఖ్య మిలియన్ జనాభాకు 21.03 మంది న్యాయమూర్తులు ఉండాలి.సుప్రీంకోర్టులో అనుమతించబడిన న్యా యమూర్తుల సంఖ్య 34, హైకోర్టుల్లో 1,108, జిల్లా కోర్టుల్లో ఈ సంఖ్య 24,631 గా ఉంది. అయితే భారత లా కమిషన్, జస్టిస్ వి.ఎస్. మలిమత్ కమిటీ గతంలో న్యాయమూర్తుల సంఖ్యను 10వేల జనాభాకు 50 మంది న్యాయమూర్తులను లే దా ఒక్కొక్క న్యాయమూర్తికి 20 వేల జనా భా వంతున ఉండేలా పెంచాలని సిఫార్సు చేసినప్పటికీ అమలు మాత్రం శూన్యంఆ బాధ్యత న్యాయస్థానాలం2022 నివేదిక ప్రకారం భారతదేశంలో ప్రతి 10 లక్షల మంది (మిలియన్) జనాభాకు 14.4 మంది న్యాయమూర్తులు ఉం డగా.. కానీ దేశంలో న్యాయమూర్తుల ని యామక ప్రక్రియ ఆలస్యంగా జరుగుతు ంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను భా రత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టులోని మిగిలిన నలుగురు సీనియర్ న్యా యమూర్తులతో కూడిన సుప్రీం కొలీజి యం నియామకానికి సిఫార్సు చేస్తుందిరాష్ట్రపతి నియమించే ముందు ఆ పేర్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాల్సి ఉంటుం ది. అలాగే హైకోర్టు న్యాయమూర్తుల ని యామకం కోసం కూడా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మిగిలిన ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన హైకోర్టు కొలీజియం సిఫార్సు చేస్తుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఆధ్యాత్మిక శీర్షిక....

## ఆధ్యాత్మిక సంకల్పమంటే ఏమిటి!?

**పట్టుదల. ఓ గట్టి నిర్ణయం. మొక్కవోని దీక్ష. సంకల్పమంటే... మనసులో కలిగే ఓ ఆలోచన.... ఓ భావన. ఆ సంకల్పానికి ఆధ్యాత్మిక శక్తి తోడైతే... అద్భుతాలు సృష్టించవచ్చు. మనిషి మహనీయుడుగా మారతాడు. అసాధ్యం అనేదే ఉండదు.**

మనస్సులో కలిగే ఆలోచన మనకు ఆనందాన్ని లేదా లాభాన్ని కలిగించేద్కెనా అవుతుంది. కాదంటే... బాధను, నష్టాన్ని కలిగించేద్కెనా అవుతుంది. ఈ రెండూ కాని ఆలోచన ఏదీ ఉండదు. ఏ ఆలోచన్కెతే మనకు ఆనందాన్ని కలిగిస్తుందో ఆ ఆలోచనని సొంతం చేసుకోవాలని, ఆ ఫలితాన్ని త్వరగా అందుకోవాలని, అందుకోసం ఏద్కెనా సరే చెయ్యాలని మనసు కోరుకుంటుంది. భౌతికంగా మన ప్రయత్నమూ ఆ దిశగానే సాగుతుంది. ఇలా మనలో పట్టుదలని కలిగించే ఆ ఆలోచనే సంకల్పం అవుతుంది. అలాంటి సంకల్పానికి ఆధ్యాత్మికత మరింత చైతన్యాన్ని జోడిస్తుంది. మనం అనుకున్న ప్రతి మాట, చేసిన ప్రతి ఆలోచన సంకల్పం కాదు. ఆలోచన వేరు. సంకల్పం వేరు. మనసులో కలిగే ఓ చిన్నపాటి భావన ఆలోచన అవుతుంది. నిరంతరంగా ఆలోచించటం మనస్సుకు సహజ లక్షణం. ఒక్క క్షణంలో వందలాది ఆలోచనలు మన మనసులో పుడతాయి. ఈ ఆలోచనలన్నీ సంకల్పాలు కావు. మనకు కలిగే ఆలోచనలన్నీ దాదాపు క్షణికాలే. వేలాది ఆలోచనల్లో ఏవో కొన్ని ఆలోచనలు మాత్రమే ఆచరణలోకి వస్తాయి. ఏ ఆలోచన్కెతే మళ్ళీ మళ్ళీ మన మనస్సులో మెదులుతుంటుందో, ఏ ఆలోచన గురించి మనస్సు, బుద్ధి తీవ్రంగా పరితపిస్తూ ఉంటాయో, ఏ ఆలోచన కోసం సాధించటం కోసం మన హృదయం అనుక్షణం పరితపిస్తుంటుందో ఆ ఆలోచనే 'సంకల్పం' అవుతుంది.

**ఆది, అనాది.. సంకల్పమే**

మహాప్రళయం తర్వాత సృష్టిని తిరిగి ప్రారంభించాలని బ్రహ్మదేవుడు అనుకున్నాడు. ఆ సమయానికి ఆయన చేతిలో ఏవిధమైన పరికరం లేదు. ఉన్నదంతా మనసు నిండా ఆలోచన మాత్రమే. ఎలాగైనా సరే సృష్టి జరగాలని భావించాడు. ఆ ఆలోచన బలపడింది. సంకల్పంగా మారింది. 'తప', 'తప' అనే శబ్దం ఆకాశవాణి నుంచి వినిపించింది. తపస్సు ప్రారంభించాడు. విరాట్పుషరుడికి అనుగ్రహం లభించింది. బ్రహ్మ ముఖం నుంచి రుద్రుడు ఆవిర్భవించాడు. అక్కడ నుంచి మిగిలిన సృష్టి అంతా ఆవిర్భవించింది. బ్రహ్మ సంకల్పానికి సైతం ఆధ్యాత్మిక శక్తి అవసరమైంది. తపస్సు, సాధన ద్వారానే ఇది సాధ్యపడింది.

**సంకల్పం... సాధన**

మహారాజు విశ్వామిత్రుడు చాలా గర్విష్టి. బ్రహ్మర్షి అయిన వశిష్ఠుడిని అనేకరకాలుగా ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నిస్తాడు. కానీ ఏ ఒక్క ప్రయత్నమూ ఫలించదు. వశిష్ఠుడికి ఉన్న బ్రహ్మర్షిత్వం తనకూ కావాలనుకున్నాడు. తపస్సు ప్రారంభించాడు. కొద్దికాలానికే మేనక మోహంలో పడి తపస్సు విడిచిపెట్టాడు. అప్పటిదాకా పొందిన శక్తి వ్యర్థమైపోయింది. తప్పు తెలుసుకున్నాడు. ఈ సారి గట్టిగా సంకల్పించుకున్నాడు. తపస్సు ప్రారంభించాడు. దైవమూ అనుగ్రహించింది. అమోఘమైన తన ఆధ్యాత్మిక సంకల్పశక్తితో విజయం సాధించాడు. వశిష్ఠుడి చేత 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకున్నాడు. సంకల్ప సాధన అంటే ఇలా ఉండాలి.

**సంకల్పానికి ధ్రువస్థానం**

సవతి తల్లి సురుచి పలికిన నిష్టూరాలకు ధ్రువుడు ఎంతగానో కుమిలిపోయాడు. కన్నతండ్రిని కనీసంగా కూడా చేరలేని తన స్థితికి దుఃఖించాడు. ఎలాగైనా సరే తండ్రి ఉత్తానపాదుడి ప్రేమను పొందాలని సంకల్పించాడు. తల్లి సునీతి సూచనతో తపస్సు కోసం అడవులకు చేరుకున్నాడు. నారద మహర్షి చేసిన మంత్రోపదేశంతో శ్రీమన్నారాయణుడి ప్రత్యక్ష దర్శనంతో పాటు శాశ్వతమైన ధ్రువస్థానాన్నిపొందాడు. ఆధ్యాత్మిక శక్తి తోడైన సంకల్పం సాధించిన సర్వోన్నత విజయానికి ఇది సంకేతం.



**సంకల్పశక్తి**

ప్రతి మనిషిలో ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అనే మూడుశక్తులు సహజంగా ఉంటాయి. ఇవి పుట్టుకతోనే వస్తాయి. అయితే, ఈ శక్తులు తనలో ఉన్నాయన్న ఎరుక కొద్దిమందికి మాత్రమే ఉంటుంది. ఈ మూడుశక్తుల్లో మొదటిద్కెన ఇచ్ఛాశక్తే సంకల్పశక్తి. మనలో ఉండే అతి గొప్పశక్తి ఇచ్ఛాశక్తి. ఇది ద్కెవీకమైంది. మన ద్వారా జరిగే ప్రతి పనికీ మనలో కలిగే సంకల్పమే కారణమవుతుంది. జ్ఞానం ఎంత ఉన్నప్పటికీ మహత్ సంకల్పం మనలో పుట్టాలంటే జ్ఞానం మాత్రమే సరిపోదు. ద్కెవిక సహాయం లేదా ప్రకృతి సంకల్పం ఇందుకు తోడుకావాలి సంకల్పానికి, మామూలు ఇచ్ఛాశక్తికి కొద్దిపాటు తేడా ఉంటుంది. ఈ సూక్ష్మభేదాన్ని మనం గ్రహించాల్సి ఉంటుంది. సంకల్పం అంటే దృఢ నిశ్చయం. ఏద్కెనా ఒక పని జరిగితీరాల్సిందే అని మనం అనుకుంటే అది కేవలం 'ఇచ్ఛ' (కోరిక)గానే మిగిలిపోతుంది. ఈ ఇచ్ఛ వెనక దృఢమైన నిశ్చయం ఉంటే అది సంకల్పంగా మారుతుంది. సంకల్పాల ద్వారా మనం శక్తిని పొందటం లేదా పోగొట్టుకోవటం జరుగుతుంది. పవిత్రమైన సంకల్పాలతో శక్తి ఉత్పన్నమవుతుంది. అపవిత్రమైన సంకల్పాలతో శక్తి నాశనమవుతుంది. మన ఆధ్యాత్మిక వ్యక్తిత్వాన్ని వ్యక్తపరిచేవే పవిత్ర ఆలోచనలు. మిగతావన్నీ అపవిత్ర ఆలోచనలు. శంబల శక్తి ద్వారా లిఆధ్యాత్మిక సంకల్పం పేరుగుతుంది



**డా . హరిహర నాదరాజు**
**శంభాల 360 సొల్యూషన్స్.**

# ఎటికెట్ పాటిస్తే.. ఎదగొచ్చు



%కార్పొరేట్ కెరియర్‌ను ఎంచుకుని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని కలలు కంటున్నారా? అయితే సాంకేతిక, వృత్తి నైపుణ్యాలతో పాటు కార్పొరేట్ ఎటికెట్ కూడా తెలుసుకోండి. వాటిని అర్థం చేసుకుని సక్రమంగా పాటించండి! రాహుల్ ఒక బహుళజాతి సంస్థలో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీగా చేరాడు. తన సీనియర్‌ను పట్టించుకోకుండా ప్రతి విషయాన్నీ నేరుగా హెచ్‌ఓడీకి తెలిపేవాడు. టీవీ చర్చల్లో ఇతర టీమ్ సభ్యుల అభిప్రాయాలకు అడ్డుపడుతూ ఆధిపత్య ధోరణితో వ్యవహరించేవాడు. ఈ వైఖరితో అతడు సీనియర్ సహకారాన్నీ, హెచ్‌ఓడీ సపోర్టునూ కోల్పోయాడు. తెలివైన ఉద్యోగి అయినప్పటికీ అతడికి టీమ్ స్పిరిట్ లేదనీ, సీనియర్‌ను బలహీనపరచే ప్రయత్నం చేస్తూ, టీమ్‌లో ఇతర సభ్యుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాడనీ ఫీడ్ బ్యాక్ వెళ్లడంతో రాహుల్‌పై చర్య తీసుకున్నారుకార్పొరేట్ కెరియర్‌ను ఆశిస్తున్న యువ ఉద్యోగార్థులు విద్యార్థి దశలో తామెంత బ్రిలియంట్‌గానైనా ఉండొచ్చు. కానీ ఉద్యోగ జీవితంలో కొన్ని అలిఖిత కార్పొరేట్ మర్యాదలుంటాయని గ్రహించాలి. వాటిని శ్రద్ధగా పాటించాలి.నియమాలూ.. విధులూ వివిధ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులు తమ ప్రాంతాల నుంచి సమావేశాల్లో వర్చువల్‌గా పాల్గొనవలసివచ్చినప్పుడు కొన్ని మార్గదర్శకాలూ, మీటింగ్ మర్యాదలను పాటించాలి. తమను ఎవరూ గమనించటంలేదని నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించడం ప్రతికూల ఫలితాన్నే చూపిస్తుంది.ఓ కార్పొరేట్ సంస్థలో మార్కెటింగ్ ట్రెయినీ స్వాతి.. బెంగళూరులో ఉన్న క్లయింట్‌తో జరిగే వర్చువల్ సమావేశం మొదలైన కాసేపటికి కెమెరా స్విచ్ ఆఫ్ చేసింది. కెమెరా ఆన్ చేయమని హోస్ట్ నుంచి వచ్చిన రిమైండర్లను పట్టించుకోలేదు. మైక్‌నూ మ్యూట్ చేసింది. ప్రజెంటేషన్ జరుగుతున్నపుడు స్వాతి నుంచి ఇన్‌పుట్స్ అడిగాడు క్లయింట్. అన్ మ్యూట్ చేయడానికి ఆలస్యమవడంతో సరిగా స్పందించలేకపోయింది. ఈ విరామంలో ఆమె ఈ మీటింగ్‌తో పాటు మరో లాప్‌టాప్‌ను కూడా ఆపరేట్ చేస్తోందని గ్రహించారు హోస్ట్. కీలకమైన క్లయింట్ మీటింగ్‌లో నియమాలను పాటించనందున సంస్థకు రావలసిన విలువైన ఆర్డర్ ఆగిపోయిందని స్వాతిపై విశ్వాసం కోల్పోయింది యాజమాన్యం. చివరికి ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేయాల్సివచ్చింకృతజ్ఞతల వ్యక్తీకరణ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులు తమ షెడ్యూల్స్‌లో నిరంతరం తీరిక లేకుండా పని చేస్తుంటారు. కొన్నిసార్లు పని ప్రదేశం చాలా నిరాసక్తంగా ఉంటుంది. అలాంటపుడు ఆత్మీయతను ప్రతిఫలించే చిన్న అంశాలైనా సానుకూల ప్రభావం కలిగిస్తాయిఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో ట్రెయినీగా చేరిన రమ్య.. ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండే యువతి. తరచూ రొటీన్ పనుల్లో తన టీమ్ సభ్యుల, ఇతర డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల సహాయం కోరేది. వారి విలువైన సమయాన్ని తన సందేహ నివృత్తికి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మెసేజ్‌లు పంపేది. ఈ కొత్త చర్యతో ఉద్యోగులకు ఆమెపై గౌరవం పెరిగింది. సంస్థలో ఎక్కువమంది అభిమానించే వ్యక్తిగా గుర్తింపు పొందింది. యాజమాన్యం ఆమె ప్రత్యేకతను గుర్తించి ఉన్నత బాధ్యతలను అప్పగించిందిసమయోచిత మౌనంచర్చలూ, సమావేశాల్లో ఉద్యోగులు తమ అభిప్రాయాలు తెలుపుతుంటారు. వీటిలో ఎప్పుడు, ఎంత మాట్లాడామన్నది కాదు, చర్చించే అంశాలకు ఎంత విలువ చేకూర్చామన్నది ముఖ్యం. సమయోచితంగా మౌనం పాటించడం కూడా వృత్తిగత పరిపక్వతను సూచిస్తుందివినమ్రత.. ఆత్మవిశ్వాసస్వీయ నైపుణ్యాలపై ధీమా కలిగిస్తుంది.. ఆత్మవిశ్వాసం. ప్రవర్తనను సహజంగా, సానుకూలంగా ఉంచుతుంది.. వినమ్రత. ఈ రెండు లక్షణాలూ ఉంటే ఎవరైనా కార్పొరేట్ కెరియర్లో ఉన్నత లక్ష్యాలు సాధించగలరు. ఇంటర్వ్యూకు హాజరైన ఉద్యోగార్థి కాలేజీలో తాను సాధించిన విజయాలను స్థిరమైన ఆత్మవిశ్వాసంతో ప్రజెంట్ చేయాలి. తన ప్రాజెక్ట్ పూర్తవడానికి ఇతర టీమ్ సభ్యుల సహకారం తీసుకున్నపుడు వారికి కృతజ్ఞత తెలపడం ఉద్యోగి వినమ్రతను సూచిస్తుంది.

# ఆయుష్షు పెంచుకుందాం రండి

అంతా ఎక్కువకాలం జీవించాలని కోరుకునేవారే. ఇందుకోసం ఎన్నెన్నో ప్రయత్నాలూ చేస్తుంటారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జీవనకాలమూ పెరిగింది. ఎంతోమంది 90ల్లోకి అడుగిడుతుండటం చూస్తూనే ఉన్నాం. మంచి వైద్య సదుపాయలు అందుబాటులోకి రావటం, ఇన్‌ఫెక్షన్లను నియంత్రించటం, ఎక్కువకాలం జీవించటానికి అవసరమైన వాటిపై అవగాహన పెరగటం వంటివన్నీ ఇందుకు దోహదం చేస్తున్నాయి. అయితే వ్యక్తిగత శ్రద్ధ కూడా అవసరమే. జీవనశైలి జబ్బులు, అకాల మరణం ముంచుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరి. స్నేహ బాంధవ్యాలు: ఒంటరితనం త్వరగా వృద్ధాప్యాన్ని తెచ్చిపెడుతుంది. అకాల మరణానికి దారితీస్తుంది. రోజంతా టీవీ ముందు కూలబడితే శరీరం, మనసు రెండూ క్షీణిస్తాయి. కాబట్టి నలుగురితో కలివిడిగా ఉండాలి. కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులతో మంచి సంబంధాలు పెట్టుకోవాలి. వీలున్నప్పుడల్లా స్వచ్ఛంద, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఇవి తృప్తి భావం కలిగించి ఆయుష్షు పెరిగేలా చేస్తాయిఆహారం: కొన్ని ఆహార పదార్థాల్లో వయసును అడ్డుకునే గుణాలుంటాయి. ఉదాహరణకు– అక్రోట్లు (వాల్‌నట్స్) ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల గనులు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. డిమెన్షియా, గుండెజబ్బుల వంటివి త్వరగా ముంచుకురాకుండా కాపాడతాయి. రోజుకు 6 నుంచి 8 అక్రోట్లు తింటే చాలు. సాధారణంగా శాకాహారులు ఎక్కువకాలం జీవిస్తుంటారు. ఎందుకంటే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లలో పీచు, యాంటీఆక్సిడెంట్లు, రుచి కారకాలు, లేశమాత్ర మూలకాలు దండిగా ఉంటాయి. మాంసాహారంతో పోలిస్తే అంతే మొత్తం శాకాహారంలో తక్కువ కేలరీలు ఉంటాయి కాబట్టి బరువు పెరిగే అవకాశమూ తక్కువే. కాబట్టి తరచూ ఆరోగ్యకరమైన శాకాహారం తినాలి. పిజ్జాలు, బర్గర్లు, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, తీపి పదార్థాల వంటివి ఎంత తగ్గించుకుంటే అంత మంచిది. పుచ్చకాయలు, రంగురంగుల కూరగాయలు, గ్రీన్‌టీలో వయసును నిరోధించే సూక్ష్మపోషకాలుంటాయివ్యాయామం: ఆయుష్షు పెరగటానికి శారీరక శ్రమ, వ్యాయామం ఎంతగానో ఉపయోగపడతాయి. రోజుకు కనీసం 20 నిమిషాలు వ్యాయామం చేసినా జీవనకాలం పెరుగుతుంది. ఒక్క నడక మాత్రమే కాదు.. ఈత, సైకిల్ తొక్కటం వంటి ఏరోబిక్



వ్యాయామాలూ చేయాలి. అలాగే శరీరాన్ని సాగదీయటం, బరువులెత్తటం, యోగాసనాలూ అవసరమే. వారానికి 180 నిమిషాల సేపు తీవ్రంగా వ్యాయామం చేసేవారి కణాల వయసు జీవరసాయన పరంగా 9 సంవత్సరాలు తక్కువగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల వ్యాయామం చేయటాన్ని ఒక అలవాటుగా కొనసాగించాప్రశాంతత: ఇప్పుడు మానసిక ఒత్తిడి తప్పని పరిస్థితుల్లోనే అంతా జీవిస్తున్నాం. చదువుల ఒత్తిడి, ఆర్థిక ఇక్కట్లు, ఉద్యోగ, వ్యాపారాల్లో రాణించటం వంటివన్నీ ఇందుకు దారితీస్తున్నాయి. నిజానికి స్వల్పకాల ఒత్తిడి మేలే. సకాలంలో పనులు పూర్తి చేయటానికి, లక్ష్యాలు చేరుకోవటానికి శరీరాన్ని, మనసును సన్నద్ధం చేస్తుంది. కానీ దీర్ఘకాలంగా వెంటాడుతూ వచ్చే ఒత్తిడితోనే సమస్య. ఇది అధిక రక్తపోటు, కుంగుబాటు, ఆందోళన, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలకు దారితీయటమే కాదు.. ఇవి నియంత్రణలో ఉండకుండా చేస్తుంది కూడా. ఆయా సందర్భాలు, పరిస్థితుల్లో ఎదురయ్యే ఒత్తిడిని కొన్నిసార్లు తప్పించుకోవచ్చు. పనులను కాస్త ముందుగానే ఆరంభించటం, కుదురుగా ఆలోచించటం వంటివి ఉపయోగపడతాయి. ప్రాణాయామం, ధ్యానం, యోగా వంటివి సాధన చేసినా మంచిదే.ఆరోగ్య పరీక్షలు: క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం తప్పనిసరి. క్యాన్సర్ వంటి జబ్బులకు ఎంత త్వరగా చికిత్స ఆరంభిస్తే అంత మంచి ఫలితం కనిపిస్తుంది. చాలా జబ్బుల్లో జ్వరం, నొప్పి వంటివేవీ ఉండవు. దీంతో నిస్సత్తువ.. మల, మూత్ర విసర్జనలో మార్పుల వంటి ఒక మాదిరి లక్షణాలను చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇది తగదు. అప్పటికే మధుమేహం, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాల సమస్యలేవైనా ఉన్నట్టయితే క్రమం తప్పకుండా పరీక్షించుకుంటూ ఉండాలి. అవసరమైతే మందుల మోతాదులను మార్చుకుంటూ నియంత్రణలో ఉంచుకోవాలివిటమిన్ డి: ఎముకలు, కండరాలు, మూడ్, మొత్తం ఆరోగ్యం మీద విటమిన్ డి చూపుతున్న మంచి ప్రభావాలపై రోజురోజుకీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సూర్యరశ్మి సమక్షంలో చర్మమే దీన్ని తయారు చేసుకుంటుంది. కాబట్టి రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకోవాలి. వాయు కాలుష్యంతో నిండిన పట్టణాల్లో సూర్య కిరణాలు సరిగా పడవు. అందువల్ల డాక్టర్ సలహా మేరకు మాత్రల రూపంలో విటమిన్ డి అదనంగా తీసుకోవాలి.టీకాలూ ప్రధానమే: వృద్ధాప్యంలో రోగనిరోధకశక్తి తగ్గుముఖం పడుతుంది. దీంతో జబ్బుల ముప్పు పెరుగుతంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 18 అక్టోబర్ 2025 పేజీ :5

# గత టిడిపి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయండి

**తాసిల్దారును కోరిన కార్మిక నగర్, గిరిప్రసాద్ నగర్-3 కమిటీ.**




పెందుర్తి **(మనసులో మాట) అక్టోబర్ 17:** విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం సమీపంలోని కార్మిక నగర్ లో సుమారు 30 సంవత్సరాల నుండి 300 మంది పైగా నివాసం ఉంటున్నామని, 2016లో తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 250 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని, తదనంతరం రెండు సంవత్సరాల తర్వాత ఈ పట్టాలని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని అక్కడ నివాసితులు తహసిల్దార్ కు విన్నవించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత అప్పుడున్న ఎమ్మెల్యేను ఎన్నిసార్లు కలిసినప్పటికీ పట్టించుకోలేదని, మరల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 296 జీవోలో గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలియజేశారని వివరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభించినప్పటికీ 163,168/4 సర్వే నెంబర్లను పెండింగ్లో పెట్టారని తెలిపారు. 2024 ఎన్నికలకు ముందు పెందుర్తి శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు కార్మిక నగర్ కి ప్రచారానికి వచ్చినప్పుడు మీ పట్టాలు రిజిస్ట్రేషన్ చేసే బాధ్యత నాది అని ఘంటాపదంగా హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎమ్మెల్యేకు గుర్తు చేయగా ఆయన అనుకూలంగా స్పందించారని తాసిల్దారుకు కార్మిక నగర్, బర్ధన్ నగర్ నివాసితులు తాసిల్దార్ కు తెలియజేశారు. దీనిపై తహసిల్దారు సానుకూలంగా స్పందించి జిల్లా స్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు, కార్మిక నగర్ ప్రెసిడెంట్ దండుపాటి రామారావు, వైస్ ప్రెసిడెంట్ లాలం మంగరాజు, బమ్మిడి రమణ, మురుకుర్తి ఈశ్వర్ రావు, చెమిటి మహేష్, జగన్నాథ రావు, నరసింగరావు తెలియజేశారు.

# అప్పన్న ఆలయానికి అద్భుత సంరక్షణ!

## సుమారు రూ.5 కోట్లతో పైకప్పు పునరుద్ధరణ



సింహాచలం అక్టోబర్ 17(మనసులోమాట) : దక్షిణ భారతదేశంలో అత్యంత పవిత్రమైన, చారిత్రాత్మక ఆలయంగా పేరుగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి సింహాచలం దేవాలయం మరోసారి తన పురాతన వైభవాన్ని చాటుకుంది. శతాబ్దాల నాటి ఆలయ పైకప్పు పునరుద్ధరణ పనులు సుమారు రూ.5 కోట్ల వ్యయంతో, విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ మహత్తర కార్యక్రమం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ప్రారంభమై, ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు సమన్వయంతో అద్భుతంగా పూర్తయినట్లు అధికారులు తెలిపారు.పూణేకు చెందిన శ్రీ వెంకటేశ్వర ఆధ్యాత్మిక చారిటబుల్ ట్రస్టు సుమారు రూ.5 కోట్ల వ్యయంతో, నాలుగు నెలల పాటు కృషి చేసి ఈ పనులను విజయవంతంగా పూర్తి చేసిందని వెల్లడించారు. పురావస్తు శాఖ డైరెక్టర్ ముణి రత్నం రెడ్డి పర్యవేక్షణలో ఈ పునరుద్ధరణ పనులు శాస్త్రీయ పద్ధతుల్లో జరిగాయి. పురాతన శిల్పకళా శైలులను పాటిస్తూ, చున్నంబెల్లంకర్రరాతి మిశ్రమాలతో రూపొందించిన ప్రత్యేక పద్ధతిని ఉపయోగించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, "ఇక మరో రెండు శతాబ్దాలపాటు ఆలయ పైకప్పు దెబ్బతినే



ప్రమాదం లేదు. శాస్త్రీయ పద్ధతుల్లో సంపూర్ణ రక్షణ కల్పించారు. ఆలయ పునరుద్ధరణ పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "సింహాచలేశుని సాన్నిధ్యంలో ఇలాంటి చారిత్రాత్మక పునరుద్ధరణ జరగడం నాకు దైవప్రేరణ. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆలయ సంరక్షణా కార్యక్రమాలకు నా పూర్తి సహకారం అందిస్తాను," అని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులకు, పురావస్తు శాఖ, దేవస్థానం అధికారులు, నిపుణుల బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహత్తర పనులు సజావుగా సాగడానికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ వేంద్ర త్రినాధరావు సమర్థనలో ప్రణాళికాత్మక సమన్వయం కీలకంగా నిలిచింది. ఆయన మాట్లాడుతూ, "అప్పన్న ఆలయం చారిత్రక విలువను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. గంటా శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో ఆలయ సంరక్షణ మరింత వేగవంతమైంది," అని తెలిపారు. పనుల పూర్తిని పురస్కరించుకొని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ విజయోత్సవంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు, కార్పొరేటర్ పివి నరసింహం పురావస్తు శాఖ అధికారులు, ఆలయ ఇంజినీరింగ్ విభాగం,, ఆలయ అధికారులు సాంస్కృతిక ప్రతినిధులు, ఆలయ అర్చకులు వేదపండితులు పాల్గొన్నారు

# పంట కాలువలు, అనకట్టల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి అక్టోబర్ 17(మనసులోమాట) :** అనకాపల్లి నియోజకవర్గంలో పంట కాలువులు, ఆనకట్టల మరమ్మా త్తులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాక్చర్ డవలెప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారంటీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిస్కరించేందుకే గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు, టీడీపీ శ్రేణుల సమస్యలు విని ఫోన్లో సంబంధిత అధికారులకు పిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారు స్తామన్నారఅనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, టీడీపీ శ్రేణుల నుండి వినతులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, అనకాపల్లి మండల టీడీపీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబీ) లతో కలిసి వారు పాల్గొని టీడీపీ శ్రేణులు, ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా అనకాపల్లి మండలం, అక్కిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించుచున్నారని వారికి పిర్యాదు చేయగా ఆయన ఎమ్మార్వో తో మాట్లాడి వెంటనే సర్వే చేసి పాఠశాల స్థలాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ఎఎస్ పేట పంచాయతీలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ, కొంతమంది కి స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా అనకాపల్లి, కశింకోట మండ లంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలపై మరియు వీధి లైట్లు వెయ్యాలని గ్రామ టీడీపీ నాయకులు వారి దృష్టికి తీసుకువచ్చారు.టీడీపీ శ్రేణులు 2014-2019 మధ్య చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు.పెండింగ్ బిల్లుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.ఈ సందర్బంగా అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అని అన్నారు. అంతేకాకుండా ఎపిటిఐడిసిఓ గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామని అన్నారు.అంతేకాకుండా విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం చేయాలనీ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. 2014-19 తెలుగుదేశం ప్రభుత్వం లో మం జూరు అయి గత ప్రభుత్వం లో రద్దు చేయబడిన అర్హులైన వారి పించన్ లను మళ్ళీ పునరుద్దీస్తామని అన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగా మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దివ్యంగుల వారి సమస్యల కోసం వారికీ వినతి పత్రాన్ని అందజేయగా, సమస్యల పరిస్కారం కోసం హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామాలలో వీధి లైట్లు కోసం విజ్ఞప్తి చేయగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు

# నేడు జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి అక్టోబర్ 17(మనసులోమాట) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా, అనకాపల్లిలోని జిఎన్‌టి రోడ్ (మెయిన్ రోడ్)లో "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్" అక్టోబర్ 18 మరియు 19 తేదీలలో సాయంత్రం 6.00 గంటల నుండి 9.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు.తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగ దారుల్లో సరైన అవగాహన కల్పించడం, అలాగే చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, గృహాల కోసం లభించే పొదుపుల గురించి స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని ఆమె తెలిపారఅనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా స్థానిక వ్యాపారులు, వ్యాపార సంఘాలు, వాణిజ్య సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఫెస్టివల్‌లో వినియోగదారు లకు ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు, అవగాహన స్టాల్స్, వినోద కార్యక్రమాలు, కస్టమర్ కౌన్సిలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జీఎస్టీ రేటు తగ్గింపు ద్వారా వస్తువుల ధరలు తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, ఆర్థిక చైతన్యం నెలకొనడం, మరియు పన్ను వ్యవస్థపై విశ్వాసం పెరగడం వంటి ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్"లో పాల్గొని, ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి**



**అనకాపల్లి (మనసులో మాట), అక్టోబర్ 17:**

ఉద్యోగుల యొక్క వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్వో వై. సత్యన్నారాయణరావు ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ జాహ్నవి అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ లో 11 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి -3, వైద్య ఆరోగ్య శాఖవి -2, ఖజానా శాఖ, గ్రామీణ అభివృద్ధి, సర్వే మరియు ల్యాండ్ సెటిల్మెంట్, విద్యా శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, మునిసిపల్ శాఖ ల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని స్వేతాశ్రి జాతీయ జూనియర్ సెపక్తక్రా ఛాంపియన్‌షిప్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక



**సబ్బవరం , అక్టోబర్ 17,(మనసులో మాట) :**సబ్బవరం మండలం గాలిభీమవరం అర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని స్వేతాశ్రి జాతీయ జూనియర్ సెపక్తక్రా ఛాంపియన్‌షిప్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయిందని ప్రిన్సిపాల్ సుధీర్ బాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నునబర్తి స్వేతాశ్రి, అనకాపల్లి జిల్లాకు చెందిన, ప్రస్తుతం అర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల, సబ్బవరంలో విద్యనభ్యసిస్తున్నారు.ఈ నెల 11 నుండి 12 వరకు బాపట్ల జిల్లా, చీరాల గ్రామంలోని డి.ఎస్.ఏ. ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడిన 29వ ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్తక్రా ఛాంపియన్‌షిప్ %-% 2025లో అనకాపల్లి జిల్లా జట్టులో భాగంగా పాల్గొన్నారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో చూపిన అద్భుతమైన ప్రదర్శన ఆధారంగా, స్వేతాశ్రి నవంబర్ 27 నుండి డిసెంబర్ 12 వరకు పంజాబ్‌లో జరగనున్న జాతీయ జూనియర్ సెపక్తక్రా ఛాంపియన్‌షిప్ %-% 2025కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారుఈ ఈవెంట్‌లో భాగంగా ఛైర్మన్ సి హెచ్. మహంధాత నాయుడు , ప్రిన్సిపాల్ సుధీర్ బాబు , వైస్ ప్రిన్సిపాల్ నరేష్ , మరియు ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారుఈ సందర్భంగా,స్వేతాశ్రి ను హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# తవ్వవానిపాలెంలో రెండు రోజుల మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంపీపీ సూర్యకుమారి



**సబ్బవరం,అక్టోబర్ 17,(మనసులో మాట) :** సబ్బవరం మండలం తవ్వవానిపాలెంలో 2 రోజులు పాటు నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీలను సబ్బవరం ఎంపీపీ బోకం. సూర్యకుమారి రామునాయుడు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన ఈ క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు విశాలమైన ప్రాంగణాన్ని కేటాయించిన ఇక్కడి మినర్వా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ పైడంనాయుడును ఆమె అభినందించారు. అంతకుముందు ఆమె స్థానిక ఎంపీడీవో బి పద్మశాలి తో కలిసి ఈ క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ మండల స్థాయి, డివిజన్ స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, పోటీల్లో విద్యార్థులు ప్రతిభ పాటవాలు ప్రదర్శించి నైపుణ్యంతో రాష్ట్ర స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలకు సారథ్యం వహిస్తున్న సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్, రెహమాన్ మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీలు, అందులో విజయాతులైన విద్యార్థులు ఏఏ స్థాయిల్లో పాల్గొంటారని విషయాలను మీడియాకు వివరించారు.ఈరోజు 13 ప్రభుత్వ పాఠశాలల 400 మంది విద్యార్థులు, క్రీడ పోటీలు పాల్గొంటుండగా, రేపు విద్యార్థినులు ఇదే పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటుతారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో తవ్వ వానిపాలెం సర్పంచ్ బోకం. స్వామి నాయుడు, ఉప సర్పంచ్ వనం దేవుడు, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మణరావు, ఎమ్మెస్ కె రవీంద్రబాబులు పాల్గొన్నారు

## ఆదర్శ హృదయశ్వాసకోశ

# పునరుజ్జీవనం అవగాహన సదస్సు



పెందుర్తి (మనసులోమాట) అక్టోబర్ 17బీ పెందుర్తి ఆదర్శ డిగ్రీ కళాశాలలో హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం (సీపీఆర్) అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఇ. ఫ్లోరా తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్స్ కళాశాల ఎ సి డిజిటల్ సెమినార్ హాల్ లొ కరస్పాండెంట్, సెక్రెటరీ టి. తియొఫిలస్ ప్రారంబించారు. ఈ అవగాహన సదస్సులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుండి రహమతుల్లా, సంతోష్ అతని బృందం పాల్గొని సీపీఆర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహమతుల్లా ప్రదమ చికిత్స చేసేవారికి సూచనలు ఇస్తూ సిపీఆర్ ప్రాదాన్యత, గుండెపోటును నిర్ధారించడానికి ప్రయోగాత్మకంగా చెబుతూ శ్వాసకోశను పరక్షించే సమయములొ చేపట్టాల్సిన అంశాలను వివరించారు. అలాగే ప్రమాదము జరిగిన సమయంలో వ్యక్తికి మనోధైర్యాన్ని కల్పించాలని, ప్రదమ చికిత్స చేసే వారు నైపుణ్యత గలవారై ఉండాలని వివరించారు. ఈ సందర్భంగా కరస్పొండెంట్, సెక్రెటరీ టి. తియొఫిలస్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం పై ప్రతీ విద్యార్థికి అవగాహన ఉండాలని సూచించారు. ఈ సదస్సులొ కళాశాల వైస్ ప్రిన్స్ పాల్స్ శ్రీనివాసరావు, రాజ్ కుమార్, ఎ.ఓ రవిబాబు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ మూడు యూనిట్ల ఆఫీసర్లు జి.మంజుల, డి.ఎస్.ప్రదీప్, ఎన్.సంధ్యారాణి పర్యవేక్షించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఫిజియోథెరపిస్టు డాక్టర్ అపర్ణ సేవలు ప్రశంసనీయం

**పట్టణంలో ని పలువురు ప్రముఖులు కితాబ్**

**మాతృభూమి సేవా సంఘం, సామాజిక గ్రామీణ వైద్యులు సంఘం సంయుక్త అధ్వర్యాన డాక్టర్ అపర్ణ కు ఘన సత్కారం**





**అనకాపల్లి, అక్టోబర్ 17,(మనసులో మాట) :** అనకాపల్లి అపర్ణ ఫిజియోథెరపి అండ్ రిహేబిలిటేషన్ క్లినిక్ ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అపర్ణ కు ఘన సత్కారం జరిగింది. స్థానిక వివేకానంద హాల్ లో శుక్రవారం మాతృభూమి సేవా సంఘం, సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ అపర్ణ కు సత్కారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆర్ఎంపి వైద్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కె. విష్ణుమూర్తి పిల్లల వైద్యులు నాగేంద్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ పేద ప్రజలకు ఫిజియోథెరపీస్ట్ డాక్టర్ అపర్ణ అందిస్తున్న వైద్య సేవలు కొనియాడదగినవన్నారు. కనీసం మంచం పై నుంచి లేవలేని స్థితిలో ఉన్న వ్యక్తులను కూడా నడిపిస్తున్న డాక్టర్ అపర్ణ ప్రతిభ ప్రశంసనీయమన్నారు. చాలామందికి ఫిజియోథెరపీ పై అవగాహన లేక మంచానికి పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడకు వచ్చిన కోలుకున్న బాధితులు డాక్టర్ అపర్ణ అందించిన సేవలు గురించి చెబుతుంటే ఆనందం కలిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి, మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులను, ఉపాధ్యాయు లను ఎవరు మర్చిపోకూడదన్నారు. డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఫిజియోథెరపిస్ట్ పాత్ర చాలా కీలకమైన దన్నారు. మెదడుకు అనుసంధానమైన నరాలు ఎన్నో ఉంటాయని, ఎటువంటి ఇబ్బంది ఏర్పడిన తీవ్ర పరిణామాలు ఏర్పడతాయన్నారు. వాటిని సర్దుబాటు చేసే అవకాశం ఫిజియోథెరపిస్టు లకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణ సేవలను అనేకమంది కొనియాడారు. ఫీజియోథెరఫిస్ట్ డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ఎంతోమంది తన వల్ల లబ్ధి పొంది తనను అభినందిస్తుంటే పొందే ఆనందం చెప్పనలవికాదన్నారు. తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు తోటి సిబ్బందికి ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు. డబ్బుతో పని లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ఫిజియోథెరపీ అండ్ రిహేబిలిటేషన్ క్లినిక్ అదినేత పెంటకోట సీతారాం, మాతృభూమి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి గోపాలరావు, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ముమ్మల తిరుపతిరావు, రాజగోపాల్, జోషి, ముఖ్య నిర్వహకులు అల్లక రాజు, కె. వీరభద్రరావు, అధికసంఖ్యలో స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, వివిధ ప్రాంతాల నుంచి ఆర్ఎంపి వైద్యులు, వైద్యం పొందుతున్న వారు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వెయ్యాలనుకోవడం సిగ్గు చేటు!!




**విశాఖ , అక్టోబర్ 17,(మనసులో మాట) :**
ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు..టీడీపీ సిండికేట్ నకిలీ మద్యం దోపిడీని కప్పిపుచ్చేందుకు చంద్రబాబు సర్కారు పోలీసు జులంతో బరి తెగిస్తోంది. రాజ్యాంగ హక్కులను కాల రాసేందుకు తెగబడుతోంది. నకిలీ మదయం దారుణాలను వెలుగులోకి తెస్తున్న 'సాక్షి' పత్రికపై కక్ష సాధింపు చర్యలకు తెగిస్తోంది. మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ మద్యం మాఫియాపై పోరాడుతున్న సాక్షిపై అధికార మదంతో విరుచుకుపడుతోంది. ప్రజల హక్కుల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం పోరాడుతున్న 'సాక్షి' గొంతుక నొక్కడానికి కూటమి ప్రభుత్వం మరోసారి పోలీసుల ను ప్రయోగిస్తూ..సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు బీఎన్ఎస్ఎస్ 179(1), 94 సెక్షన్ల కింద రెండు వేర్వేరు నోటీసులు జారీ చేశారు. వరుసగా రెండు రోజుల పాటు నెల్లూరు పోలీసులు సాక్షి ఎడిటర్‌కు, నెల్లూరు బ్యూరో ఇన్‌చార్జ్‌కి నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురి చేశారు. ఇలాంటి చర్యలతో పత్రికా సేవచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో..స్వేచ్ఛాయుత జర్నలిజాన్ని కోరుతూ..మీడియాని అణిచివేసే ధోరణికి ఇకనైనా ఆపాలని నినదిస్తూ..వివిధ జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహ వేదికగ నిరసన తెలిపారు. చేతికి సంకెళ్లు వేసుకుని..నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టిన జర్నలిస్టుల సంఘాలు..జర్నలిస్టులు నిరసన ప్రదర్శన చేశారు. నశించాలి..నశించాలి చంద్రబాబు నిరంకుశ పాలన నశించాలి. అక్షరంపై దాడి సిగ్గు సిగ్గు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లా?.. సిగ్గు సిగ్గు. సాక్షిపై దాడులు ఖండించాలి. అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మాటాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న చర్య సిగ్గమాలిన చర్య. సాక్షి ఎడిటర్‌పై పెట్టిన కేసు లు భేషరతుగా ఎత్తివేయాలి.ఆర్టికల్ 19(1) కింద రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన హక్కులను పాశవికంగా కాలరాస్తూ, కుతంత్రాలకు తెగబడుతోంది. 80 ప్రశ్నలిచ్చి అప్పటికప్పుడు సమాధానం చెప్పమన్నారు. ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు ఎమ్ఆర్ఎన్ వర్మ, సత్యనారాయణ, రామచంద్రరావు, పి.నారాయణ, గంట్ల శ్రీనుబాబు, రవికాంత్, సాంబ, కీర్తన్, ఎంఎస్ఆర్ ప్రసాద్,బంగారు అశోక్, వేణుగోపాల్ కోనేరుతో పాటు సాక్షి ఉత్తరాంధ్ర క్లస్టర్ ఇన్‌చార్జి కేజీ రాఘవేంద్రారెడ్డి, సాక్షి టీవీ బ్యూరో చీఫ్ నాయుడు, పలు పత్రికల జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో విశాఖపట్టణం నెం.1 స్థానంలో ఉండాలి!!

**విశాఖపట్నం ,అక్టోబర్ 17,(మనసులో మాట) :**
విశాఖపట్టణం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆ దిశగా అధికారులంతా ప్రత్యేక కృషి చేయాలని స్థానిక ఎంపీ శ్రీభరత్ నిర్దేశించారు. ఎన్నో కంపెనీలు వస్తున్న నేపథ్యంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయటంలో, వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చటంలో, నిర్దేశిత లక్ష్యాలు సాధించటంలో ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన దిశా (జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ- మానటరింగ్ కమిటీ) సమావేశంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతెన్నులపై, క్షేత్రస్థాయి పరిస్థితులపై సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్తు కార్యాచరణ, ఇతర అంశాలపై చర్చించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యల గురించి అధికారులను ఆరా తీశారు. ముందుగా అజెండా అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు.ఈ సందర్భంగా అధికారులు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా జాతీయ రహదారులను.. నగర రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న పథకాల తాలూక ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. గృహ నిర్మాణ పథకాల్లో ప్రగతి సాధించాలని, పీఎం సూర్యఘర యూనిట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాలని, రాజీవ్ గృహకల్పలో మిగిలిపోయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని, ఇప్పటికే అనధికారికంగా ఉంటున్న వారిని బయటకు పంపించేయాలని సూచించారు. అభివృద్ధి పేరుతో తవ్వుతున్న రోడ్లను నిర్ణీత కాలంలో పూడ్చివేయాలన్నారు. టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించాలన్నారు. విద్యా పరంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటీపడి పని చేయాలని నిర్దేశించారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్ మెంట్ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్కింగ్ వుమెన్స్ వసతి గృహాలను త్వరితగతిన పట్టాలెక్కించాలన్నారు. మేజిక్ డ్రైన్లను నిర్మించాలని, వాటి ద్వారా కలిగే ఫలితాలను పరిశీలించి నివేదించాలని కలెక్టర్ కు చెప్పారు. తుఫానులు, వర్షాల సమయంలో రక్షణ ఉండేలా గ్రేట్ గ్రీన్ వాల్ పేరుతో నాటే మొక్కల విధానాన్ని కొనసాగించాలన్నారు. క్రీడలకు అనుగుణంగా వసతులను కల్పించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పనులను కాలానుగుణంగా చేపట్టాలని, 24కి7 టాప్ వాటర్ ఇచ్చేలా ప్రణాళికలు రచించి చర్యలు తీసుకోవాలని నిర్దేశించారుజలవనరుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..జిల్లాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని జలవనరులను సంరక్షించాలని, భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎంపీ ఆదేశించారు. అమృత్, జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీరు అందించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వివిధ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం ఎలాంటి ఫలితాలు వచ్చాయని ఆరా తీశారు. వర్షపు నీటిని ఆదా చేయాలని, టెర్రాస్ గార్డెనింగ్ ను ప్రోత్సహించాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించాలని, చెత్తా చెదారం వేయకుండా ఎక్కడకక్కడ డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారుఅర్హులైన వారికి మాత్రమే దుకాణాల ఏర్పాటుకు అవకాశం..ఇటీవల దుకాణాల తొలగింపు ప్రక్రియపై ప్రస్తావన తెచ్చిన ఎంపీ.. మరళా తిరిగి పెట్టే క్రమంలో నిజమైన అర్హులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని తేల్చి చెప్పారు.

## అనుమతి లేకుండా బాణాసంచా
# అమ్మకాలు రవాణా చేయడం పూర్తిగా నిషేధం

గోపాలపట్నం, :దీపావళి పండుగ సందర్భంగా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్.ఎస్.నాయుడు మీడియా ద్వారా ఆయన మాట్లాడుతూ గోపాలపట్నం లో ఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా అమ్మకం, నిల్వలు తయారీ లేదా రవాణా చేయడం పూర్తిగా నిషేధం అని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కొంతమంది వ్యక్తులు అనుమతి లేకుండా బాణాసంచా స్టాళ్లు పెట్టడం, ఇళ్లలో నిల్వ చేయడం తయారీ వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.బాణాసంచా అమ్మకానికి స్టాల్ ఏర్పాటు చేయదలచిన వారు తప్పనిసరిగా ప్రత్యేక పర్మిషన్ తీసుకోవాలి.ఒక పర్మిషన్ మీద బహుళ స్టాళ్లు ఏర్పాటు చేస్తే, అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, పార్కింగ్ సౌకర్యం ఉన్న సురక్షిత ప్రదేశాలను మాత్రమే ఎంచుకోవాలి.పార్కింగ్ లేకుండా ఉన్న ప్రదేశాలకు అనుమతి ఇవ్వబడదు. మరియు దీపావళి సందర్భంగా గోపాలపట్నం పోలీస్ పరిధిలో నిఘా పెట్టడం జరిగిందని.ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు, నిల్వలు లేదా రవాణా నిర్వహించినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పు అని అన్నారు.ఎక్కడైనా అక్రమ బాణాసంచా తయారీ లేదా అమ్మ కాలు గమనించినట్లయితే వెంటనే 112 లేదా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 0891 2520933,గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 94407 96020 కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### 'రుషికొండ' భవనాలపై ప్రజాభిప్రాయ సేకరణ

, విశాఖపట్నం గత వైకాపా ప్రభుత్వం రుషికొండపై రూ. వందల కోట్ల ప్రజాధనం వ్యయం చేసి విలాసవంత భవనాలు నిర్మించింది. వాటిని ప్రభుత్వ అవసరాలకు కాకుండా జగన్ నివాస అవసరాలకు వీలుగా నిర్మించుకోవడంతో వాటిని దేనికీ వినియోగించుకోలేని అధికారంలోకి వచ్చి నా... ఆ భవనాల వినియోగంపై ఏ నిర్ణయం తీసు కోలేదు. అయితే... తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో ఈ అనే అంశంపై ఏపీ పర్యాటక ప్రాధికార సంస్థ (ఏపీటీఏ) ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 17(మనసులో మాట)**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరు తూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు కొల్లి చిన్న అప్పారావు కశింకోట మండల తహసిల్దార్ కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేసారఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీన భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి యార్ గవాయి బెంచ్ మీద లాయర్లు వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి బూటు ను విసిరి దాడి కి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికతమైనదని దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి కార్యక్రమంలో రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదనీ ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్న





అప్పారావు అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారికి శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు జస్టిస్ కావటం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకో లేకపోతున్నాయని ఈ దాడి అందుకే చేశారని చిన్న అప్పారావు అన్నారు. కావున ఈ దాడికి పాల్పడిన వారి పై తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని మా డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు చెవ్వేటి నాగరాజు, మాజీ ఎంపీటీసీ ముప్పిడి అప్పారావు, చేవ్వేటి అప్పలరాజు, కొల్లి రమణ, చెవ్వేటి పరమేష్, చేవ్వేటి నరసింగరావు, వెలుచూరు నాని సింగల్ మధు తదితరులుపాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ నాణ్యత, ప్రమాణాలకు పురస్కారం

**అనకాపల్లి రూరల్, ,అక్టోబర్ 17,(మనసులో మాట) :**
ఏ .ఎస్.పేట రాంకో సిమెంటు కర్మాగారం కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవార్డు అందించింది. సిమెంట్ తయారీలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటించి నాణ్యమైన సిమెంట్ అందిస్తున్న ఈ కర్మా గారానికి అవార్డు రావడం ఆనందదాయకమని యూనిట్ హెడ్ సికిందర్ బాషా అన్నారు. ఈమేరకు విజయవాడలో బీఐఎస్ డైరెక్టర్ ప్రేమ సజని పట్నాల చేతుల మీదుగా ప్లాంట్ డీజీఎం, ప్రాసెస్ క్వాలిటీ హెడ్ సిహెచ్ సురేష్ కుమార్ అవార్డును



స్వీకరించారు. కార్మికుల, ఉద్యోగుల సమష్టి కృషితో ఈవిజయం లభించిందన్నారు.

## సోమవరం గ్రామ మరిడీ మాంబను దర్శించుకున్న
# జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ



**అనకాపల్లి రూరల్, ,అక్టోబర్ 17,(మనసులో మాట) :**
కశింకోట మండలం సోమవరం గ్రామంలో వెలసిన మరిడిమాంబ పండుగ గురువారం టిడిపి కశింకోట మండలపార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారినీ జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) దర్శించుకున్నారు. వారిని శ్రీనివాసరావు సాదరంగా ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూఅమ్మవారిఅమ్మవారి దయ ఉంటే అన్ని ఉన్నట్లేననీ అమ్మవారు అందరిని చల్లగా చూడాలని అన్నారు. అనంతర గొంతిన శ్రీనివాసరావు రాంకీ నీ సత్కరించి జ్ఞాపిక అందచేసారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతియేటా దేవతలకు మొక్కులు చెల్లించుకోవడం, గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయంగా వస్తుందన్నారు. చిన్నా పెద్ద అందరూ సంతోషంగా ఉండేలా దీవించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉగ్గిన రమణ మూర్తి, ఉల్లింగల రమేష్, కర్రి సత్యనారాయణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం అన్నిటికంటే ముఖ్యం!!

**వైద్య శిబిరంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్. హర్ష లత**



విశాఖ **,అక్టోబర్ 17,(మనసులో మాట) :** ఆరోగ్యం తరువాతే మరేదైనా అని ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్. హర్ష లత పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ 5.0 స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా శుక్రవారం ఆకాశవాణి ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఆకాశవాణిలో పనిచేస్తున్న రెగ్యులర్ , తాత్కాలిక, కేసువల్ సిబ్బందికి అనేక వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. కేర్ హాస్పిటల్ సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో హర్షలత మాట్లాడుతూ డబ్బు, పేరుకంటే ముఖ్యం ఆరోగ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా సమయాని ఆరోగ్యం కోసం వెచ్చించాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది పరీక్షలు జరిపి ఆరోగ్య సలహాలు , సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్. హర్ష లత, డైరెక్టర్ ఇంజనీరింగ్ జె. కృష్ణారావు, కార్యక్రమ విభాగాధిపతి కె. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలు, అనకట్టల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాక్చర్ డవలెప్మంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ**

**అనకాపల్లి ,అక్టోబర్ 17,(మనసులో మాట) :**
అనకాపల్లి నియోజకవర్గంలో పంట కాలువులు, ఆనకట్టల మరమ్మాత్తులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాక్చర్ డవలెప్మంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారంటీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిస్కరించేందుకే గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు, టీడీపీ శ్రేణుల సమస్యలు విని ఫోన్లో సంబంధిత అధికారులకు పిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తామన్నారు.అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, టీడీపీ శ్రేణుల నుండి వినతులను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,



టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, అనకాపల్లి మండల టీడీపీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబీ) లతో కలిసి వారు పాల్గొని టీడీపీ శ్రేణులు, ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా అనకాపల్లి మండలం, అక్కిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించుచున్నారని వారికి పిర్యాదు చేయగా ఆయన ఎమ్మర్వో తో మాట్లాడి వెంటనే సర్వే చేసి పాఠశాల స్థలాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ఎఎస్ పేట పంచాయతీలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ, కొంతమంది కి స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా అనకాపల్లి, కశింకోట మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలపై మరియు వీధి లైట్లు వెయ్యాలని గ్రామ టీడీపీ నాయకులు వారి దృష్టికి తీసుకువచ్చారు.టీడీపీ శ్రేణులు 2014-2019 మధ్య చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు.పెండింగ్ బిల్లుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అని అన్నారు. అంతేకాకుండా ఎపిటిఐడిసిఓ గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామని అన్నారు.అంతేకాకుండా విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం చేయాలనీ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. 2014-19 తెలుగుదేశం ప్రభుత్వం లో మంజూరు అయి గత ప్రభుత్వం లో రద్దు చేయబడిన అర్హులైన వారి పించన్ లను మళ్ళీ పునరుద్దీస్తామని అన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగా మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దివ్యంగుల వారి సమస్యల కోసం వారికీ వినతి పత్రాన్ని అందజేయగా, సమస్యల పరిస్కారం కోసం హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామాలలో వీధి లైట్లు కోసం విజ్ఞప్తి చేయగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు


# వర్మను 'జీరో' చేసేశారా?



- ▶▶ టీడీపీ, జనసేన అధినేతలు వర్మ విషయంలో విసిగిపోయారా..
- ▶▶ జనసేన కోసం పిఠాపురంలో టీడీపీకి చెక్ పెడుతున్నారా..
- ▶▶ రాజకీయ వ్యూహాలకు పదునుపెడుతున్న జనసేన పార్టీ
- ▶▶ జనసేన దృష్టిలో వైసీపీ కన్నా ప్రమాదకరమా టీడీపీ..

(తూర్పు గోదావరి జిల్లా బ్యూరో..)

'ఏరు దాటే వరకూ ఓడ మల్లన్న..ఏరు దాటాక బోడి మల్లన్న' సామెత అచ్చంగా పిఠాపురం రాజకీయాల విషయంలో సరిపోతుంది. ఎన్నికల ముందు అంతలేదు ఇంత లేదని..మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను భుజాల మీద మోసిన జనసేన పార్టీ.. విజయం సాధించగానే..ఈ ఘన విజయం తమదే..మరెవ్వరిదీ కాదని ప్రగల్భాలు పలకడం పిఠాపురం నియోజకవర్గంలోని మెజారిటీ ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. పవన్ గెలవడానికి పవనే కారణం..మరెవరూ కాదు..ఆక్ పాక్ కరివేపాక్ అంటూ తీసిపారేశారు. ఎన్నికల ముందు వర్మ హీరో..ఆ తరువాత జీరో..వరెవ్వా..అనుకోకుండా ఉండలేరు. ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఏ మేరకు పాత్ర పోషించారనేది ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. ప్రజలందరికీ తెలుసు. పిఠాపురంలో జనసేన పార్టీ విజయానికి వర్మ కృషి మరచిపోలేనని..ఆయనను జనసేన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని ఆ పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్మ చేతిలో చేయివేసి..కృతజ్ఞతా పూర్వకంగా మాటిచ్చారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే వర్మ పిఠాపురంలో జనసేన పవన్ విజయానికి అహరహం కృషి చేశారు. అధికారంలోకి వచ్చాక తొలి ఎమ్మెల్సీ పదవి వర్మకే అని పిఠాపురం టీడీపీ శ్రేణుల సమక్షంలో చంద్రబాబు మాటిచ్చారు. అధికారంలోకి వచ్చాక..పార్టీ అధిష్టానం నుంచి ఎప్పుడెప్పుడు కబురు వస్తుందా అని చకోర పక్షిలా నిరీక్షించిన వర్మకు..పిలుపు రాలేదు. పదవీ రాలేదు. పైపెచ్చు..ఈసడింపులు, వార్నింగ్ లు మొదలయ్యాయి. దీనికి ఒక విధంగా వర్మే కారణమని టీడీపీ నేతలు అంటున్నారు.

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడలేవనే సామెత పిఠాపురం రాజకీయాలలో చాలా క్లియర్ గా కనిపించింది. ఎమ్మెల్యే పవన్. మాజీ ఎమ్మెల్యే వర్మ. ఇద్దరికిద్దరూ తమ ఉనికి కోసం, పట్టు కోసం చాపకింద నీరులా ప్రయత్నిస్తూనే ఉన్నారు. వర్మ వ్యూహాలకు బ్రేక్ వేయాలంటే మరొక నాయకుడు అవసరం. దానిని మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుతో భర్తీ చేశారు. ఎందుకంటే వర్మకు, పెండెంకు మధ్య రాజకీయ వైరం ఉంది. వీరిద్దరి మధ్య ఉన్న విభేదాలతో 'తన వ్యూహాలకు' పవన్ పదును పెట్టారు. వైసీపీ నేత పెండెం దొరబాబును జనసేనలో చేర్చుకోవడం వర్మకు సుతారమూ ఇష్టం లేదు. వర్మకు ఇబ్బంది కలిగించడమే పవన్ రాజకీయ వ్యూహం. వర్మ కూడా పవన్ కు సన్నిహితంగా ఉంటూనే తన పావులు కదపడం ప్రారంభించారు. దీంతో అనేక సందర్భాలలో టీడీపీ–జనసేన మిత్రుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకునేది. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల అధినేతలూ చంద్రబాబు, పవన్ రామ లక్ష్మణుల మాదిరిగా ఉంటే..పిఠాపురంలో మాత్రం వర్మ, పవన్ బద్ధ శత్రువులయ్యేలా పరిస్థితులు తయారు చేశాయి. పిఠాపురంలో ఏ కార్యక్రమం జరిగినా అధికార పార్టీకి ప్రతిపక్షం అడ్డంకులు సృష్టిస్తుంది. కానీ పిఠాపురంలో మాత్రం స్వపక్షంలో విపక్షంగా తయారైన టీడీపీ శ్రేణుల ఆందోళన అంతా ఇంతా కాదు. ఘర్షణ ఎక్కడ ఎలా జరిగినా దానికి కీలక సూత్రధారి వర్మ అన్న ప్రచారం జరిగేది. దీనికి కూడా తెర వెనుక జనసేన, వైసీపీ నేతల ప్రోత్సాహంతోనే అన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. జనసేనలో చేరిన వైసీపీ శ్రేణులు వ్యూహాత్మకంగా వర్మను నవ్వులపాల్జేసేందుకు, కవ్వించేందుకు తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించారని స్థానికులు బాహాటంగానే చెబుతున్నారు. అంటే..వర్మను రాజకీయంగా అణగతొక్కడమే పిఠాపురం 'కొత్త' జనసేన పార్టీ శ్రేణుల లక్ష్యం. అయితే రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవాలనేది వర్మ వ్యూహం. వర్మకు పదవి ఇస్తే..తనకు ఏకు మేకవుతాడనేది పవన్ ఆలోచన. నిజానికి పవన్ ఆలోచన కూడా కాదు. ఆయనకు చెప్పుడు మాటలు చెప్పే ఒక వర్గమే నూరి పోశారని అంటున్నారు.

జరుగుతున్న పరిణామాలకు తగ్గట్టు, టీడీపీ సిద్ధాంతాలకు కట్టుబడి వర్మ అడుగులు వేస్తే..భవిష్యత్తు మరోలా ఉండేది. అలా కాకుండా ఆయన ఆవేశపడుతూ..అనుచరులను ఆవేశపడేలా చేయడం వల్లే టీడీపీ, జనసేన పార్టీల అధినేతలకు ఇబ్బందిగా మారిందంటున్నారు. టీడీపీకి, చంద్రబాబుకు వీరాభిమానిని అంటూనే పార్టీ నియమాలను ఉల్లంఘించడం వల్లనే వర్మ నేడు జీరో అని మంత్రి నారాయణ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. మంత్రి నారాయణ నోటమ్మట వచ్చిన అభిప్రాయం ఆయనది కూడా కాదు. చంద్రబాబు చెప్పించిందేనని విశ్లేషకుల అభిప్రాయం. ఈ నిర్ణయం ఒకటీ రెండు రోజులలో తీసుకున్నదేమీ కాదు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుండి..ఈ పదిహేను పదహారు నెలల్లో జరిగిన సంఘటనల ఆధారంగా జనసేన, టీడీపీ అధినేతల నిర్ణయమే బహుశా మంత్రి నారాయణ ద్వారా చెప్పించి ఉంటారని కొందరి అభిప్రాయం.

ప్రతి విషయాన్ని, కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా వర్మ, ఆయన అనుచరులు తీసుకోవడం వల్లే టీడీపీ అధిష్టానానికి తలపోటుగా మారిందని అంటున్నారు. ఇందుకు కొన్ని సంఘటనలను పరిశీలిస్తే..

పిఠాపురం కోట గుమ్మం సెంటర్లో జై గణేష్ ఆలయంలో వినాయక చవితి మహోత్సవాల గోడ పత్రికను జనసేన పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఆ కార్యక్రమానికి వర్మ ఆహ్వానం అందలేదనే కారణంతో హాజరు కాలేదు. రెండు రోజుల తరువాత బీజేపీ నేతలతో కలిసి అదే పోస్టర్ ను వర్మ ఆవిష్కరించడం..టీడీపీ జనసేన నేతల మధ్య సయోధ్య లేదనే విషయం పిఠాపురం ప్రజలు కనిపెట్టేశారు. అలాగే పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో టీడీపీ శ్రేణుల రాద్ధాంతం అంతా ఇంతా కాదు. ఆ వివాద నేపథ్యంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సురేష్ ప్రమాణ స్వీకారం చేయకుండానే వర్మతో కలిసి వెళ్ళిపోయారు. ఈ సమయంలో వర్మ పెద్ద మనిషిగా వ్యవహరించి, టీడీపీ శ్రేణులను సముదాయిస్తే వర్మకు గౌరవం ఉండేది. పిఠాపురం ఏఎంసీ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలోనూ గందరగోళ మే. మంత్రి నాదెండ్ల మనోహర్ పదేపదే విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. పిఠాపురం పాదగయా క్షేత్రంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల టోకెన్ల పంపిణీలో వర్మను పెద్దగా పట్టించుకోలేదనే ప్రచారం జరిగింది. ఆ కార్యక్రమానికి వర్మతో సహా టీడీపీ నేతలు దూరంగా ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అధికారికంగా ఏ కార్యక్రమం చేపట్టినా టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య వివాదమే. ఇంకా చెప్పాలంటే.. ఎన్నికల ముందు కూటమి పొత్తు ఏర్పడ్డ తొలి నాళ్ళలోనే ప్రస్తుత కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ కు, వర్మకు సఖ్యత సమావేశంలోనే 'నువ్వెంత అంటే నువ్వెంత' అంటూ బాహాబాహీకి సిద్ధపడ్డారు. ఆ తరువాత నుండి తంగెళ్ళ, వర్మల మధ్య అనేక విభేదాలు వచ్చాయి. ఇలాంటి ఘటనలు అనేకం. మొన్నటికి మొన్న ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనుక వర్మ ఉన్నారంటూ కొంతమంది పవన్ కళ్యాణ్ చెవిలో వెయ్యడం..ఈ నేపథ్యంలోనే టీడీపీ వర్మపై సీరియస్ అయినట్లు ఒక ప్రచారం అయితే జరుగుతోంది. ఏది ఏమైనా.. ప్రస్తుతం జనసేన అధినేత చెప్పినట్లే సీఎం చంద్రబాబు నడుచుకుంటున్నారు. పవన్ కు ఇబ్బంది కలిగే దేనినైనా చంద్రబాబు సహించరనే విషయం అనేక సందర్భాలలో మనకు స్పష్టమైంది. సో..వర్మ విషయంలో చంద్రబాబు నిర్ణయం కూడా అటువంటిదే అనుకోవాలి.



### రాజమండ్రికి జాతీయ స్థాయిలో
# గుర్తింపు

- ▶▶ మున్సిపల్ కార్పొరేషన్ కి స్వచ్ఛ సర్వేక్షణ్ లో అవార్డు
- ▶▶ జలశక్తి అవార్డుతోపాటు రూ. 2 కోట్లు బహుమతి
- ▶▶ మొత్తంగా రూ.278 కోట్ల అభివృద్ధి పనులు
- ▶▶ పారదర్శకంగా సీఎస్ఆర్ పనులు
- ▶▶ పేపర్ మిల్లు ఒప్పందంతో కార్మికులకు న్యాయం చేశాం
- ▶▶ జాప్యం లేకుండా ఎండోమెంట్ కమిటీల ఏర్పాటు
- ▶▶ సీఎం రిలీఫ్ ఫండ్ కింద 235 మందికి రూ.2,66,54,188లు
- ▶▶ క్రైమ్ రేటు తగ్గించగలిగాం .. రౌడీ షీట్లు ఓపెన్ చేయించాం
- ▶▶ యాచకుల విషయంలో కూడా సర్వే చేయించాం
- ▶▶ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సజావుగా జరుగుతున్నాయని, ముఖ్యంగా రాజమండ్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో 19వ స్థానం, రాష్ట్రంలో రెండవ స్థానం లభించిందని గుర్తు చేశారు. స్థానిక హోటల్ జగదీశ్వరిలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ జలశక్తి అవార్డుతో పాటు రూ.2 కోట్లు బహుమతి మున్సిపల్ కార్పొరేషన్ కి లభించిందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కల్సిగట్టుగా చేస్తున్న అభివృద్ధి, పడుతున్న శ్రమకు తగిన ఫలితం కన్పిస్తోందని అన్నారు. ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించి గడిచిన ఏడాది కాలంగా నగరంలో 158 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, అలాగే 2025–26లో 120 కోట్ల రూపాయల అంచనాతో పనులు చేపట్టాలని నిర్ణయించి, ఇందులో రూ.30 కోట్ల పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వాసు వివరించారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో 278 కోట్ల రూపాయల పనులు అవుతున్నాయని చెప్పారు. ఎన్ కాప్ కింద వైస్సార్ సీపీ హయాంలో నిర్లక్ష్యం కారణంగా కోటి రూపాయలు మాత్రమే రాగా, కూటమి వచ్చాక రూ.11కోట్లు మంజూరు చేయించగలిగామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. సీఎస్సార్ నిధుల పనులు పారదర్శకంగా చేస్తున్నామని, స్వయంగా తాను శ్రద్ధ తీసుకుని సీఎస్సార్ నిధులు అవకతవకలకు తావులేకుండా, వ్యక్తిగత ఎజెండా లేకుండా ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ.6.38 కోట్ల సీఎస్సార్ నిధులు వెచ్చిస్తున్నామన్నారు. పేపరు మిల్లు కార్మికులకు యాజమాన్యంతో 15 నెలల్లో అగ్రిమెంట్ చేయించి, కార్మికులకు న్యాయం చేశామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 235 మందికి రూ. 2,66,54,188లు ఇచ్చామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్కరికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నడూ లేని విధంగా ఎలాంటి జాప్యం లేకుండా 14 ఎండోమెంట్ కమిటీలకు గాను 8 పూర్తి చేశామని, త్వరలో మిగిలిన నాలుగు కమిటీలు వేస్తామని చెప్పారు. క్రైమ్ రేటు తగ్గించామని, గడిచిన ఐదేళ్లలో కేవలం 114 రౌడీషీట్లు ఓపెన్ చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో 96 రౌడీ షీట్స్ ఓపెన్ చేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అసాంఘిక శక్తులు ఉండే అవకాశం ఉందన్న ఉద్దేశ్యంతో యాచకుల సర్వే కూడా చేయించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజలందరికీ ఎమ్మెల్యే వాసు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, దొండపాటి సత్యం బాబు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రాధా, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ, తంగెళ్ళ బాబీ, కరగని వేణు, మహ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టుకి గుంత..
## ప్రయాణానికి చింత

**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 17.** పిఠాపురం పట్టణంలో ప్రధాన రహదారిపై ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్దగల కల్వర్టు ధ్వంసం అవ్వడంతో వాహనదారులు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు, ఉప్పాడ సామర్లకోట రహదారి పై పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎదురుగా సామర్లకోట వైపు రోడ్డు పై కల్వర్టు ధ్వంసం అయ్యి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ రోడ్లు భవనాల శాఖ అధికారులు మరమ్మత్తులు చేపట్టలేదని, అటుగా ప్రయాణించే ఆటోలు మోటార్ సైకిళ్ల ప్రయాణికులు తరచూ ఆ కల్వర్టు గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని,అధికారులు కల్వర్టుపై ఏర్పడిన గుంతను పూడ్చే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





### రాయవరంలో దీపావళి మందు సామాగ్రి కేంద్రంలో కమిషన్ అధికారులు
# అగ్నిప్రమాదంపై విచారణ



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 17 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో దీపావళి సామాగ్రి తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదం పై ప్రభుత్వం నియమించిన కమిషన్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో కమిషన్ అధికారులు ఎస్ సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ఆర్కే రవి కృష్ణ, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారు పాల్గొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు రాయవరం శివారు శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ (దీపావళి సామాగ్రి తయారీ కేంద్రం) లో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 మంది చనిపోయిన సంఘటనకు సంబంధించి విచారణ చేపట్టారు. కమిటీ సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు, రెవెన్యూ, ఫైర్ ఇతర అధికారుల నుంచి అన్ని వివరాలు సేకరించారు. అనంతరము ఫైర్ ఆక్సిడెంట్ సంఘటన జరిగినప్పుడు చనిపోయిన వారితో పాటు పనిచేస్తూ సంఘటన జరిగినప్పుడు పారిపోయి తప్పించుకున్న రాయవరం గ్రామానికి చెందిన కాంచిపట్టి హైమ మరియు రామచంద్రపురం గ్రామానికి చెందిన రెడ్డి విజయలక్ష్మి, అనువార్లను విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనతరం సంఘటన ప్రదేశానికి సమీపంలో ఉన్న శ్రీ భవాని గ్రాండ్ ఫైర్ వర్క్స్ వద్దకు వెళ్లి అక్కడ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు పరిశీలించడం జరిగినది. ఈ విచారణలో కమిషన్ అధికారులుతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా , ఆర్ ఎఫ్ ఓ ఈ. స్వామి రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, ఎస్డిపిఓ రామచంద్రపురం బి. రఘువీర్ లు పాల్గొన్నారు.

### రాజమహేంద్రవరం
# అభివృద్ధి పై అనేక సూచనలు
### మంత్రి దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** రాజమండ్రిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాద పూర్వకంగా రాజమండ్రి నూతన మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ అభివృద్ధి పై అనేక సూచనలు చేశారు. నగరానికి మరింత సమర్థవంతమైన, ప్రజా వ్యవహారానికి అనుగుణమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా కు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతలలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇతర మున్సిపల్, జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.





### తమ్మిలేరుపై హైలెవెల్ కాజ్వే కోసం
# సీఎంకు వినతి

**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 17 :** చింతలపూడి, చాట్రాయి మండలాల మధ్య తమ్మిలేరు నదిపై శివపురం–చిన్నంపేట గ్రామాల వద్ద హైలెవెల్ కాజ్వే నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని ఏలూరు జిల్లా రైతు అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు సీఎం చంద్రబాబు నాయుడు కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. హైలెవల్ బ్రిడ్జి, ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలతో సహా సీఎంను కోరినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

### గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్న
# సినీ నటుడు మురళీమోహన్

**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 17 :** ఏలూరు తూర్పు వీధి గంగానమ్మ అమ్మవారిని ప్రముఖ సినీ నటులు, నిర్మాత, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ శుక్రవారం అమ్మవారి జాతర ఏర్పాట్లపై ఆలయ కమిటీ నిర్వహిస్తూ మురళీమోహన్ చర్చించారు. 150 సంవత్సరాల గణ చరిత్ర కలిగిన ఏలూరు తూర్పు వీధిలోని గంగానమ్మ అమ్మవారిని దర్శి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిరవకులు వంటినేని భాను ప్రకాష్ మాట్లాడుతూ... గతం కన్నా మరింత వైభవముగా అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అమ్మ వాళ్ళ దర్శనాల కోసం విచ్చేసి లక్షలాదిమంది భక్తుల కోసం ఎటువంటి సౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆలయానికి విచ్చేసిన మురళీమోహన్ ను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభిమానాన్ని చాటుకున్నారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 17 :** ఏజెన్సీ మొఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు దివ్య మంగళ దర్శనం కోసం శుక్రవారం అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలందుకుంటున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విశాఖకు గుగూల్ రాక దేశ సాంకేతిక రంగంలో మైలు రాయి

- మంత్రి నారా లోకేష్ కృషి ఓ సంచలన చరిత్ర
- రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హర్షం



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** సాగర నగరం విశాఖ పట్నానికి గుగూల్ ఏఐ (కృత్రిమ మేథ) డేటా సెంటర్ రావడం ప్రపంచంలోనే ఓ గొప్ప విషయమని, దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానానికి, ఉపాధి అవకాశాలకు ఒక మైలు రాయి అని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. లక్షా 33 వేల కోట్ల పెట్టుబడులతో గుగూల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకు రావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయులు అన్నారు. నారా లోకేష్ కృషికి ఇదొక ఒక విజయమని, సంచలన చరిత్ర అని అభినందించారు. నారా లోకేష్ 12 నెలల పాటు శ్రమించి, జాతీయ మార్గ దర్శకాలను సామరస్యంతో మార్పు చేయించి, ప్రపంచంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గూగుల్ డేటా సెంటర్ ను తీసుకు రావడం గొప్ప విషయం అన్నారు. హైదరాబాద్ కు మైక్రో సాఫ్ట్ రావడానికి నాడు చంద్రబాబు కృషి చేయగా, హైదరాబాద్ ప్రపంచ ప్రఖ్యాత నగరంగా పేరు పొందిందని గుర్తు చేశారు. అదే విధంగా లోకేష్ దార్శనిక దృష్టితో ఈ డేటా సెంటర్ రాకకు కృషి చేశారని వివరించారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్ద ఏఐ హబ్ ను గుగూల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ప్రారంభించడానికి ఒప్పందం చేసుకోవడం చరిత్రలో మైలు రాయి అని కుడిపూడి సత్తిబాబు అభిప్రాయపడ్డారు.

## యల్లమిల్లి హై స్కూల్ గ్రౌండ్ సొంత నిధులతో అభివృద్ధి

- సుంకవిల్లి సత్యనారాయణ



**గండేపల్లి (మనసులోమాట) అక్టోబరు 17 :** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో హై స్కూల్ ప్లేగ్రౌండ్ పిల్లలు ఆడుకోవడానికి అనువుగా లేకపోవడంతో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) సొంత నిధులు 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆట స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆటలాడుకుంటూ శరీరాన్ని దృఢంగా చేసుకుని వారి ఆరోగ్యం కాపాడు కోవడమే కాకుండా స్పోర్ట్స్ లో ఈ మండలం లో విజయా లు సాధిస్తూ ఈ గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఈ కార్యక్రమం చేపట్టానని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకి మెగా ఉచిత వైద్య శిబిరం

-ఎన్టీఆర్ ట్రస్టు, గోరంట్ల శాంతా రావు (జీఎస్ఆర్) ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో..







**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17 :** ఎన్టీఆర్ ట్రస్టు, గోరంట్ల శాంతా రావు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాజమండ్రి రూరల్ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. టీడీపీ యువ నేత డాక్టర్ రవి రామ్ కిరణ్ సారథ్యంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన రాజవోలు ఏఎంజీ స్కూల్ లో రాజమండ్రి రూరల్ మండలానికి సంబంధించిన పారిశుధ్య కార్మికుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణను బట్టి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రామ్ కిరణ్ గోరంట్ల మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యం చాలా ముఖ్యం అన్నారు. ప్రతి గ్రామం పరిశుభ్రతగా ఉంటోంది అంటే దానికి ముఖ్య కారణం పారిశుధ్య కార్మికులే అని గుర్తు చేశారు. అనునిత్యం రోడ్లు, డ్రెయినేజి వ్యవస్థ ని శుభ్రపరిచి అనేక చర్మ సంబంది, తో, శారీరక సమస్యలు వస్తాయని అలాంటి వాటిని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. అందుకే వారి కోసం ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో నరాలు, కీళ్ళ నొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులు, కంటి వ్యాధులు, దంత సమస్యలు, షుగర్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు మొదలుగు వాటికీ చికిత్సలు అందించారు. అంతే కాకుండా జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో అధునతన రెండు మెడికల్ వాహనాలు సమాకూర్చి దాని ద్వారా ఎక్స్ రే, ఈసీజీ, 2 డీ ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్ లాంటివి అవసరమైన రోగులకు పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, పిన్నంరెడ్డి ఈశ్వరుడు, నిమ్మలపూడి రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, బొప్పన నాగేశ్వరరావు, భీమరశెట్టి రమేష్, పిల్ల తనూజ, వల్లూరి చెంచు రాజు, వల్లూరి శ్రీరామ్ చౌదరి, వాకలపూడి ఆదినారాయణ, చాపల వెంకట్రావు, అంగర రాజు, గాలి వెంకటేశ్వరరావు, సువర్ణ కుమారి, అధికారులు ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఏఎంజీ రూరల్ మండల సీఏఓ పాల్, రూరల్ మండల పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెల్యులార్ విప్లవంపై పట్టు సాధించాలి

-వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** నేటి ఆధునిక యుగంలో 1జీ నుండి 5జీ వరకు సెల్యులార్ సాంకేతికత విప్లవాత్మకంగా పరిణామం చెందిందని, విద్యార్థులు దానిపై పట్టు సాధించి సమాజ హితంగా ఉపయోగించుకోవాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో శుక్రవారం ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెల్యులార్ పరిణామం..1జీ నుండి 5జీకి ప్రయాణం అలాగే 6జీ వైపు మార్గదర్శకత్వం అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై మన సమాజాన్ని, మన ఆర్థిక వ్యవస్థను, మన జీవన విధానాన్ని ప్రాథమికంగా మార్చిన శక్తి - సెల్యులార్ టెక్నాలజీ పరిణామం గురించి చర్చించడానికి చక్కని వర్క్ షాప్ ను ఏర్పాటు చేసిన ఈసీఈ విభాగాన్ని అభినందించారు. ఈ ప్రయాణం కేవలం అప్‌గ్రేడ్‌ల యొక్క సాంకేతిక చెక్‌లిస్ట్ కాదని, ఇది మానవ చాతుర్యం, అనుసంధానించబడిన భవిష్యత్తు కోసం మన అవిశ్రాంత అన్వేషణ యొక్క లోతైన కథనమన్నారు. పరిణామాత్మక ప్రయాణం 1980లో మొబైల్ టెలిఫోనీ జననం, పూర్తిగా అనలాగ్ నెట్‌వర్క్‌లు, వాయిస్ కాల్స్ మాత్రమే సాంకేతికత ప్రారంభం అయిందని గుర్తు చేశారు. 1990లో 2జీ తో అనలాగ్ నుండి డిజిటల్‌కు భారీ మార్పు జరిగిందన్నారు. 2000లో 3జీ తో మొబైల్ ఇంటర్నెట్ యుగానికి నాంది పలికిందన్నారు. మొబైల్ టీవీ, వీడియో కాల్స్, జీపీఎస్ నావిగేషన్ వంటివి అందుబాటులోకి వచ్చాయన్నారు. 2010లో 4జీతో బ్రాడ్ బ్యాండ్ విప్లవం? ప్రారంభం అయిందన్నారు. ప్రస్తుతం 5జీ కేవలం పెరుగుతున్న వేగాన్ని పెంచడం కాదని, ఇది ప్రతి పరిశ్రమను మార్చే ఒక పునాదికి సాంకేతికత అని తెలియజేశారు. మెరుగైన మొబైల్ బ్రాడ్ బ్యాండ్, అల్ట్రా-విశ్వసనీయ తక్కువ-లేటెన్సీ కమ్యూనికేషన్, భారీ మెషిన్-టైప్ కమ్యూనికేషన్, స్మార్ట్ సిటీలు, వ్యవసాయం, పారిశ్రామిక ఆటోమేషన్ కోసం బిలియన్ల ఐఓటీ పరికరాలను కనెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుకు మార్గదర్శకత్వం 6జీ హారిజన్? అని, 6జీ అనేది 5జీ పునాదిపై నిర్మించిన కొత్త ఆవిష్కరణ తరంగమని తెలియజేశారు. రీసోర్స్ పర్సన్ గా హాజరైన ఐఐటీ-తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డాక్టర్ సర్వేంద్రనాథ్ రిమలపూడి సెల్యులార్ పరిణామం..1జీ నుండి 5జీకి ప్రయాణం, 6జీ వైపు మార్గదర్శకత్వంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, కన్వీనర్ పీ వెంకట రత్నం, సహ-కన్వీనర్లు బీ సుధాకిరణ్ ఏ విజయ దుర్గ, బీ కృష్ణ, ఎన్ సంతోషి పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ చూపాలి


శ్రీ సాయి మాధవి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**అనపర్తి, (మనసులో మాట) అక్టోబర్ 17 :** యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ చూపాలని, ముఖ్యంగా వృత్తి విద్యా నైపుణ్యాలు పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా జీవిత లక్ష్యాలను చేరుకోవచ్చని, విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళికబద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని, ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి అన్నారు. ఫ్రెషర్స్ డే కార్యక్రమాలు గురువారం స్థానిక శ్రీ సాయి మాధవి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, మానవ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని , దానిని చెడు మార్గాల వైపు మళ్లించకుండా విద్య, క్రీడలు వంటి ఆసక్తి కలిగిన రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళలు పాత్ర అతి ముఖ్యమని, ఈ క్రమంలో విద్యార్థినిలు సైతం చదువు మీద దృష్టి సారించి వారి కలలు సాకారం చేసుకోవాలని సూచించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న అధ్యాపకులను విద్యార్థులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి నారాయణ రెడ్డి, సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, మల్లంపూడి ప్రిన్సిపాల్ ఎన్. నవీన్,ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా

కలిసిన ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్



**అనపర్తి (మనసులో మాట) అక్టోబరు 17 :** ఈస్టర్న్ జోన్ ప్రాజెక్టుగాఈస్టర్న్ జోన్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం వారు తాపేశ్వరం, పసలపూడి లాకులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు పడాల వెంకట సుబ్బారెడ్డి, రామచంద్రాపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, ఏడిద నీటి సంఘం అధ్యక్షులు కొలుపోటి సత్యనారాయణ మూర్తి (అబ్బు), కాజులూరు డిసి చైతన్య, కొమరిపాలెం డిసి కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, ఆయా డిసి లు, డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు, అధికారులు ఇరిగేషన్ ఇ.ఇ రామకృష్ణ, డి.ఇ రమేష్ బాబు, ఎ.ఇ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత రోల్ మోడల్ గా నిలవాలి



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 17..** తణుకు పట్టణం లోనీ ఎస్ కెఎస్ డి మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్ వారి ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ పాల్గొని పలు విషయాలు మాట్లాడారు. యువతలో స్వచ్ఛంద సేవా భావాన్ని పెంపొందించి, అభివృద్ధి, సాధికారత సాధించేలా ఈ విభాగం వినూత్న కార్యక్రమాలు, పథకాలను నిర్వహించడం విశేషం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా యువత తమలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని, రాష్ట్రానికి, దేశానికి రోల్ మోడల్ గా నిలవాలని తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## తణుకు ప్రభుత్వాసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 21 నుంచి సమ్మె

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు



**తణుకు (మనసులో మాట) అక్టోబరు17..** గవర్నమెంట్ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల 3 నెలల వేతన బకాయిలు,41 నెలల పిఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి 150 పడకల స్థాయికనుగుణంగా కనీసం ఏభై మందికి తగ్గకుండా పారిశుధ్య కార్మికులను నియమించి కార్మికుల పనిభారం తొలగించాలని కోరుతూ ఈనెల 21 తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నట్టు ఏపీ మెడికల్ కాంటాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు..ఎ.పి.మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.సాయికిరణ్ కు ఆర్ ఎం ఒ డాక్టర్ తాతారావు లకు సమ్మె నోటీసు సమర్పించారు.ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ హాస్పిటల్ పారిశుధ్య కార్మికలకు ఇస్తున్న అతి తక్కువ వేతనాలే నెలా నెలా సక్రమంగా ఇవ్వక పోవడంతో పస్తులతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. పిఎఫ్ సొమ్ము సైతం కార్మికుల పిఎఫ్ ఖాతాలకు జమ చేయడం లేదన్నారు.150 పడకల స్థాయి కనుగుణంగా పారిశుధ్య కార్మికులు లేక తీవ్ర పనిభారంతో కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. తక్షణమే హాస్పిటల్ పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించి వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని భీమారావు డిమాండ్ చేశారు.

మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మాని పుష్పలత,భారతి, సీహెచ్ మంగమ్మ, పి.విజయలక్ష్మి,మెండి శ్రీను,వెంకటలక్ష్మి,ప్రసన్న,ఎం.బేబి, ఇ.హైమావతి,డి. శ్రీనువాసు,చింతాలు,డి. దంమూరు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సౌకర్యాలతోనే గ్రామాల అభివృద్ధి



**కాజులూరు మనసులో మాట అక్టోబర్ 17 :** గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి అన్నారు . శుక్రవారం కుయ్యేరు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఆరు లక్షల రూపాయలతో 120 మీటర్ల సిమెంటు డ్రైన్ ను నిర్మించేందుకు సర్పంచ్ కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని గ్రామస్తులు గ్రామానికి కావలసిన అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా శివాలయం పరిధిలోను ఎస్సీ పేటలోను డ్రైన్ నిర్మించేందుకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సౌకర్యాలను గ్రామస్తులు సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చీకట్ల సత్యనారాయణ కూటమి నాయకులు నంది కోళ్ల రామం, చోడిశెట్టి కాశి , చోడిశెట్టి వీరభద్రరావు, స్వామి నాయుడు, పంచాయతీ కార్యదర్శి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. ఫోటో నెంబర్ కే జె ఎల్ 1 ఫోటో రైట్ అప్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కృష్ణమూర్తి.

## నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష కి గడువు పొడగింపు

**ముమ్మిడివరం(మనసులో మాట), అక్టోబరు 17:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ - 2025అర్హత పరీక్ష రాయడానికి ప్రభుత్వ జెడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలల 8 వతరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖధికారి సలీం భాషా ఓ ప్రకటన లో తెలిపారు. 7వతరగతి లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం, వార్షిక ఆదాయం రు 3.50 లక్షలు లోపు ఉండాలని సూచించారు. దరఖాస్తు కి ఆఖరి తేది ఈ నెల 25 వరకూ ఉందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 3,074 మంది దరఖాస్తు చేసుకున్నారని సలీమ్ భాషా తెలిపారు

## నేడు బాల్య వివాహాలు బాలల హక్కులపై అవగాహన సదస్సు

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 17:** బాల్య వివాహాలు , బాలల హక్కులపై ఈ నెల 18 వ తేదీన అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తాళ్లరేవు సిడిపిఓ యాండ్రిక శ్రీదేవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కాజులూరులో సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచ బాలిక దినోత్సవంను పురస్కరించుకుని కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ఉదయం 10 గంటలకు బాల్య వివాహాలు, బాలల హక్కులు, కిశోర వికాసం , గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహిస్థామని తెలిపారు. ప్రపంచ బాలిక దినోత్సవాన్ని పురష్కరించుకుని పాఠశాలలో వ్యాసరచన పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించామని విజేతలకు ప్రభుత్వం ద్వారా నిఘంటువులు , విద్యాసామగ్రి అందజేయనున్నట్లు శ్రీదేవి తెలిపారు

# న్యాయం వధ ధర్మం చెర లంచమే సదా



**కడప అక్టోబర్ 17 (మనసులో మాట)** : ఓ పోలీసు అధికారి తన విధులను విస్మరించారు. లంచాల మత్తులో నిండుగా మునిగారు. తన మాటే శాసనమంటూ 'మధు'పుటేనుగులా హూంకరించారు. సాక్షులు చెబుతున్నా చెవికెక్కించుకోలేదు. పోస్టుమార్టం నివేదికలు ఘోషిస్తున్నా పట్టించుకోలేదు. నిందితులతో అంటకాగి హత్య కేసులో అసలు దర్యాప్తే అక్కర్లేదంటూ ఏకపక్షంగా వ్యవహరించారు. న్యాయానికి కనీస రక్షణ లేకుండా చేశారు. తాను ధరించిన యూనిఫాం పరువును గంగలో కలిపేశారు. ఇదీ విషయం పెండ్లిమర్రి మండలం ఎం.చౌటుపల్లెకు చెందిన సుబ్బయ్య(46) తెదేపా కార్యకర్త. అదే గ్రామానికి చెందిన బాల అంకిరెడ్డి, గంగిరెడ్డి వైకాపా వర్గీయులు. సుబ్బయ్యతో వీరిద్దరికీ వ్యక్తిగత వివాదాలున్నాయి. ఈ ఏడాది మార్చి 29వ తేదీ రాత్రి బాల అంకిరెడ్డి వేరుసెనగకాయల కళ్లం వద్ద మద్యం తాగుతున్నాడు. అటుగా వెళ్లిన సుబ్బయ్య తనకూ ఇవ్వాలని కోరాడు. అతన్ని హతమార్చేందుకు ఇదే సమయమని భావించాడు. సుబ్బయ్యను అక్కడే కూర్చోబెట్టి మద్యం సీసా తెస్తానంటూ వెళ్లాడు. గంగిరెడ్డిని కలిసి మద్యం కొనుగోలు చేసి సైనైడ్ కలిపి తెచ్చి ఇచ్చారు. తాగిన కొద్దిసేపటికే సుబ్బయ్య ప్రాణాలు కోల్పోయాడు.కాలు కదపకుండానే మూసేశారు తన భర్త మరణంపై అనుమానం ఉందంటూ సుబ్బయ్య భార్య లలిత పెండ్లిమర్రి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆరు నెలల వరకు పట్టించుకోలేదు. చివరికి ఏ చర్యా అవసరం లేదంటూ విచారణాధికారిగా ఉన్న ఎస్సై మధుసూదనరెడ్డి కేసును మూసేశారు. సదరు ఎస్సై కనీసం ఘటన ప్రాంతాన్ని పరిశీలించలేదు. వేలిముద్రలు, హత్యకు వినియోగించిన మద్యం సీసాను సేకరించలేదు. పోస్టుమార్టం నివేదికలో విష ప్రయోగం అని ప్రస్తావించినా పట్టించుకోలేదు. సైనైడ్ కలిపిన విషయాన్ని చూసిన మహిళ సాక్ష్యాన్ని కూడా ఖాతరు చేయలేదు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినప్పటికీ అందుకు గల కారణాలను ఎఫ్ఐఆర్‌లో రాయలేదు. ప్రణాళికాబద్ధంగా హత్య కేసును నీరుగార్చి మూసేశారు.బండారం బయట పెట్టిన మాటలు రెండు వర్గాలకు చెందిన మహిళల మధ్య ఇటీవల వివాదం తలెత్తింది. ఈ క్రమంలో తాము పోలీసులకు లంచం ఇచ్చి సుబ్బయ్య హత్య కేసును మాఫీ చేసుకున్నామని చెప్పడంతో బండారం బయటపడింది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి వ్యవహారాన్ని, బాధ్యతారాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చాయి. బాధితుల స్పందనతో కేసు పునః విచారణను మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ బాలస్వామిరెడ్డికి ఉన్నతాధికారులు అప్పగించారు. ఆయన రెండు రోజుల్లోనే అసలు విషయం తేల్చారు. కుట్రను బయట పెట్టారు. కేసును ఛేదించడంలో ఎస్సై వైఫల్యం ఉన్నట్లు నిగ్గు తేల్చారు. దీంతో నిందితులు బాల అంకిరెడ్డి, గంగిరెడ్డి కటకటాల పాలయ్యారు.

# పాకిస్తాన్-ఐ ఎస్ ఐ ఆధారిత జైష్-ఎ-మొహమ్మద్ (జే ఈ ఎం) కు చెందిన పలువురు

**వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉన్న ఉత్తర్ ప్రదేశ్ నివాసి సాజాద్ హుస్సైన్ మహారాష్ట్ర నివాసి తౌఫీక్‌అల్ శ్రీకం అరెస్టు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట):** ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుండి రాబడిన సమాచారం ఆధారంగా పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ తో సంబంధమున్న ఉత్తర్ ప్రదేశ్ నివాసి సాజాద్ హుస్సైన్ , మహారాష్ట్ర నివాసి తౌఫీక్ ఆలం షేక్ లను ధర్మవరము పోలీసులు ఈనెల 16వ తేదీన చేసినట్లు శ్రీ సత్య సాయి జిల్లా యస్.పి. సతీష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారము జిల్లా పోలీసు కార్యలయం లోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఈ కేసు వివరాలను మీడియా కు వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కోత్వాల్ నూర్ మొహమ్మద్ ధర్మవరం నివసిస్తూ పాకిస్తాన్–ఐ ఎస్ ఐ ఆధారిత జైష్–ఎ–మొహమ్మద్ (జేఈఎం) కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉండేవాడు అని తెలిపారు. భారతీయ భూభాగం లో రాడికల్/జిహాది కార్యకలాపాలలో పనిచేసినాడు అని తెలిపారు. పాకిస్తాన్‌లోని జిహాది కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండి భారతదేశం వ్యతిరేక చర్యలు చేపట్టే యత్నాలు చేయడం జరిగిందన్నారు.మరింత దర్యాప్తులో, ఇంటెలిజెన్స్ సమాచారంపై ఆధారపడి, మరొక ఇద్దరు జిహాది సభ్యులను గుర్తించడం జరిగిందన్నారు. ఉత్తర్ ప్రదేశ్ నుండి సాజాద్ హుస్సైన్, మహారాష్ట్ర నుండి తౌఫీక్ అలామ్ షేక్ లను ఈ నెల 13వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ బృందాలు, ఉత్తర్ ప్రదేశ్ పోలీస్‌ల సహకారంతో అమ్రోహా లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సాజాద్ హుస్సైన్ (ఏ2) ను అరెస్టు చేయడం జరిగిందన్నారు., అతను జమా మదరాసలో అలిం కోర్సు చేస్తున్నారు అని,అతని వద్ద నుండి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ , జిహాది మెటీరియల్ స్వాధీనము చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండాతనిఖీలో భాగంగా జంపర్వా లోని సజాద్ హుస్సైన్ నివాసం ఉంటున్న ఇంటి నుండి ఒక సింగిల్ బారెల్ రైఫిల్ కూడా స్వాధీనం చేసుకోవడమైనది అని తెలిపారు. ఇది అతని బంధువుది అని, సదరు ఆయుధంను జిహాదీ కార్యా క్రమాలను ఉపయోగించేవారని వారు తెలిపారు. ఈనెల 13వ తేదీన ఏపీ పోలీస్, మహారాష్ట్ర ఏ టి ఎస్ బృందాలు రైడ్‌లు నిర్వహించి, తౌఫీక్ ఆలమ్ షేక్ (ఏ3) ను నాసిక్, మలేగావుల్లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు సమయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, జిహాది మెటీరియల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ఉన్న జైష్–ఎ ఆధారిత వాట్సాప్ గ్రూప్‌లు, చానల్స్‌లలో క్రియాశీలక సభ్యులుగా ఉన్నారని తెలిపారు. వీరు జేఈఎం ఆపరేటర్లతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, యువతను జిహాది కోసం రాడికలైజ్ చేస్తూ, వారు పాకిస్తాన్‌లో మిలటరీ శిక్షణ తీసుకొని భారతదేశం పై యుద్ధం చేయాలని యోజన చేయడం జరిగిందన్నారు. ఇద్దరు ముద్దాయి లను అరెస్టు చేసి, స్థానిక న్యాయస్థానాల్లో హాజరు పరచిన అనంతరము ట్రాన్సిట్ వారంట్లపై వారిని ధర్మవరంకు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో సంబంధిత న్యాయస్థానాల్లో జడీషియల్ రిమాండ్ కోసం కు పంపడం జరుగుతుందన్నారు.భారత దేశం లో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (బి ఎఫ్ ఐ) ఇంకా వీటి యొక్క ప్రతినిధులు ఇంకా ఇతర నిషేదిత సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, సామాజిక సేవ పేరుతో ఉగ్రవాద (జిహాది) కార్యాకలాపాలను సాగిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ముస్లిం యువతను ఉగ్రవాదులుగా తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు. ఎవరైనా ఈ రకమైన నిషేదిత సోషల్ మీడియా గ్రూప్‌లతో, పాకిస్తాన్ ఐ ఎస్ ఐ హ్యాండ్లర్స్ జిహాదీ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నట్లైతే, వారిని దేశ వ్యతిరేక/ఉగ్రవాద కార్యకలాపంగా భావించి యూఏపి చట్టం , ఇతర సంబంధిత చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీస్ విభాగం పాక్ ఆధారిత సోషల్ మీడియా గ్రూప్‌లపై గట్టి నిఘా ఉంచామని, ముఖ్యంగా ముస్లిం యువత ఈ రకమైన మత ఛాందసమైన విషయాల పై వచ్చే సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సామాజిక మాధ్యమాలలో ఏమైనా సందేహాస్పద కార్యకలాపాలు లేదా ఆన్‌లైన్ కంటెంట్ భారత దేశ వ్యతిరేక లేదా రాడికలైజ్ భావాలను ప్రోత్సహిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారమివ్వాలని తెలిపారు. అంతే గాక రాష్ట్రీయ భద్రత, ప్రజల భద్రత పరిరక్షణ మన అందరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. ఈ ముద్దాయి ల ద్వారా సింగిల్ బారెల్ రైఫిల్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సజ్జాద్ హుస్సైన్ (ఏ2) అమ్రోహా, జంపర్వా, సున్నారి, ఖేరి, ఉ. ప్ర.తౌఫీక్‌అల్ అలామ్ షేక్ (ఏ3) నాసిక్, మలేగావ్, మహారాష్ట్ర అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఈ కేసును ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలోని రెండు బృందాలను ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ముదిగుబ్బ సిఐ శివ రాముడు సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



పలమనేరు **అక్టోబర్ 17( మనసులో మాట ):** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... భారత ప్రభుత్వం జీఎస్టీ2.0 సంస్కరణలు తీసుకొచ్చిందని ఇది ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే పెద్ద మార్పు అని దీర్ఘ కాలిక రోగాలతో బాధపడే వారికి మందుల ధరలను తగ్గించే ఆరోగ్య సేవలు చౌకగా చేయటం ద్వారా ప్రతి కుటుంబంలోనూ కాస్త ఉపశయనం కలిగినట్లు తెలియజేశారు. అంతేకాకుండా 36 రకాల ప్రాణ రక్షణ మందులపై పూర్తిస్థాయిలో జీఎస్టీ తగ్గించిందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుతున్నటువంటి జీవన వ్యయాన్ని తగ్గించాలని ఉద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబులను అందులోని వస్తువులను తగ్గించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు కళాశాల సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, డాక్టర్ బెనర్జీర్ డాక్టర్ వాసు, డాక్టర్లు సుబ్బయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేష్ బాబు, జయశంకర్, రాజేష్, కిరణ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**జయప్రదం చేయాలని కమిటీ సభ్యుల ఆహ్వానం**



పలమనేరు **అక్టోబర్ 17( మనసులో మాట )** :ఈ నెల 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12గం.లకు పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పై సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యమున్న గంగమ్మ ఆలయం యొక్క కమిటీ ఏర్పాటు అధికారికంగా 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం ప్రసాదవితరణ చేపట్టనున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అయిన శ్రీధర్ మాట్లాడుతూ... తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది గంగమ్మ జాతరను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించామన్నారు. ఆ అమ్మవారి చల్లని చూపుతో నేడు విరివిగా వర్షాలు కురవడంతో పాటు చెరువులన్నీ కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ భక్తులు ప్రజల మనోభావాలకు అనుగుణంగా తమ కమిటీ పని చేస్తుందని కాబట్టి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బ్రహ్మయ్య, బిఆర్సి కుమార్, మదన్,మాబాషా, చిన్ని, లోకేష్ విజయ శేఖర్, మురళి, అదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, రాజేష్, ఆనందతీర్థ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించి నవంబర్ 7న జరిగే నేరవధిక సమ్మెను విరమింప చేయాలి

**పలమనేరు అక్టోబర్ 17( మనసులో మాట):**మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలమనేరు మహాత్మా గాంధీ పార్క్ లోని మహాత్మాగాంధీకి ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు

ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. ఎవరు చేయలేని పనిని చేస్తూ అతి తక్కువ జీతంతో పని చేసుకుంటున్నా పరిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వాళ్లనే కార్మికులు వేరే గత్యంతను లేక గద్యంతరం లేక గత్యంతరం లేక సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు సంబంధిత అధికారులు ఉద్యోగం చేసుకొని సమస్యను పరిష్కరించి నాయకులతో చర్చించి సమస్యను సామ్రాజ్యం కోరుతుందా సామ్రాస్య పూర్వకంగా చర్చించి ఏడవ తేదీ జరగనున్న సమ్మెను పూర్వంప చేసి ప్రజల



ఆరోగ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు తెలుగు పి. రఘు, బుర్ర మంజునాథ్ బాబు, వి. రమేష్ నాయకులు టి.శ్రీనివాసులు, జి.జాన్ ఆనంద, హెచ్. బాబు, సి.మురళి లక్ష్మమ్మ,అరుణ, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు



పలమనేరు అక్టోబర్ 17 ( మనసులో మాట): ఏపీ అన్ ఏడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్( ఏపీయూఎస్ఎంఏ) వారి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరు పురపాలక సంఘం కార్యాలయం నందు పారిశుధ్య కార్మికులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైన్ కోట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఏపీయూ ఎస్ఎంఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ... పలమనేరు పరిశుభ్రంగా ఉంచుటలో పారిశుధ్య కార్మికుల కృషి ఎనలేనిదని వారి కృషి వలనే పలమనేరు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ అవార్డు సాధించగలిగినదని తెలిపారు. రాబోవు వర్షాకాలంలో రైన్ కోట్స్ అందించడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు అసోసియేషన్ ల ద్వారా పారిశుధ్య కార్మికులకు ప్రోత్సాహకాలు అందించడం శుభ పరిణామము న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఆర్వో అనిల్ కుమార్, ఏపీ యు ఎస్ ఎం.ఏ ప్రెసిడెంట్ శ్రీనివాసులు నాయుడు, ఆదర్శ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్, వాణి విద్య ఆశ్రమం గిరిధరమూర్తి, సాయి మేధా స్కూల్ జగదీష్,

# అదునులో విత్తన విలాపం



**ఒంటిమిట్ట, రాజుపాలెంఅక్టోబర్ 17( మనసులో మాట)** రబీ సీజన్ ప్రారంభమై ఇప్పటికే పక్షం రోజులు గడిచింది. అయినా ఇంతవరకు విత్తన పంపిణీ మొదలు కాలేదు. రాయితీపై ఇచ్చే వంగడాలకు అన్నదాతలు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో పాత బకాయిలు చెల్లిస్తేనే సరఫరా చేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు మెలిక పెట్టడంతో నిరాశే మిగులుతోంది. ఈపాటికే పంపిణీ జోరుగా సాగాల్సి ఉండగా.. ఇంతవరకు పేర్ల నమోదుకే అనుమతివ్వలేదు. అదిగో విత్తనం.. ఇదిగో తీసుకోండి అనే ప్రకటనలతో అధికారులు ఊరిస్తూ వస్తున్నారు. ఇలాగైతే అదును దాటిపోతుందని హలధారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేట్ వైపు పరుగులుసీజన్ ప్రారంభం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, ముద్దనూరు, పులివెందుల, పోరుమామిళ్ల డివిజన్లలోని మెట్ట భూముల్లో శనగ సాగుకు రైతులు సమాయత్తం అయ్యారు. అయినా ఇంకా పంపిణీకి శ్రీకారం చుట్టలేదు. శనగలు ఎన్నో రకాలు అందుబాటులో ఉన్నా.. అధికారులు మాత్రం ఒక రకాన్నే ఇవ్వాలని నిర్ణయించడం గమనార్హం. అవి కూడా అదును దాటుతున్నా ఇంకా సేకరించలేదు. విధి లేని పరిస్థితుల్లో ప్రైవేట్ డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. జిల్లా వ్యవసాయాధికారి బి.చంద్రానాయక్ మాట్లాడుతూ.. త్వరలో రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుంటామన్నారు. విత్తన ఏజెన్సీల ప్రతినిధులు పాత బకాయిలు చెల్లించాలని అడుగుతున్నాయని.. సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రబీలో శనగ పంట సాధారణ విస్తీర్ణం 79,613 హెక్టార్లు.ఈసారి జె.జి–11 రకాన్ని 37,641 క్వింటాళ్లు రాయితీపై ఇవ్వాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. క్వింటా పూర్తి ధర రూ. 7,800 ఉండగా ప్రభుత్వం రైతులకు రాయితీపై రూ. 5,850కు అందించేలా ధరలను అధికారులు ఖరారు చేశారు. గత నెల 19న 25 మండలాలకు 33,870 క్వింటాళ్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులిచ్చారు. అత్యవసరం కోసం డీఏవో కోటాలో 3,771 క్వింటాళ్ల నిల్వకు నిర్ణయించారు. రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేసేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు బాధ్యతలు అప్పగించారు. వాస్తవంగా ఈ నెల 10– 15 తేదీల నుంచి రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు.ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఉప్పల పాడు, కొండాపురంలో పది విత్తన శుద్ధి కేంద్రాలు (సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు) ఉన్నాయి. బకాయిలు చెల్లిస్తేనే విత్తన సరఫరాకు సీడ్ ఏజెన్సీల నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కారణంగా ఆర్ఎస్‌కేలకు ఇంకా విత్తనాలు

# అవిగవిగో బడుగుల కలల లోగిళ్లు



**చిన్నచౌక్ అక్టోబర్ 17( మనసులో మాట)** టిడ్కో గృహ సముదాయంలో సిమెంట్ రహదారి పనులు జిల్లా సచివాలయం, ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్లు.. ఎందరికో కలల లోగిళ్లు. అటువంటి కలను గత పాలకులు చెరిచారు. లబ్ధిదారుల ఆశలను అడియాసలు చేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఆకాంక్షలు నెరవేర్చేలా చర్యలు చేపట్టింది. పెండింగ్‌లో ఉన్న పలువురు కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక నిధులు కేటాయించింది. మౌలిక వసతులు సమకూర్చే పనిలో పడింది. ఈ ఏడాది డిసెంబరు నాటికి తాళాలు అప్పగించేలా అడుగులు వేసింది. చకచకా పనులు కడపలోని చలమారెడ్డిపల్లె, జమ్మలమడుగు, ఎర్రగుంట్లలోని టిడ్కో సముదాయాల్లో వసతులు కల్పించేలా సంబంధిత అధికారులకు ప్రభుత్వం లక్ష్యాలను కేటాయించింది. అక్కడ రహదారి సౌకర్యం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, మొక్కల పెంపకం వంటి పనులు చకచకా సాగుతున్నాయి. కడప చలమారెడ్డిపల్లెలో టిడ్కో సముదాయంలో 1,440, ఎర్రగుంట్లలో 584, జమ్మలమడుగులో 1,440 ఇళ్లను అన్ని స్థాయిల్లో పూర్తిచేసి డిసెంబరులో లబ్ధిదారులకు అందించనున్నారు. ప్రొద్దుటూరులోనూ సదుపాయాలు ప్రొద్దుటూరు పట్టణానికి సంబంధించి మూడు బ్లాక్‌ల్లో 144 టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో 104 పూర్తవ్వగా 40 అసంపూర్తిగా ఉన్నాయి. త్వరలో లబ్ధిదారులకు అందించేలా తాగునీరు, విద్యుత్తు, రహదారులు తదితర సదుపాయాలు కల్పించనున్నట్లు పట్టణ ప్రణాళికాధికారి చంద్రమోహన్ తెలిపారు. ఈ నెలాఖరుకే మోమున నవ్వులుకడప చిన్నచౌక్ పరిధిలోని లక్ష్మీనగర్ సమీపంలో ఉన్న టిడ్కో సముదాయాన్ని పూర్తి చేసి ఈ నెలాఖరుకు లబ్ధిదారులకు తాళాలు అందించేలా చర్యలు తీసుకుంది. ఇంటి నిర్మాణాల్లో కొన్ని లోపాలను అధికారులు సరిచేయించారు. ప్రతి ఇంటిలోని గదులను శుభ్రం చేయిస్తున్నారు. వీధులకు సంబంధించి విద్యుత్తు దీపాలు, కనెక్షన్లు ఇస్తున్నారు. కాలువలు నిర్మిస్తున్నారు. సిమెంట్ రహదారి పనులు చేపట్టారు. ఈ నెలాఖరుకు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరో 15 రోజుల్లో లబ్ధిదారుల ఎదురుచూపులు ఫలించి ముఖంలో నవ్వులు పూయనున్నాయి.

### విద్యార్థి ఉతికి సంతాపం తెలిపిన
## మండల విద్యాశాఖ అధికారులు



ధర్మవరం **అక్టోబర్ 17 (మనసులో మాట)** పట్టణములోని రాజేంద్రనగర్ లో ఐదవ తరగతి చదువుతున్న ఇర్షాద్ ఈనెల 16వ తేదీ గురువారం కుటుంబంతో కలిసి పెనుగొండకు పోయి వచ్చేటప్పుడు ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా, అనుకోని ప్రమాదం వల్ల ఎస్ .ఇర్షాద్ మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎంఈఓ లు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి వారి కుటుంబానికి వెళ్లి బాలుని మృతి పట్ల సంతాపం తెలిపారు. విద్యార్థికి ప్రభుత్వం తరఫున రావలసిన సౌకర్యాలను తప్పక కల్పిస్తామని తెలిపారు.

## రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది కన్వీనర్ నామా ప్రసాద్




**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట)** రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి గాంధీ నగర్ కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్ లను పంపిణీ చేశామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ సేవా కార్యక్రమానికి శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమానికి దాతలు కూడా ముందుకు రావాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తి దాతలు అవుతారని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరం లాగా మారాయని తెలిపారు. దాతలుగా రాబోవు వారు సెల్ నెంబర్ 9966047044 కు గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఎంఈఓ గోపాల్ నాయక్



**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట)** చదువుతోపాటు క్రీడలు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ను వారు నిర్వహించారు. అనంతరం గోపాల్ నాయక్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరమని, శారీరక ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో పాల్గొనాలని,, దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారందరికీ కూడా డివిజన్ స్థాయిలో గెలుపొందు వారిని అందరిని రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులను రెండు భాగాలుగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో ఏడు విభాగాలలో అండర్ 14 అండర్ 17 బాలురు బాలికలు, పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యంగా వాలీబాల్, కోకో, కబడి ,చెస్ ,యోగ, షటిల్, బ్యాట్మింటన్ మొదల విభాగాలలో పోటీలు జరిగినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామకృష్ణ, సుమన, మండల కోఆర్డినేటర్లు స్వప్న, సరళ, ఫిజికల్ డైరెక్టర్లు నాగేంద్రప్రసాద్, రఘునాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఘన సన్మానం



ధర్మవరం **అక్టోబర్ 17 (మనసులో మాట)** మంచినీటి సమస్యకు ధర్మవరమునకు శాశ్వత పరిష్కారం చూపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి వారి స్వగృహంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ సహకార దర్శి దేవరకొండ రమేష్, రూరల్ అధ్యక్షులుగా కొనుటూరు గోపాల్ కు పదవులు రావడానికి సహకరించిన కేతిరెడ్డికి తాము ఎంతో రుణపడి ఉన్నామని వారు తెలిపారు. మేము పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి మాకు ఈ పదవులు రావడానికి ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అని వారు కొనియాడారు. అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు గరుడపల్లి నారాయణస్వామి, బడనపల్లి నరసింహులు, గజ్జల శివ, గుజ్జల బొమ్మన్న, వెంకటరమణ స్వామి, దేవరకొండ చంద్రరాయుడు, విజయ్ కుమార్, రాఖీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శిక్షణ ప్రిన్సిపాల్ సురేష్ బాబు



**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట)** ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సహకారంతో నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ కల్పనలో భాగంగా స్కిల్ హబ్ నందు యునానిటీ ఫౌండేషన్ నుంచి యుఎన్ఎస్టి ప్రోగ్రాములు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యమును మెరుగుపరచడమే ఉన్నత లక్ష్యము అని నెలరోజులు పాటు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఓ సి బాల జోషి, ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, ఉన్నతి ఫౌండేషన్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో దీపావళి పండుగ జరుపుకోవాలి




**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట)** ఈనెల 20వ తేదీన నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు టపాసుల విక్రయదారులతో ఆర్డిఓ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తూ, పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టపాసుల విక్రయదారులు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా బాధ్యతతో దుకాణా దారులు మెలగాలని వారు సూచించారు. మరో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించి షాపులకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్తు, అగ్నిమాపక, కమీషనర్ అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. పండుగ ముగిసేంతవరకు అగ్నిమాపక వాహనము సిబ్బంది క్రీడా మైదానంలోనే ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది కూడా ఉంటారని తెలిపారు. అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వరాదని వారు మరోసారి సూచించారు.

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఆర్డీవో మహేష్



**ధర్మవరం అక్టోబర్ 17 (మనసులో మాట)** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా అక్కడ నిర్మాణం అవుతున్న చెట్లను ఆర్డిఓ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టపాసులు నిల్వచేసే, లేదా విక్రయించే వాటికి చక్కటి షెడ్లను వేసుకోవాలని, అగ్నిమాపక, విద్యుత్ అధికారులు, మున్సిపల్ ఆఫీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి దుకాణము వద్ద ఇసుక నీరు మట్టి తప్పనిసరి ఉండాలని తెలిపారు. దుకాణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా చలానా తో పాటు జీఎస్టీ కూడా తప్పక చెల్లించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధలు కనపరచాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు ఎమ్మార్వో సురేష్ బాబు కమిషనర్ సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోరుకల్లు నీరు అందని తీరు



డోన్ నియోజకవర్గానికి**అక్టోబర్ 17 (మనసులో మాట)!:** తాగునీరు అందించే కీలకమైన గోరుకల్లు ప్రాజెక్టు పనులు గడువులోగా పూర్తయ్యేలా అగుపించడం లేదు. ప్రస్తుతానికి బేతంచెర్ల మండలంలోని కొన్ని గ్రామాలకు నీరు అందినా.. నియోజకవర్గంలో కీలకమైన డోన్ పట్టణం, మండలంలో మాత్రం పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మరోవైపు ప్యాపిలి మండలంలోనూ పలుచోట్ల పైపులైన్ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పూర్తిస్థాయిలో డోన్ నియోజకవర్గ దాహార్తిని తీర్చే గోరుకల్లు నీరు వచ్చే ఏడాదిలోనే పూర్తయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. డోన్70 శాతం పూర్తిడోన్ నియోజకవర్గంలోని 131 గ్రామాలకు తాగునీటికి ఉద్దేశించిన గోరుకల్లు ప్రాజెక్టు నిర్మాణాన్ని నాలుగేళ్ల క్రితమే ప్రారంభించారు. రూ.351 కోట్ల వ్యయంతో దీన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా 591 కి.మీ.ల మేర పైపులైన్ పనులు చేపట్టాల్సి ఉండగా.. 70 శాతం మేర పూర్తయింది. పట్టణ ప్రాంతంలో ఒక్కొక్కరికీ 135 లీటర్లు, గ్రామాల్లో 100 లీటర్ల తాగునీరు ఇవ్వాల్సి ఉంది. జలాశయం నుంచి 0.50 టీఎంసీల నీటిని తీసుకునేలా ప్రణాళికలు రూపొందించి నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం 36 గ్రామాలకు తాగునీరు అందుతోంది. వచ్చే ఏడాదికే అవకాశంనియోజకవర్గంలో డోన్ పట్టణ సమీపంలోని నగరవనం ప్రాంతంలో రెండు మూడు చోట్ల, డోన్ కొండ ప్రాంతంలో కొన్ని చోట్ల, ప్యాపిలి మండలంలోని హుసేనాపురంతో పాటు జలదుర్గం తదితర ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో పనులు ముందుకు సాగక గడువు పెరుగుతూనే పోతోంది. మరోవైపు డోన్ నుంచి ప్యాపిలి వెళ్లే జాతీయ రహదారిలో పలుచోట్ల పైపులు అలాగే ఉన్నాయి. నిర్మాణాలకు సంబంధించిన పనులు 10 శాతం మేర పూర్తికావాల్సి ఉంది. దీంతో జనవరిలోగా డోన్‌కు, వచ్చే మార్చి, జూన్, జులైలోగా నియోజకవర్గానికి అంతటికీ నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## సీ.సీ. రేవు మరి మేకలపల్లి ముంపు ప్రాంత సమస్యపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ స్పందన

**రోడ్డు నిర్మాణం కోసం ఆదేశాలు సంయుక్త ఇన్స్పెక్షన్ నిర్వహణ**

**సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో తాడిమర్రి మండలంలో కొత్త రోడ్ ప్రణాళిక**

**సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా హరీష్ బాబు**

**ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం మంత్రి లక్ష్యం-హరీష్**



**తాడిమర్రి, అక్టోబర్ 17 (మనసులో మాట)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తాడిమర్రి మండలంలోని సీ.సీ. రేవు మరియు మరి మేకలపల్లి గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యపై తక్షణ స్పందన వ్యక్తం చేశారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సిబిఆర్) ద్వారా ముంపు కారణంగా ప్రస్తుత రహదారి పూర్తిగా ఉపయోగించరానిదిగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందిన వెంటనే, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆర్ బి శాఖ మరియు పులివెందుల బ్రాంచ్ కెనాల్ (పి బి సి) అధికారులకు కొత్త రహదారి నిర్మాణంపై సంయుక్త ఇన్స్పెక్షన్ నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు, శుక్రవారం ఆర్ బి అధికారులు, పి బి సి ఇంజినీర్లు, హరీష్ బాబు లు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, కొత్త రహదారి వేయడానికి అనువైన ట్రాక్ మరియు సైట్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,.. ముంపు కారణంగా ఈ ప్రాంత ప్రజలు చాలా కాలంగా రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి జరుగుతోంది. రోడ్ పనులు త్వరితగతిన ప్రారంభమై ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు అదే విధంగా ఆయన ఆ ప్రాంత ప్రజలకు భరోసా ఇస్తూ, సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ఈ రహదారి నిర్మాణం పూర్తవగానే సీ.సీ. రేవు మరియు మరి మేకలపల్లి ప్రజల రాకపోకల సమస్యలు శాశ్వతంగా తీరతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.ఈ పుల్లంరావు, ఏ.ఈ.ఈ. మహాలక్ష్మి, పీబీసీ డి.ఈ. చంద్ర సురేష్, ఏ.ఈ.ఈ. హనీఫ్, బిజెపి నాయకులు సీసీ రేవ్ సోమశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రమణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ పేరుతో మాయాజాలం



**అనంతపురం అక్టోబర్ 17 (మనసులో మాట) :** కూరగాయల మార్కెట్ అంటే ఏయే సౌకర్యాలు ఉండాలి.. నీడ కోసం షెడ్డు, కూరగాయలు పెట్టుకునేందుకు సిమెంట్ దిమ్మెలు, క్రయవిక్రయదారులకు అవసరమైన మూత్రశాలలు ఏర్పాటు చేయాలి. ఇవేమి లేకుండానే పామిడి మేజర్ పంచాయతీ అధికారులు కూరగాయల మార్కెట్ నిర్మించారు. రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువపై కాంక్రీట్ బెడ్డింగ్ వేసి దానికే కూరగాయల మార్కెట్ అని నామకరణం చేశారు. అంచనాలను నాలుగు, ఐదు రెట్లు పెంచేసి స్థానిక నాయకుడి ద్వారా పనులు చేపట్టారు. ఆగమేఘాలపై మార్కెట్ ప్రారంభోత్సవం చేసేసి అప్పనంగా నిధుల్ని బిల్లులు రూపంలో కట్టబెట్టారు.50 మీటర్లకు రూ.25 లక్షలా?పామిడిలోని బీసీసీ రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి కూరగాయల తోపుడుబండ్లను ఒకచోటుకు తరలించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇదే క్రమంలో పోలీస్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న పెద్దకాలువ ప్రాంతంలో మార్కెట్ నిర్మించాలని నిర్ణయించారు. రూ.25 లక్షల అంచనాతో పనులు మొదలుపెట్టారు. స్థానిక తెదేపా నాయకుడికి పనులు అప్పగించారు. 50 మీటర్ల మురుగు కాలువపై కాంక్రీట్‌తో బెడ్డింగ్ వేసి వదిలేశారు. ప్రవేశం వద్ద ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూరగాయల మార్కెట్ అని బోర్డు తయారుచేయించి ప్రారంభోత్సవం చేశారు. 50 మీటర్ల కాంక్రీట్ బెడ్డింగ్ రూ.5 లక్షలకు మించి ఖర్చు కాదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. పంచేసుకున్నారు..కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను దక్కించుకోవడానికి నలుగురు నాయకులు పోటీ పడ్డారు. పంచాయతీ ఖాతాలో నిధులు అందుబాటులో ఉండటంతో అక్రమాలకు తెరలేపారు. నలుగురిలో ఒకరికి పనులు దక్కేలా పావులు కదిపారు. మండలస్థాయి అధికారి సహకారంతో అరకొర పనులు చేసి ఖాతాలో బిల్లులు కాజేశారు. ఇందుకు సహకరించిన మండలస్థాయి అధికారికి సైతం మామూళ్లు ముట్టజెప్పుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్ నిర్మాణంపై స్థానికంగా విమర్శలు రావడంతో తోపుడుబండ్లను అక్కడికి తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. రోడ్డు పక్కన తోపుడుబండ్లపై కూరగాయలు విక్రయిస్తే జరిమానా విధిస్తామంటూ అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై పామిడి ఎంపీడీవో తేజోష్ణ వివరణ కోరగా నిబంధనల మేరకే కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టాం.. మెజర్‌మెంట్ బుక్‌లోనూ అన్ని వివరాలు పొందుపరిచామని తెలిపారు. ఎక్కడా నిధుల దుర్వినియోగం జరగలేదన్నారు.

## రైతులను దోచుకుంటూ అధనం సమకూర్చుకుంటూ



**నంద్యాల పట్టణం అక్టోబర్ 17 (మనసులో మాట):** ఉమ్మడి జిల్లాలో పంట ఉత్పత్తులపై 'గద్దలు' వాలాయి. ప్రభుత్వానికి సెస్సు చెల్లించకుండా ఎగ్గొడుతున్నాయి. రైతుల కష్టాన్నీ దోచుకుంటున్నాయి. పంట ఉత్పత్తులను మాత్రమే తూకం వేయాల్సి ఉండగా.. సంచితోపాటు తూకం వేస్తూ పెద్దఎత్తున మోసగిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 6.23 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. పలువురు రైతులు వరి, మిరప, జొన్న, వేరుసెనగ, శనగ, మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటలు సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 15 వ్యవసాయ మార్కెట్ యార్డులున్నాయి. వీటి పరిధిలో ఏటా సెస్ ఆదాయం రూ.70 కోట్లకు పైగా వస్తుంది. వాస్తవానికి పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే దళారులు, మధ్యవర్తులు, వ్యాపారులు ఆయా యార్డుల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతి నెలా ఉత్పత్తుల కొనుగోళ్ల వివరాలను ఏఎంసీ కమిటీకి తెలపాలి. నంద్యాల పట్టణం తూకం పేరుతో మోసగిస్తూ..దళారులు, వ్యాపారులు సంచుల రూపంలో రైతులను మోసగిస్తున్నారు. రైతుల వద్ద బస్తాలతో సహా ధాన్యాన్ని కొనుగోలు చేసి అలాగే తూకం వేస్తున్నారు. బస్తాలో 75 కిలోల తూకం పేరుతో 78 కిలోల వరకు ధాన్యాన్ని తీసుకుంటున్నారు. సంచి పేరుతో అదనంగా మూడు కిలోల వరకు అక్రమంగా తీసుకుంటుండటం గమనార్హం.ఎవరూ దృష్టి సారించక..కర్నూలు జిల్లాలో రూ.39 కోట్లు, నంద్యాలలో రూ.31 కోట్ల వరకు సెస్సు వసూలవ్వాల్సి ఉంది. వ్యవసాయ కమిటీ ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి ట్రేడర్ల రిజిస్ట్రేషన్లు పక్కాగా చేయించడం ద్వారా ప్రతి బస్తాపై సెస్సు రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఫలితంగా ఏడాదికి రూ.20 కోట్ల వరకు అదనంగా ఆదాయం వచ్చే అవకాశముంది.రసీదులు ఇవ్వకుండా..15 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ట్రేడ్ రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. గతంలో కొన్ని మాత్రమే జరిగాయి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రేడర్లు దిగుబడులు కొనుగోలు చేస్తే మార్కెట్ కమిటీలకు ఒక శాతం సెస్సు చెల్లించాలి. ఉమ్మడి జిల్లాలో పలువురు వ్యాపారులు పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ ప్రభుత్వానికి నామమాత్రపు పన్ను కూడా చెల్లించడం లేదు. యార్డు అధికారులు, వ్యవసాయ కమిటీల ప్రతినిధులు దృష్టి సారించడం లేదు. రైతులకు టోకరా రైతుల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్న పలువురు వ్యాపారులు నగదు చెల్లించకుండా మోసగిస్తున్నారు. కోవెలకుంట్ల మండలం లింగాల గ్రామంలో రైతుల నుంచి మిరప కొనుగోలు చేసిన వ్యాపారులు నగదు చెల్లించకుండా మోసం చేశారు. నందికొట్కూ రులో రెండేళ్ల కిందట శనగలు, జొన్నలు కొనుగోలు చేసిన వ్యాపారి చివరికి ఐపీ నోటీసులు ఇచ్చారు. గడివేముల మండలం గని గ్రామంలో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారి రూ.2 కోట్లు చెల్లించకుండా పరారయ్యారు.

## దైవధ్యాస వేదఘోష



శ్రీశైలంఆలయం **అక్టోబర్ 17 (మనసులో మాట):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాకతో శ్రీగిరి గురువారం కాషాయమయమైంది. మోదీని చూసేందుకు రాయలసీమ జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇల కైలాసమైన శ్రీగిరిలో ప్రధాని ఆధ్యాత్మిక సేవలో తరించారు. ఆలయ ప్రాంగణాలో



కొద్ది నిమిషాలపాటు ధ్యానంలో గడిపారు. ఒకే కారులో బయలుదేరి..భ్రమరాంబాదేవి అతిథిగృహం నుంచి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి ఒకే కారులో బయలుదేరి ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. కృష్ణదేవరాయ రాజగోపురం వద్ద దేవస్థానం అర్చకులు ప్రధానితోపాటు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి తిలకధారణ చేశారు. ప్రధానార్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.
శివాజీ విగ్రహానికి నమస్కరిస్తున్న ప్రధాని ప్రధానితో మాటామంతిదర్శనం పూర్తైన తర్వాత స్వామివారి ఆలయ ఉత్తరం వైపు అరుగుపై ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాసేపు ముచ్చటించుకున్నారు. దేవస్థానం ముఖ్య అర్చకులు నాగరాజుస్వామి శ్రీశైల చరిత్ర విశేషాలను ప్రధానికి వివరించారు. ఆలయ ప్రధాన పురవీధుల్లో ఏర్పాటుచేసిన గ్యాలరీల్లో స్థానికులు, భక్తులు సందడి చేశారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం వద్ద ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం తదితరులు
అదృష్టంగా భావిస్తున్నా : వీరన్న స్వామి, ఆలయ ప్రధానార్చకులు ప్రధాని మోదీకి తిలకధారణ చేసి పూలమాల వేసి పూర్ణకుంభంతో స్వాగతం పలకడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. దేశ ప్రధానిని కలవడం సామాన్యులకు సాధ్యమయ్యేది కాదు. మోదీని దగ్గరుండి ఆలయంలోకి తీసుకెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చింది. శ్రీశైలంలో ప్రధాని రాక కోసం నిరీక్షిస్తున్న జనంనిర్వహణ బాగుందని చెప్పారు : నాగేశ్వరరావు, శివాజీ స్ఫూర్తి కేంద్రం నిర్వాహకులు
ఫ్రెంచ్ వారు నౌకల విషయంలో ముందంజలో ఉండడాన్ని గమనించిన శివాజీ 500 వరకు వర్తక, యుద్ధ నౌకలు సిద్ధం చేసిన విషయాన్ని ప్రధానికి వివరించా. ఇక్కడికి రావడం సంతోషంగా ప్రధాని ఉందని చెప్పారు. స్ఫూర్తి కేంద్రం నిర్వహణ బాగుందని అభినందించారు.

## వేదవతి నదిపై వంతెన నిర్మిస్తాం

గూళ్యం (హాలహర్వి) **అక్టోబర్ 17 (మనసులో మాట):** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రజల ఆరాధ్య దైవంగా కొలిచే గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ఆలయం చేరుకొనేలా వేదవతి నదిపై వంతెన నిర్మించి తీరుతామని కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎంపీ తుకారాం, కంప్లి, సండూరు ఎమ్మెల్యేలు గణేష్, అన్నపూర్ణ అన్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో గురువారం పర్యటించి గాదిలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెండు, మూడు నెలల్లో నదిపై వంతెన నిర్మాణానికి డీపీఆర్ తయారు కానుందని, అందుకు అవసరమైనా నిధులు తమ ప్రభుత్వమే భరించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఉగాది, లేదా అక్షయ తృతీయ రోజున వేదవతి నదిపై వంతెన నిర్మాణానికి భూమి పూజ చేపడతామని పేర్కొన్నారు. ఈ వంతెనతో కర్ణాటకలోని బళ్లారి, బళ్లారి గ్రామీణ, కంప్లి, శిరుగుప్ప నియోజకవర్గాలతో పాటు ఆలూరు నియోజకవర్గ ప్రజలకూ సమయంతో పాటు ఆర్థికంగా ఆదా అవుతుందన్నారు. అంతకుముందు వేదవతి నదిని పరిశీలించారు. కార్యక్రమంలో ఐఏఎస్ పంచాయతీరాజ్ ఎండీ లింగమూర్తి, బళ్లారి మేయర్ నందీశ్, నాయకులు శశికళ, నాగరాజు, ఎల్లెల్సీ డీసీ ఛైర్మన్ పూజారి మల్లప్ప, నాయకులు లింగమల్లప్ప, బజారప్ప, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 18 అక్టోబర్ 2025


# ఘనంగా సదర్ ఉత్సవాలు జరపాలి

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సదర ఉత్సవ సభ్యులు.**



హైదరాబాద్ అక్టోబర్ 17 మనసులో మాట హైదరాబాద్‌లో జరగనున్న సదర్ సమ్మేళనంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ఆహ్వానించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని కలిసి ఆహ్వానాన్ని అందించారు. ఈ నెల 19 వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న సదర్ సమ్మేళన్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారితో పాటు ఇతర ప్రతినిధులు ఉన్నారు.

## మణెమ్మ వైద్యానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి**



**ఎల్బీనగర్ అక్టోబర్ 17 (మనసులో మాట)**తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతోమణెమ్మ చికిత్స కొరకు రూ (150.000/-) ఒక లక్ష యాభై వేయిల రూపాల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసారు,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి.ఎల్. బి నగర్ నియోజకవర్గం సాయినాథ్ కాలనీకి చెందినలిదేప మణెమ్మ ఇటీవలే మోకాళ్ళ సమస్యతో బాధపడుతూపంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడానికి గమనించి న స్థానికులుతెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి సంప్రదించగా...తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో... మణెమ్మ చికిత్స కొరకు రూ (150.000/-) ఒక లక్ష యాభై వేయిల రూపాల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసారు,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి.. అనంతరం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిది దోహదపడుతుందని అన్నారు...ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రమల రాంరెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి కొత్తకురుమ యశ్వంత్ గారు తదితరులు పాల్గొన్నారు...

# మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

**నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి**




**నల్లగొండ జిల్లా అక్టోబర్ 17 (మనసులో మాట)** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత కేజీబీవీ ల ప్రత్యేక అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీ లపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్సు, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులకై ఇటీవల మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . కేజీబీవీ లలో అవసరమైన పనులు ,మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని,కె జి బి వి ల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ ఓ లు సవాల్ గా తీసుకోవాలని, అదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ,చిన్న చిన్న పనులు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమన్వయంతో పూర్తి చేసుకోవాలని,కెజిబివిలకు ఇచ్చే చిన్న మొత్తం బడ్జెట్ నుండి చిన్న పనులకు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎం ఎస్ ఓ లు కేజీబీలలో గుర్తించిన అన్ని పనులకు మంజూరు ఇవ్వాలని, అలాగే మంజూరైన పనులన్నిటి పురోగతిని లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సివిల్ పనులకు సంబంధించి పురోగతిని ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారులకు తెలియజేయాలని కె జి బి వి ఎస్ ఓ లను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు మండలాలు సందర్శించినప్పుడు ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్సు ,టాయిలెట్లు ,సంపులు, అదన తరగతుల వంటి నిర్మాణాలను చేపట్టేందుకు గుర్తించడం జరిగింది. వీటన్నిటిపై తక్షణమే అంచనాలను రూపొందించి పంపించినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుంది.అదనపు కలెక్టర్లు నారాయణ్ అమిత్, జె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డిఈఓ బిక్షపతి, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బీసీ లు తలపెట్టిన రాష్ట్ర బందుకు మాల సంఘాల మద్దతు

**బందును విజయవంతం చేయాలని పిలుపు**

**మాలమహానాడు నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు మెరుగుమల్ల బిక్షం**

**నకిరేకల్ అక్టోబర్ 17 (మనసులో మాట)** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీన బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాల సంఘాల నాయకులు ఈ నెల 18 న రాష్ట్ర బందుకు మద్దతు తెలియజేశారు. బీసీ సంఘాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందిస్తామని మాల సంఘాల నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర బందులో మాలలు అంతా కలిసి పాల్గొని విజయవం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు



నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు మెరుగుమల్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్లు చేరాలంటే బస్సులు మారాల్సిందే



సికింద్రాబాద్ **అక్టోబర్ 17 ( మనసులో మాట** రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల కారణంగా కొన్ని రైళ్ల టెర్మినళ్లను మార్పులు చేశారు. దీంతో ప్రయాణికులు రెండు లేదా మూడు బస్సులు మారి స్టేషన్లను చేరుకోవాల్సి వస్తోంది. దీనికి బదులుగా మూడు స్టేషన్లను కలుపుతూ గమ్యం చేరుకునేలా నైట్‌హాల్టింగ్ ్కల్పిస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రయాణికులు అంటున్నారు. చర్లపల్లి నుంచి ప్రారంభిస్తే...మల్కాజిగిరి నుంచి కర్నూల్‌కు నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు వందల సంఖ్యలో ఉన్నారు. గతంలో వీరంతా ఉదయాన్నే సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్లి అక్కడినుంచి కర్నూల్, ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చేవారు. రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి నేపథ్యంలో తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను ఇటీవల కాచిగూడకు మార్చారు. మల్కాజిగిరి నుంచి నేరుగా కాచిగూడ చేరుకునేందుకు ఉదయాన్నే ప్యాసింజర్, ఎంఎంటీఎస్ రైళ్లు లేకపోవడంతో వీరంతా సికింద్రాబాద్‌కు, అక్కడి నుంచి కాచిగూడకు 2బస్సులు మారాల్సి వస్తోంది. ఇలా 15 కిలోమీటర్ల ప్రయాణానికి బస్సుల్లో రూ.80, ఆటోలో అయితే రూ.200 ఖర్చవుతోంది. వాస్తవానికి కాచిగూడ నుంచి కర్నూల్‌కు ప్రయాణించడానికయ్యే ఖర్చు రూ.90 మాత్రమే అని ప్రయాణికులు వాపోతున్నారు. వీరే కాదు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారివీ ఇవే ఇబ్బందులు. రాత్రి 8గంటలకు తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ కాచిగూడకు చేరుకుంటే అక్కడ పార్కింగ్ స్థలం లేకపోవడంతో బొల్లారం స్టేషన్‌కుపంపి అక్కడి నుంచి ఉదయం రైలును ప్రారంభిస్తున్నారు. ఇందుకు బదులుగా చర్లపల్లిలో నైట్‌హాల్టింగ్ ఇవ్వడం ద్వారా సికింద్రాబాద్ స్టేషన్‌లోకి వెళ్లకుండా నేరుగా కాచిగూడకు పంపొచ్చు. ఎక్కువ సంఖ్యలో ఉప్పల్, ఎల్బీనగర్, ఈసీఐఎల్ ప్రాంతాలనుంచి ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుంది. దీంతో మధ్యలో ఉండే స్టేషన్లలో ఇతర ప్రయాణికులు ఎక్కే అవకాశమూ ఉంది.మూడు రైళ్లకు ప్రధాన డిమాండ్ కాచిగూడ స్టేషన్ నుంచి తెల్లవారుజామున, రాత్రివేళల్లో బయల్దేరే రైళ్లను అందుకోవడానికి ప్రయాస తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఉదయం 5.45 గంటలకు బయల్దేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్, సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే బెంగళూరు, తిరుపతి వెళ్లే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు డిమాండ్ ఉంది. వీటికి అందుబాటులో ఉండేలా ఎంఎంటీఎస్ రైళ్లను నడపాలని ప్రయాణికులు

# రేపు బిసి రాష్ట్ర బంద్

**జవహార్ నగర్ "బీసీ" కుల పెద్దలు, అన్ని పార్టీల ఆధ్వర్యంలో రేపు బిసి రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు**



**జవహర్ నగర్ అక్టోబర్ 17 మనసులో మాట** తెలంగాణలో బీసీ లకు దక్కాల్సిన 42% రిజర్వేషన్ చట్టభద్దత కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రేపు 18.అక్టోబర్ నాడు రాష్ట్ర వ్యాప్త బంద్ ను పిలుపునిచ్చిన రాష్ట్ర జేఏసీ నాయకులు. ఈ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీలకు అతీతంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ జేఏసీ నాయకులు ఏక తాటిగా పిలుపునివ్వడం జరిగింది. అలాగే బీసీల ఐక్యత నేడు చాటి చెప్పాల్సిన అవసరం , అవశ్యకత ఉందని. బీసీలకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అలాగే విద్య ఉపాధిలో కూడా చట్ట బద్దంగా రిజర్వేషన్ కల్పించే వరకు బీసీ జేఏసీ నాయకులు ఉద్యమిస్తామని తెలపడం జరిగింది.

## నిమ్స్‌లో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి



నిమ్స్(హైదరాబాద్)**అక్టోబర్ 17 ( మనసులో మాట** నిమ్స్‌లో అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు . వైద్య విద్యార్థి నితిన్ గురువారం రాత్రి విధులకు హాజరయ్యాడు. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్‌లో విగతజీవిగా పడిఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వరదలై రోడ్ల వెంట పారుతున్న నీరు

**సపావత్ తండా లో ఐదు రోజులుగా మురుగు నీటి పాలు పట్టించుకోని కార్యదర్శి**



**సూర్యాపేట రూరల్ అక్టోబర్ 17 (మనసులో మాట)** : గ్రామాలు తండాలలో చిన్న చిన్న మరమ్మత్తులు నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిదుల పాలన ముగిసిన తర్వాత అధికారులు గ్రామాల బాధ్యత తీసుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలు పట్టించుకోవడం లేదు దీంతో సమస్యలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఎక్కడో మారుమూల పల్లెల్లో జరిగింది కాదు పట్టణానికి సమీపంలోని సూర్యాపేట మండల పరిధిలోని సపావత్ తండాలో చోటుచేసుకుంది. గత ఐదు రోజులుగా తండా ప్రజలకు ఇంటింటికి చేరాల్సిన నల్లా నీళ్లు రోడ్డు పాలవుతుంది. బోరు నుండి ట్యాంక్ కు వెళ్లాల్సిన పైపు పగలడంతో పాటు పైపు లో చెత్త చెదారం చేరి నీటి సరఫరా కు అంతరాయం కలిగింది. మెయిన్ రోడ్డు పై నీరు ఉప్పొంగి మురుగునీటి పాలవుతుంది. ఐనా సంబంధిత కార్యదర్శి పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆరోస్తున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన సంబంధిత కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి



**హైదరాబాద్ అక్టోబర్ 17(మనసులో మాట)**వర్షాకాల సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించనున్నట్టు అంచనా వేసిన నేపథ్యంలో, ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రాష్ట్రంలో దిగుబడి సాధించిన ధాన్యంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లేదా 20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది.ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీ చర్యలు తీసుకోవడమే కాకుండా, ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది.రాష్ట్రంలో కొత్తగా మూడు (3) వ్యవసాయ కళాశాలలు, హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటుకు ఆమోదం.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్ల కోసం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.ఇద్దరు పిల్లలకు మించి సంతానం కలిగిన వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై చర్చించిన మంత్రిమండలి, గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం కావడంతో ఆ నిబంధనను ఎత్తివేసేందుకు అంగీకరించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్మార్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాలు కేటాయించింది.నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీర్మానం. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కోరింది.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మెట్రో విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది.అందుకు సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు. అధికారుల కమిటీ అందించే నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సమగ్రంగా అధ్యయం చేస్తుంది.రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం.ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఆ శాఖకు 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ తీర్మానం.కృష్ణా - వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకారం.మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం.మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, వాకిటి శ్రీహరి గారు మీడియా సమావేశంలో వివరించారు

## బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు




నకిరేకల్ నియోజకవర్గంలో **అక్టోబర్ 17 ( మనసులో మాట)** కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపు నకిరేకల్ అక్టోబర్ 17 (మనసులో మాట) బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని , రాజకీయ రంగాల్లో బీసీ లకు అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని... బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదమనీ.. ఎమ్మెల్యే చెప్పారు.. రేపు అనగా 18 నాడు జరిగే బంద్ లో నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ పాల్గొనాలని ఎమ్మెల్యే వేముల వీరేశం

### ప్రత్యేక వెబ్ సైట్‌ను, లోగోను ఆవిష్కరించిన

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**హైదరాబాద్ అక్టోబర్ 17 ( మనసులో మాట)**ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లెయింట్ అథారిటీ కి సంబంధించి రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్‌ను, లోగోను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు గారు, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి గారు, హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్ గారు, సీజీజీ డీజీ రవి గుప్త గారు, ఎస్పీసీఏ చైర్మన్ జస్టిస్ బి. శివశంకర్ రావు గారితో పాటు ఇతర సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈడీకే బురిడీ వందల ఎకరాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు



ఆదిలాబాద్ పట్టణం **అక్టోబర్ 17 ( మనసులో మాట)**భోరజ్ మండలం హత్తిఘాట్‌లో ఈడీ ఆధీనంలో ఉన్న జీఎస్ ఆయిల్స్ కంపెనీ భూములివే..సంచలనం సృష్టించిన గౌరీ శంకర్ (జీఎస్) ఆయిల్స్ లిమిటెడ్ కేసు మరోమారు తెరపైకి వస్తోంది.. ఇటీవల జిల్లా కేంద్రంలోని రణదివేనగర్ కాలనీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆధీనంలో ఉన్న ఆ కంపెనీ భూమి ఆక్రమణ వ్యవహారం కలకలం రేపడంతో మిగతా ఆస్తుల సంగతేంటనే ప్రశ్నలు మొదలయ్యాయి. అందులో చాలా వరకు భూములు పరాధీనం అయ్యాయి..వివిధ పరిశ్రమల పేరిట జీఎస్ ఆయిల్స్ కంపెనీ ఆదిలాబాద్‌లోని శివాజీచౌక్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(అప్పటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్-ఎస్‌బీహెచ్)లో రూ.240 కోట్లకుపైగా రుణాలు తీసుకుంది. దీంతోపాటు ఇతర బ్యాంకుల్లోనూ ఆస్తులు తనఖా పెట్టి రుణాలు పొందారు. ఇలా రూ.306 కోట్ల రుణాలు తీసుకొని మోసం చేసిన వైనంపై 2012లో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. అనంతరం 29.08.2017లో కొన్ని ఆస్తులను ఈడీకి స్వాధీనం చేశారు. 2022 మార్చిలో కంపెనీ మొత్తం ఆస్తులను ఈడీ తన ఆధీనంలోకి తీసుకుంది.రెండు వేల ఎకరాలపైగా తనఖా సదరు కంపెనీ భోరజ్ (అప్పటి జైనథ్) మండలం గూడ, హత్తిఘాట్, భీంపూర్(అప్పటి తాంసి) మండలం గొల్లఘాట్ తాంసి, పిప్పల్‌కోఠి, నిపాని, గుంజాల, గుబిడి ప్రాంతాల్లో తక్కువ ధరతో సుమారు రెండు వేలకుపైగా ఎకరాల భూములను కొనుగోలు చేసింది. పరిశ్రమలతోపాటు ఆ భూములను బ్యాంకులో తనఖా పెట్టింది. ఇప్పుడు ఆ భూముల అమ్మకాలు జరగడమే విచిత్రం..రెవెన్యూలో పేరు మారకపోవడమే కారణం..అప్పట్లో ఆస్తులు, వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్ కార్యాలయానికే వెళ్లాల్సి ఉండడంతో కొనుగోలు చేసిన భూములను ఆదిలాబాద్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఆ పత్రాలనే బ్యాంకులో తాకట్టు పెట్టారు.. అయితే కంపెనీ ఆ భూములను సదరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తమ పేరిట మ్యుటేషన్(పేరు మార్పిడీ) చేయించుకోలేదు. దీంతో రెవెన్యూ దస్త్రాల్లో అమ్మిన వ్యక్తుల పేరిటనే భూములున్నాయి. దళారులు వారిని సంప్రదించి విక్రయాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ వారికి కలిసొచ్చింది. కంపెనీకి అమ్మిన రైతుల పేరిటనే పాసు పుస్తకాలు జారీ చేయించి దర్జాగా విక్రయించారు. అప్పటి రెవెన్యూ అధికారులూ సహకరించారు. కొన్నిచోట్ల కంపెనీ సంబంధీకులు మండలంలో 'పెండింగ్ మ్యుటేషన్' కింద దరఖాస్తు చేసుకొని అమ్మారనే ఆరోపణలున్నాయి. సాగుకు యోగ్యంగా ఉన్నచోట మీరే భూములు ఉపయోగించుకోవచ్చని, కేవలం మాకు రిజిస్ట్రేషన్ చేస్తే సరిపోతుందని రైతులను నమ్మించారనే ప్రచారం సైతం ఉంది. 2012లోనే సీబీఐ కేసు నమోదు చేసినట్లు తెలిసినా వందల ఎకరాల్లో అమ్మకాలు జరిగాయనేది బహిరంగ రహస్యం.. ఈడీ ఆధీనంలోకి వెళ్లినా విక్రయాలు జరగడం మరో విశేషం..

# అక్రమార్కులకు ఆదాయం అమాయకులకు ప్రాణభయం

**రామారెడ్డి మండలంలో తెక్టోబర్ 17 ( మనసులో మాట):**ంవెన్యూ అధికారులు పట్టుకున్న మొరం టిప్పర్ డిజిటల్, కామారెడ్డి, న్యూస్‌టుడే, భిక్కనూరు: అక్రమంగా మొరం, ఇసుక తరలించి డబ్బు పోగుచేసుకోవాలనుకే వారి అత్యాశకు అమాయక ప్రజలు బలవుతున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఎక్కడ దొరుకుతామేమోనని వేగంగా వెళ్లి సామాన్యుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. అనుమతులు లేకుండా మొరం తరలించడంతో పాటు తప్పుడు మార్గంలో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బుధవారం మృతి చెందిన విషయం విదితమే. జిల్లా కేంద్రానికి సమీపంలో, జాతీయ రహదారిపై దర్జాగా మొరం తరలిస్తున్నా పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వారిని అడ్డుకోలేదు. ఫలితంగా కుటుంబం మొత్తం ఛిన్నాభిన్నమైంది. వేగానికి ఏదీ కళ్లెం..? ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 765డీపై టిప్పర్లు వేగంగా వెళు_న్నాయి. దీంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని కంశెట్టిపల్లి శివారులో నిర్మాణ సామగ్రిని



తీసుకెళ్తున్న ఓ టిప్పర్ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళు_న్న రాంపూర్ తండావాసి కేతావత్ హరిసింగ్ గత నెలలో మృతిచెందారు. అయినా ఈ మార్గంలో టిప్పర్లు వేగంగానే వెళ్తున్నాయి.ఎక్కడెక్కడంటే..రామారెడ్డి మండలం మద్దికుంట నుంచి రాత్రి సమయాల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఒకేసారి 5, 6 ట్రాక్టర్లు వేగంగా వెళ్తున్నాయి. సింగిల్ రోడ్డు కావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే మండలంలోని ఉప్పల్వాయి నుంచి మొరం టిప్పర్లు కూడా వేగంగా వెళు_న్నాయి. దీంతో పోసానిపేటకు చెందిన ఓ స్థానికుడు రెండు టిప్పర్లను గంటకు పైగా నిలిపి, ఆ డ్రైవర్లను హెచ్చరించారు.

రాజంపేట మండలంలోని పలు గ్రామాల నుంచి ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా యథేచ్ఛగా తరలిస్తున్నారు. గురువారం మధ్యాహ్నమే ఇసుక ట్రాక్టరును అటవీ అధికారులు పట్టుకున్నారు. సాయంత్రం మళ్లీ రవాణా జరిగింది. వాహనాలు నడుపుతున్న వారిలో చాలా మంది మైనర్లే ఉంటున్నారు.ఏ శాఖకు సమాచారం లేదుజాతీయ రహదారిపై యథేచ్ఛగా మొరం తరలిస్తున్నా.. దానిపై ఏ శాఖ అధికారులకు సమాచారం లేకపోవడం గమనార్హం. దీనిపై మైనింగ్ శాఖ పీడీని వివరణ కోరగా.. 'ఎన్‌హెచ్‌ఏఐ నుంచి రూ.2 కోట్లు సీనరేజీ వచ్చింది. వారే మట్టి తీసుకెళ్తున్నారని అనుకుంటున్నాం' అని అన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ అధికారి శ్రీనివాసరావును సంప్రదించగా.. మేం ఎలాంటి మొరం తీసుకెళ్లలేదని స్పష్టం చేశారు. మొరం తవ్వకాల విషయంపై భిక్కనూరు ఆర్ఐ బాలయ్యను సంప్రదించగా.. ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అన్నారు.

# రైతు కష్టానికేదీ పూచీకత్తు

**నిజామాబాద్ అక్టోబర్ 17 ( మనసులో మాట)** ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించు కోవాలనుకునే రైతుకు నిరాశే ఎదురవుతోంది. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 676 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. మొత్తం 4.37 లక్షల ఎకరాల సాగు ద్వారా 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేసింది. ఇదంతా బాగానే ఉన్నా.. మిల్లర్ల 'బ్యాంకు గ్యారంటీ' చూపని కారణంగా కొనుగోళ్ల ప్రక్రియ ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదు. కొనుగోళ్లు ప్రారంభించాలంటూ ఎడపల్లి మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం రైతులు ధర్నా చేసినా, అధికారుల నుంచి ఇప్పటి వరకు స్పందన లేదు. ఏమిటీ సమస్య ప్రభుత్వం మిల్లర్లకు ఏటా ధాన్యం కేటాయిస్తోంది. అనంతరం బియ్యం మరాడించి (సీఎంఆర్) తిరిగి ఇవ్వకపోవడం షరా మామూలైంది. ఈ నేపథ్యంలో కేటాయించే ధాన్యం నిల్వల్లో పది శాతం విలువకు 'బ్యాంకు గ్యారంటీ' చూపాలని ఉన్నతాధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో రైస్ మిల్లులు 252 ఉన్నాయి. వీరిలో బ్యాంకు గ్యారంటీ అందజేసిన వారు 117 మంది మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా మిల్లర్లకు ధాన్యం కేటాయింపుపై (ట్యాగ్) ప్రక్రియ జాప్యమవుతోంది. చాలాచోట్ల కొనుగోళ్లు ఇంకా ప్రారంభించలేదని సమాచారం. మొన్న జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులు 274 చోట్ల సేకరణ ప్రారంభించినట్లు వెల్లడించగా.. గురువారం నాటికి 149 చోట్ల మాత్రమే కాంటాలు మొదలైనట్లు క్షేత్రస్థాయి పరిశీలనను బట్టి తెలుస్తోంది. 'డిఫాల్టర్' మిల్లర్లకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కేటాయించేది లేదని అధికారులు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ట్యాగ్ చేసిన ఇతర మిల్లులకు ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చూడాలి. ఇటు



కొర్రీలు.. అటు తరుగు దందా కోతలు పూర్తయిన చోట ధాన్యం సేకరణ కొనసాగుతోంది. కేంద్రాల్లోని వడ్లు తేమ ఉన్నాయని నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారు. 17 శాతం లోపే తేమ ఉండాలని అంటున్నారు. దీంతో రహదారులు, ఖాళీ స్థలాల్లో ధాన్యాన్ని ఆరబోస్తూ రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. ఎప్పుడు కాంటా వేస్తారోనని దీనంగా ఎదురుచూస్తున్నారు. వాతావరణం తరచూ మారుతుండటంతో పొద్దంతా వడ్లు ఆరబెట్టి, సాయంత్రం కాగానే రాశులు చేస్తున్నారు. పట్టాలు కప్పుతున్నారు. ఈ ప్రక్రియ భారమే అయినా రైతుకు తప్పడం లేదు. కొందరు ఈ అవస్థలకంటే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవడం మేలని అటు మొగ్గుచూపుతున్నారు. పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు క్వింటా బీపీటీకి రూ.2,050, నాన్ బీపీటీకి రూ.1,970 ఇస్తున్నారు. 3 కిలోల తరుగు తీస్తున్నారు.

ధాన్యాన్ని పది రోజులుగా రహదారిపై ఆరబెడుతున్నా. స్థానికంగా ఇంకా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదు. ఇటు ప్రైవేటు వ్యాపారులూ రావడం లేదు.' మహేశ్, ఎక్లాస్‌పూర్, కోటగిరి'రైతులు కొనుగోళ్లు కేంద్రాల్లో పంటను విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలి. అన్నిచోట్ల సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రాల్లో ఎవరికీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.' – కిరణ్, అదనపు కలెక్టర్

# ఉత్సాహంగా పీయూ స్నాతకోత్సవం



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 17 ( మనసులో మాట):,** మహబూబ్‌నగర్ న్యూటౌన్: పాలమూరు విశ్వవిద్యాలయం నాలుగో స్నాతకోత్సవం గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఎంఎస్ఎన్ సంస్థల వ్యవస్థాపకుడు మన్నె సత్యనారాయణరెడ్డి గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. 12 మందికి పీహెచ్‌డీ పట్టాలు, 75 మందికి బంగారు పతకాలు ప్రదానం చేసిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. జ్ఞానం ఒక్కటే భవిష్యత్తుకు మార్గం చూపుతుందని, దాన్ని నలుగురికి పంచాలన్నారు. వర్సిటీలు ఎదుగుతూ సమాజానికి అర్థవంతంగా దోహదపడాలన్నారు.పట్టాలు, ప్రశంసా పత్రాలు చూపుతున్న పీయూ విద్యార్థులుజిజియా బాయి తన కొడుకు శివాజీని ధైర్యం, సత్యంతో తీర్చిదిద్దారని, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కలను నెరవేర్చేందుకు తన గురువు ఇయాదురై సోలమన్ కృషి చేశారన్నారు. జిల్లాలో పుట్టి పీయూలో మాట్లాడే అవకాశం రావడం, గౌరవ డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందని ఎంఎస్ఎన్ సంస్థల అధినేత మన్నె సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అడుగులు వేయాలని సూచించారు. పీయూలో అతిపెద్ద ఆడిటోరియం నిర్మించడానికి, ఇతర అభివృద్ధి పనులకు తనవంతుగా రూ.12 కోట్లు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. పీయూ విద్యా, పరిశోధన, మౌలిక వసతుల కల్పనలో మంచి పురోగతి సాధించామని ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్ తెలిపారు. పీయూకి అనుబంధంగా మూడు పీజీ కేంద్రాలు, 24 విభాగాలతో కొనసాగుతోందని, ఇటీవలే ఇంజినీరింగ్, న్యాయ కళాశాలలు రావడంతో కొత్త కళ వచ్చిందని పేర్కొన్నారు. హాజరైన కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కళకళలాడిన ప్రాంగణం: సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియం వద్ద గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి పుష్పగుచ్ఛాలు అందించి ఆయనకు స్వాగతం పలికారు. అప్పటికే ముఖ్య అతిథి మన్నె సత్యనారాయణరెడ్డి చేరుకోగా.. ఆయనతో ఈసీ సభ్యులు, డీన్స్, అధ్యాపకులు ఫొటోలు దిగారు. అనంతరం నడుచుకుంటూ దయాస్‌కు చేరుకున్నారు. పట్టాలు, బంగారు పతకాల ప్రదానోత్సవం తర్వాత పట్టభద్రులు కుటుంబ సభ్యులు, ఆచార్యులతో సెల్ఫీలు తీసుకున్నారు. ప్రాంగణమంతా సందడిగా మారింది. ఆడిటోరియం చిన్నగా ఉండటంతో మూడు చోట్ల ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. పీయూ రిజిస్ట్రార్ రమేశ్‌బాబు, ఎమ్మెల్యేల యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఐజీ ఎల్ఎస్ చౌహాన్, ప్రొఫెసర్లు, హెచ్‌వోడీలు, తదితరులు పాల్గొన్నారు.నాన్న కోసం కష్టపడిచదివా: పీయూలో 2021–23 ఏడాదిలో ఎంకాం చేశా. పీయూలో సీటు సాధించినప్పుడు నాన్న ఇంటికి దూరంగా ఉండి చదవొద్దని చెప్పారు. బాగా చదుకొని ఉన్నతంగా ఎదుగుతా, మీ నమ్మకాన్ని వమ్ముచేయనని మాటిచ్చా. ఆయన కళ్ల ముందే గవర్నర్‌తో బంగారు పతకం అందుకోవడంతో ఎంతో సంతోషించారు.డి.రమ్య, ఎంకాం, గోల్డ్‌మెడలిస్ట్ శాస్త్రవేత్తనవుతా: రసాయన శాస్త్రం సహ ఆచార్యురాలు గిరిజా మంగతాయారు ఆధ్వర్యంలో నానోపాటికల్స్ అంశంపై 2023లో పీహెచ్‌డీ సాధించా. నేడు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకోవడం ద్వారా మరిన్ని పరిశోధనలకు ప్రోత్సాహం అందింది. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేసి శాస్త్రవేత్తనవుతా. కె.సంధ్య, పీహెచ్‌డీ స్కాలర్ ఐఏఎస్ అవుతా: మాది జడ్చర్ల మండలం కుర్వగడ్డపల్లి. తల్లిదండ్రులు వెంకటేశ్, సావిత్రి వ్యవసాయం చేస్తారు. 2022–24లో ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ పూర్తి చేసి గోల్డ్‌మెడల్ సాధించా. అమ్మానాన్నల సమక్షంలో పతకం తీసుకున్నా. ఐఏఎస్ కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాను.పొలిటికల్ సైన్స్, గోల్డ్ మెడలిస్ట్ కల సాకారమైంది : సహ ఆచార్యుడు మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో సూక్ష్మజీవులను ఉపయోగించి పర్యావరణ కాలుష్యం తగ్గించే అంశంపై పరిశోధనలు చేశాను. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పట్టా తీసుకోవాలనే నా కల సహకారమైంది.

# ముఖ్యమంత్రి సారూ మీరన్నా చెప్పండి



**హబూబ్‌నగర్,అక్టోబర్ 17 ( మనసులో మాట)** వంగూరు:డిండి ఎత్తిపోతల పథకం(డీఎల్ఐ) కాల్వ నిర్మాణానికి నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలో ఆరేళ్ల కిందట భూసేకరణ చేపట్టారు. కాల్వ నిర్మాణం దాదాపు పూర్తయినట్లే. కానీ, అదనపు భూమి కాలువ కింద సేకరించినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. దీంతో రైతులకు ఉన్న భూమి కంటే అదనపు విస్తీర్ణం కోత విధించడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. దీనిపై ఈనాడు, ఈటీవీ కథనం. ప్రయోజనాలకు దూరం: డీఎల్ఐ కాలువ కోసం వంగూరు మండలంలో తొమ్మిది గ్రామాల పరిధిలో 993.39 ఎకరాలు దాదాపు వెయ్యి మంది రైతుల నుంచి సేకరించారు. గుంట నుంచి దాదాపు 10 ఎకరాల వరకు భూమి కోల్పోయిన రైతులున్నారు. నిర్వాసితులకు పరిహారం కింద సుమారు రూ.35 కోట్ల వరకు చెల్లించారు. కోల్పోయిన భూ విస్తీర్ణం కంటే అదనపు విస్తీర్ణం నమోదు చేశారు. రికార్డుల్లో భూవిస్తీర్ణం తగ్గడంతో రైతుభరోసా, బ్యాంకు రుణాలు, ఇతర ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దాదాపు 300 మంది బాధితులున్నారు. అతితక్కువ ధరలకు భూములిచ్చి నష్టపోయామని, కనీసం తమ భూమినైనా తిరిగి రికార్డుల్లో ఎక్కించాలని ఆరేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి సొంత మండలం కావడంతో ఆయనైనా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి: నిర్వాసిత రైతుల సమస్యలు మా దృష్టికి వచ్చినవి పరిష్కరిస్తున్నాం. 2018–19లో భూరికార్డుల ప్రక్షాళన జరిగిన సమయంలో పొరపాట్లు జరిగి ఉండొచ్చు. అలాంటి సమస్యలతో రైతులు వచ్చినప్పుడు, అప్పటి భూసేకరణ అవార్డు, రికార్డులు, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారణ చేసుకొని తిరిగి రికార్డుల్లో నమోదు చేస్తున్నాం. నోషనల్ ఖాతా నుంచి పట్టాకు బదిలీ చేయడానికి మీ సేవలో సవరణ దరఖాస్తు చేసుకోవాలి. భూభారతి పోర్టల్ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉంది.

# విద్యార్థి గేటు దాటితే ఉపాధ్యాయుడిపై వేటు



**గద్వాలఅక్టోబర్ 17 ( మనసులో మాట):**జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పాఠశాల సమయంలో బయటకు వెళితే ఉపాధ్యాయుడిపై వేటు పడనుంది. విద్యార్థులు ధర్నాలు, నిరసనల పేరిట బయటకు వస్తున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఉపాధ్యాయులు అనుమతి తీసుకోకుండా విద్యార్థులు పాఠశాల సమయంలో గేటు దాటితే సదరు ఉపాధ్యాయుడు, అవసరమైతే ప్రధానోపాధ్యాయుడిపైనా చర్యలుంటాయని కలెక్టర్ ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొనటంపై ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎందుకీ ఆదేశాలు: ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. ఇటీవల కాలంలో పలు సమస్యలు, ఉపాధ్యాయుల తీరుతెన్నులపై విద్యార్థులు బాహాటంగానే నిరసనలు వ్యక్తం చేశారు. రెండు రోజుల కిందట తెలుగు ఉపాధ్యాయుడు లేడంటూ గద్వాలలో విద్యార్థులు గేటు బయట నిరసనకు దిగారు. తాజాగా గట్టు మండలం ఆలూరు పాఠశాలలో నీటి వసతి లేదంటూ నిరసనకు దిగారు. మరో వైపు కొందరు పిల్లలు వ్యవసాయ పొలాల్లో పనులకు వెళ్తున్నారు. బుధవారం ధరూరు మండలం మన్నాపురం, పార్చెర్ల గ్రామాల పరిధిలో 19 మంది విద్యార్థులు బడి మాని వ్యవసాయ పొలాల్లో పనుల్లో ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థి బయటకు వెళ్లకుండా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనంటూ కలెక్టర్ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.తాగునీటికి రోడ్డెక్కారు గట్టు, తమ పాఠశాలలో తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామంటూ విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన ఆలూరులో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అల్పాహారం తీసుకున్న తరువాత మంచినీళ్లు రాకపోవడంతో విద్యార్థులు రోడ్డెక్కి నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు నాగరాజు నీటి కొరత లేకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పాఠశాల నీళ్ల ట్యాంకును పారిశుద్ధ్య కార్మికుడు బుధవారం సాయంత్రం శుభ్రం చేసి నీటితో నింపకపోవడంతో సమస్య ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎంపీడీవో చెన్నయ్య, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పాఠశాలను సందర్శించారు. నమోదు తప్పదు పాఠశాల సమయంలో తల్లిదండ్రులైనా సరే మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేసి తరగతి ఉపాధ్యాయుడు, హెచ్‌ఎం సంతకం చేసిన తర్వాతే విద్యార్థిని బయటకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇక విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు బడికి వెళ్లాలంటే ప్రధానోపాధ్యాయుడి అనుమతి ఉండి తీరాల్సిందే. అలాకాకుండా విద్యార్థులను బయటకు తీసుకొస్తే వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

# గుడ్డూ గుడ్డూ నీ నాణ్యతెంత




గద్వాల **అక్టోబర్ 17 ( మనసులో మాట):** అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకులాలు, వసతిగృహాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతలో పారదర్శకత ఎంత అనేది ప్రశ్నార్థకంగా మారింది. గద్వాల జిల్లాలో సరఫరా అవుతున్న గుడ్ల నాణ్యత, బరువులో తేడాలుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. అధిక ధర చెల్లిస్తున్నా నాణ్యతలో మార్పేమీ లేదని వారంటున్నారు.గుడ్ల సరఫరాలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం ఏకీకృత టెండర్ విధానాన్ని అమలు చేసింది. గురుకులాలు, వసతిగృహాలు, అంగన్‌వాడీలకు ఒక్కరే సరఫరా చేయనున్నారు. ముగ్గురు టెండర్లు దాఖలు చేయగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ కాంట్రాక్టర్ తక్కువ ధర కోట్ చేయడంతో ఆయనతో ఒప్పందం చేసుకున్నారు. ఒక్కో గుడ్డుకు ధర రూ.6.47 పైసలు చెల్లించేలా ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది జిల్లాలోని ఆయా విభాగాలకు 1.34 కోట్ల గుడ్లను సరఫరా చేయాల్సి ఉంది. కాగా రెండు నెలల్లో రెండు రకాల బరువున్న గుడ్లను సరఫరా చేశారని అంగన్‌వాడీ టీచర్లు అంటున్నారు. వాస్తవంగా ఒక్కో గుడ్డు 45 నుంచి 52 గ్రాముల బరువుండాలనేది నిబంధన.. కాగా గుడ్లు మిశ్రమంగా ఉంటున్నాయని, ఒక్కో ట్రేలోని గుడ్ల బరువు 1,350 గ్రాములకన్నా ఎక్కువగా ఉండాల్సి ఉండగా, వెయ్యి నుంచి 1,100 గ్రాములే ఉంటున్నాయని అంటున్నారు. జిల్లా కేంద్రంలోని అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్న గుడ్ల నాణ్యత మెరుగ్గా ఉన్నా పల్లెలకు బరువు తక్కువగా ఉన్న గుడ్ల సరఫరా జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నిబంధనలు అమలయ్యేనా..ఒక ట్రేలోని 30 గుడ్ల మొత్తం బరువు 1,350 గ్రాములు, అంత కన్నా ఎక్కువగా ఉండాలి.కోడి గుడ్డు పెట్టిన ఐదు రోజుల్లోనే కేంద్రాలకు సరఫరా చేయాలి. ప్రతి నెలా కచ్చితంగా మూడు విడతల్లో పది రోజులకు ఒకసారి నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలి. కానీ అలా జరగడం లేదని తెలుస్తోంది.

ప్రతి గుడ్డుపై 8 మి.మీ.ల వృత్తంలో పైభాగంలో 2 నుంచి 3 మి.మీ మందంతో లబ్ధిపొందే శాఖ పేరు, మధ్యలో నెల, జిల్లా పేరు, కింది భాగంలో తెలంగాణ ప్రభుత్వం అని ముద్ర ఉండాలి.నెలలో మొదటి విడత సరఫరా చేసిన గుడ్లపై నీలి రంగు, రెండు, మూడు విడతల్లో సరఫరా చేసే వాటిపై ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో స్టాంపు వేయాలి.

# చందాపూర్ శివారులో ఢీకొన్న కారు, ట్రాక్టర్

నారాయణపేట:రోడ్డు ప్రమాదాలు జీవితాలను తలకిందులు చేస్తున్నాయి. కుటుంబాల జీవన గమనాన్ని మారుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు క్రమంగా పెరిగిపోతున్నాయి. సకాలంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించలేకపోవడంతో చాలా మంది మృత్యువాతపడుతున్నారు. ప్రమాదాల్లో అంగవైకల్యం బారిన పడుతున్న వారి సంఖ్య అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. 'గోల్డెన్ అవర్'లో అందని వైద్యం జిల్లా పరిధిలో జాతీయ రహదారులపై ఏటేటా ప్రమాదాల సంఖ్య తగ్గడం లేదు. గోల్డెన్ అవర్‌లో వైద్యం అందడం లేదు. ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ట్రామాకేర్‌లకు తరలించి వైద్యం అందిస్తే 90 శాతం వరకు ప్రాణాపాయస్థితి నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యాధికారులు సూచిస్తున్నారు. అయితే జిల్లా ఏర్పాటై ఏడేళ్లు అవుతున్నప్పటికీ ఎక్కడా కూడా ట్రామాకేర్ ఏర్పాటుకు నోచుకోకపోవడం గమనార్హం. గుర్తించిన ప్రాంతాలు? జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్‌హెచ్–167 మక్తల్ స్టేషన్ పరిధిలో జక్లేర్ చౌరస్తా నుంచి కాచ్‌వార్ గ్రామరోడ్డు, మంతన్‌గోడ్, దండుక్రాస్ రోడ్లు, నల్లజానమ్మ టెంపుల్, మక్తల్ బస్టాండ్ చౌరస్తా, కన్యకా పరమేశ్వరి దేవాలయం క్రాస్‌రోడ్, దాసరపల్లి క్రాస్‌రోడ్డు వరకు



ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. జాతీయ రహదారి మరికల్ నుంచి కృష్ణ వరకు 54 కిలోమీటర్ల వరకు ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతిరోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రధాన చౌరస్తాల్లో బారికేడ్స్, స్పీడ్ నియంత్రణ సూచికలు, మలుపు దగ్గర రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసేలా చూస్తున్నట్లు పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతిపాదనలు పంపించాం..జాతీయ రహదారులకు 1.5 కి.మీటర్ల దగ్గరలో ట్రామాకేర్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వానికి మక్తల్, కోస్గి పరిధిలో రెండు ట్రామాకేర్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం.

# ఖానాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తనిఖీ



ఖానాపూర్ **అక్టోబర్ 17 ( మనసులో మాట):** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూను కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, మరుగుదొడ్ల మరమ్మతులను పరిశీలించారు. కలెక్టర్‌తో

# భాజపా నేతలు దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి



**ఖమ్మం అక్టోబర్ 17 ( మనసులో మాట):** బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఖమ్మంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

# టాలెంట్ హంట్!



**దిల్లీ,అక్టోబర్ 17 (మనసులోమాట)** : కరోనా విలయం తర్వాత సంభవించిన సంక్షోభం అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా ఐటీ రంగం కుదేలైంది. ఈ పరిణామంతో అంతర్జాతీయ స్థాయి దిగ్గజ కంపెనీలు సైతం సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కొవడంలో ఇబ్బందిపడుతున్నాయి. దీంతో నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఆయా కంపెనీలు లే ఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పటికే వేలాది మందిని విధుల నుంచి కూడా తొలగించాయిఈ జాబితాలో ఇన్ఫోసిస్ కంపెనీ కూడా ఉంది. అయితే లే ఆఫ్స్ ప్రకటించిన ఇన్ఫోసిస్, వినూత్న ప్రయోగానికి శ్రీకా రం చుట్టింది. మళ్లీ కొత్త ఉద్యోగులను విధుల్లోకి తీసుకునేవిధంగా అడుగులు వేస్తోంది. అయితే తమ కంపెనీలో పనిచేసే ఉద్యోగులనే కొత్త వారిని రిక్రూట్ చేసే బాధ్యతను అప్పగించింది. కొత్త ఉద్యోగ నియామకాల కోసం తమ సిబ్బ ందినే రిక్రూటర్లుగా మార్చిందికంపెనీ ప్రస్తుతం ఉద్యోగుల ద్వారా కొత్త టాలెంట్‌ను వెతుకుతూ, నగదు బహుమతులు ప్రకటించింది. ఇన్ఫోసిస్ అవలంబిస్తున్న ఈ పద్ధతితో అటు కంపెనీలో పని చేస్తూ కొత్త వారిని రిఫర్‌చేసిన వారికి నగదు బహుమతులు, ఇటు నైపుణ్యం ఉండి ఉద్యోగం కావా లనుకునే వారికి అవకాశం లభించినట్టు అవుతుందని అభిప్రాయపడుతున్నారు.స్థాయిల వారీగా.ఇన్ఫోసిస్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కొత్త అభ్యర్థులను రిఫర్ చేస్తే లేదా ఇంటర్వ్యూ నిర్వహించడంలో భాగం అయి తే వారికి డబ్బు ఇస్తారు. అయితే ఈ నగదు బహుమతి ప్రక్రియ వివిధ స్థాయిల వారీగా ఉంటుంది. రిఫర్, ఇంటర్వ్యూకు హాజరైనవారు.. దాటిన లెవల్స్‌కు అనుగుణంగా బ హుమతులను ప్రకటించింది. రిఫర్ చేసిన అభ్యర్థి లెవల్ 3 దాటితే రూ.10 వేలు, లెవ ల్ 4 దాటితే రూ.25 వేలు, లెవల్ 5 దాటితే రూ.35 వేలు, లెవల్ 6 దాటితే రూ.50 వే లను కంపెనీలోని ఉద్యోగి పొందుతారుదీంతోపాటు సీనియర్ లెవల్ ఉద్యోగులు లెవల్ 5, లెవల్ 6 స్థాయిలో ఒక్కో ఇంట ర్వ్యూ నిర్వహిస్తే రూ.700 బహుమతి పొం దుతారు. అలాగే ఉద్యోగ విరామం తర్వాత తిరిగి పనిచేయాలనుకునే మహిళల కోసం 'రీ స్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' పేరుతో ప్ర త్యేక ప్రోగ్రామ్ ప్రారంభించింది. దీనిలో మహిళా అభ్యర్థులను రిఫర్ చేసే ఉద్యోగులకు రూ. 10,000 నుంచి రూ.50,000 వరకు బహుమతులు ఇస్తోంది. కానీ ఈ పథకం కేవలం భారతదేశంలోని నియామకాలకు మాత్రమే వర్తిస్తుంది. హెచ్‌ఆర్ విభాగం లే దా టాలెంట్ అక్విజిషన్ టీమ్ సభ్యులు ఈ బహుమతులకు అర్హులుకారని స్పష్టంచేసిందిఈ పద్ధతి ఎందుకు.ప్రస్తుతం అనుభవజ్ఞులైన టెక్ టాలెంట్ దొరకడం కష్టమవుతోంది. దీంతో ఉద్యోగు ల ద్వారా రిఫరల్‌లు, ఇంటర్వ్యూలు వేగంగా జరగడం కోసం ఈ పద్ధతి కంపెనీ అవలంబిస్తుంది. లేటరల్ హైరింగ్ వేగవంతం చేయడం, రిక్రూట్‌మెంట్ ఖర్చులు త గ్గించడం, అలాగే ఉద్యోగులను సంస్థాభి వృద్ధిలో భాగస్వామ్యులుగా మార్చడం ఈ పథ కం వెనుక ఉద్దేశంగా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దీంతోపాటు ఉద్యో గుల్లో కూడా ప్రోత్సాహం నింపినట్టు ఉంటు ందిసీనియర్ స్టాఫ్ ఇంటర్వ్యూలలో సమ యం కేటాయిస్తారు. వారికి డబ్బుతో గుర్తిం పు ఇవ్వడం ద్వారా ప్రోత్సాహం లభిస్తుంది. మహిళల ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు కూడా ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుం ది. అయితే ఈ ప్రక్రియలో కాస్త ఖర్చు పెరిగిన కంపెనీకి ప్రయోజనమే చేకూరుతుంది. ఒక్కో ఇంటర్వ్యూకు రూ. 700 ఇవ్వడం ఖర్చుతో కూడుకున్నా, మంచి అభ్యర్థులను త్వరగా తీసుకోవడంలో సహాయం చేస్తుందికానీ దీనిపై కంపెనీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఎక్కువ ఇంటర్వ్యూలు అంటే తప్పనిసరిగా నాణ్యత లోపించే అవకాశం ఉంటుంది. ఇన్ఫోసిస్ నియామక ప్రక్రియ కోసం ఎంచుకున్న ఈ పద్ధతి ఉద్యోగుల మానసిక ఉత్సాహాన్ని పెం చి, కంపెనీ నియామక ప్రక్రియను వేగవం తం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఉద్యోగుల ద్వారా వచ్చిన రిఫరల్‌లు సాధారణంగా నాణ్యమైన అభ్యర్థులను తీసుకు వస్తాయి. ఇన్ఫోసిస్ ఉద్యోగుల్లో చురుకుదనం పెరగడానికి మంచి ప్రయ త్నమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు20 వేల మంది ఉద్యోగులు అవసరం.ఇన్ఫోసిస్ కంపెనీ ఇటీవల కాలంలో భారీగా లేఆఫ్స్ ప్రకటించినప్పటికీ 2025 26 ఆర్థిక సంవత్సరంలో 20 వేల మంది ఫ్రెషర్లను తీసుకోవాలని గతంలోనే ప్రకటించింది. దీంతోపాటు ప్రాజెక్టు విస్తరణలు, కొత్త క్లయింట్లు, ఏఐ డిమాండ్ పెరుగుదల కారణంగా లేటరల్ నియామకాల అవసరం కూడా ఉంది. అయితే ఇన్ఫోసిస్ కంపెనీ ఈ ఏడాది మొత్తం 30 వేల నియామకాలు చేపట్టవచ్చని ఐటీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారుఅయితే సుమారు 10 వేల నుం చి 12 వేల వరకు లేటరల్ నియామకాలు వచ్చే ఏడాది నాటికి చేయాలని ఇన్ఫోసిస్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఐటీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో కనీసం 30 నుంచి 40 శాతం నియామకాలు ఈ కొత్త టాలెంట్ హంట్ స్కీమ్ ద్వారానే జరగవచ్చని అం చనా వేస్తున్నారఈ స్కీమ్ ద్వారా దాదాపు 3 నుంచి 5 వేల మంది వరకు నియామకాలు జరిగే అవకాశం ఉంది. అయితే టా లెంట్ హంట్ స్కీమ్ ఇటీవలే ప్రారంభించిన నేపథ్యంలో ఫలితాలను బట్టి తర్వాత విస్తరించనున్నట్టు తెలుస్తోంది. రిఫరల్ ద్వారా వచ్చే అభ్యర్థులు సాధారణంగా ప్రత్యేక నైపుణ్యాలున్న వారు కావడంతో ఎంపిక శాతం తక్కువగానే ఉండే అవకా

# ఈపీఎఫ్ వెనక్కి తీసుకుంటున్నారా?



**దిల్లీ,,అక్టోబర్ 17, (మనసులోమాట)** :ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్)... కొన్ని దశాబ్దాలు ఉద్యోగం చేశాక.. విశ్రాంత జీవితంలో ఆర్థికంగా ఇబ్బందులు రాకుండా అవసరమైన మొత్తాన్ని కూడబెట్టుకునేందుకు ఓ సురక్షిత మార్గం. ఒకప్పుడు ఇందులో నుంచి డబ్బు వెనక్కి తీసుకోవడం ఎంతో కష్టంగా ఉండేది. కాలానుగుణంగా మారిన నిబంధనలతో ఇప్పుడు ఈ నిధిని తీసుకోవడం సులభంగా మారింది. నిబంధనలు సరళీకరించారని, క్లెయిమ్‌ల సంఖ్యను పెంచారన్న కారణంతో భవిష్యనిధి నుంచి నిధులు ఉపసంహరించడం మంచిది కాదు. చిన్నమొత్తమే కదా... అంటూ ఇష్టానుసారం తీసుకుంటే ఆ ఖాతాలో ఏమీ మిగలదు. పదవీ విరమణ ప్రయోజనాలు పెద్దగా చేతికి అందవు. వృద్ధాప్యంలో చేతిలో నగదు నిల్వలు లేక ఆర్థికంగా ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుందిచందాదారుడి భవిష్యనిధి ఖాతాలో కనీస నిల్వ 25 శాతం పోను మిగతా నిల్వను వెనక్కి తీసుకునేందుకు అనుమతిస్తూ ఈపీఎఫ్‌వో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా రూ.5 లక్షల విలువ కలిగిన క్లెయిమ్‌లను నేరుగా పరిష్కరించనుంది. అత్యవసర సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ ఖాతా నుంచి నగదు ఉపసంహరణకు ఈపీఎఫ్‌వో అనుమతిస్తోంది.కొనసాగిస్తేనే మేనిబంధనల ప్రకారం ప్రతి నెలా మూల వేతనం, డీఏ కలిపిన మొత్తం నుంచి 12 శాతం ఉద్యోగి వాటాగా వేతనం నుంచి మినహాయించి, ఈపీఎఫ్ ఖాతాలో యాజమాన్యం జమ చేస్తుంది. అంతే మొత్తంలో తన వాటాగా యాజమాన్యమూ చెల్లిస్తుంది. యజమాని వాటా 12శాతంలో... 8.33 శాతం ఈపీఎస్ చందా (భవిష్యత్తులో పింఛను చెల్లింపు కోసం), మిగతా 3.67శాతం వాటాను ఉద్యోగి ఈపీఎఫ్ ఖాతాలోనే జమ చేస్తుంది. అయితే ఉద్యోగులు ఆర్థిక క్రమశిక్షణ, మెరుగైన వడ్డీ ఆదాయం కోసం అదనంగా స్వచ్ఛంద జమ (వీపీఎఫ్) చేసుకోవచ్చు. ఇలా చేసిన జమతో భవిష్యనిధి ఆదాయం పెరగడంతో పాటు ఆ మొత్తంపై వచ్చే వడ్డీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఈపీఎఫ్‌పై 8.25 శాతం వడ్డీ లభిస్తోంది. ఏటా వడ్డీ అసలులో కలుస్తుంది. దీంతో చక్రవడ్డీ తరహాలో ఆదాయం వస్తుంది. ఇలా వచ్చిన మొత్తంపై ఆదాయ పన్ను ఇబ్బందులూ ఉండవు. ఇవన్నీ కలిపితే సుమారు 9.5-10 శాతం వరకు రాబడి వస్తున్నట్లు అనుకోవచు ఉదాహరణకు..ఒక వ్యక్తి 25 ఏళ్ల సమయంలో ఉద్యోగంలో చేరారనుకుందాం. అతని మూల వేతనం, డీఏ కలిపి నెలకు రూ.15,000 ఉంటుంది. ఏటా వేతన పెరుగుదల 5శాతంగా ఉంది. ఆ ఉద్యోగి ఎన్నడూ పీఎఫ్ నిధులు తీసుకోలేదు. ఈపీఎఫ్‌వో చెల్లించే వడ్డీతో కలిపి అతను పదవీ విరమణ వయసు నాటికి (58 ఏళ్లకు) అతని ఖాతాలో రూ.కోటికిపైగా నిధులు ఉంటాయి. అలాగే నెలకు (ప్రస్తుత నిబంధనల ప్రకారం) రూ.7వేల వరకూ పింఛను అందుతుంది. పైగా ఈపీఎఫ్ నిల్వలపై వచ్చే వడ్డీ ఆదాయం, కార్పస్‌నిధి ఆదాయ పన్ను పరిధిలోకి రాదు. ఉద్యోగుల పింఛను నిధి సర్వీసులో ఎలాంటి అంతరాయం ఉండకుంటే రిటైర్మెంట్ తరువాత మెరుగైన ఈపీఎఫ్ పింఛను చేతికివచ్చే అవకాశాలు ఉంటాయి. ఉద్యోగంలో చేరినప్పటి నుంచీ ఈపీఎఫ్ సర్వీసులో అంతరాయం లేకుండా, నగదు ఉపసంహరణ చేయకుండా ఉంటే.. పదవీ విరమణ సమయంలో మెరుగైన నగదు నిల్వను వెనక్కి తీసుకోవచ్చు. అందులో కొంత పోస్టాఫీసు పెద్దల పొదుపు పథకం లేదా, యాన్యుటీ పథకాల్లో జమ చేసుకోవచ్చు. ఆ మొత్తంపై వచ్చే రాబడితో శేషజీవితం ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా గడపవచ్చుచేస్తున్న తప్పులు ఇవీ..కొందరు స్వల్పకాలం పాటు పనిచేసి మధ్యలో ఉద్యోగం మానేస్తున్నారు. రెండు నెలలు ఖాళీగా ఉంటే.. చాలు పీఎఫ్ ఖాతాలో అప్పటికే జమ అయిన మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నారు. ఆర్థిక అవసరాల కోసం అలా చేశారనుకుందాం. కానీ పింఛను నిధి (ఈపీఎస్) మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నారు. దీంతో చందాదారుడి ఖాతాలో నగదు లేకపోవడమే కాదు.. అప్పటి వరకు చేసిన సర్వీసు కాలం తిరిగి సున్నాకు చేరుతుంది. అందుకే ఎట్టిపరిస్థితుల్లోనూ ఈపీఎస్ మొత్తాన్ని ఉపసంహరించ కూడదు. ఈపీఎస్ మొత్తాన్ని ఉపసంహరించకుండా తర్వా త చేరిన సంస్థలోని సర్వీసుకు కలపాలి. దీనివల్ల సర్వీసు కాలం పెరుగుతుంది. దీని ఆధారంగానే పదవీ విరమణ సమయంలో పింఛను ఈపీఎఫ్‌వో లెక్కిస్తుంది. ఈ కాలం ఎక్కువగా ఉంటే.. చేతికి వచ్చే పింఛను పెరుగుతుంది. ఈపీఎస్ సర్వీసులో జమయ్యే నిధి తక్కువగా ఉంటుంది. ఈ తక్కువ మొత్తాన్ని తీసుకుంటే.. చివరికి ఉద్యోగికి పెద్ద నష్టం జరుగుతుం ఏదైనా కంపెనీలో ఉద్యోగం మానేసి కొత్త సంస్థలో చేరిన తర్వాత ఈపీఎస్ సర్వీసుతో కూడిన ఖాతాను కొత్త కంపెనీకి అందించాలి. తద్వారా సర్వీసును కొత్త కంపెనీకి అనుసంధానం చేయడంతో ఈపీఎఫ్ నిల్వలన్నీ ఒకే ఖాతా కిందకు వస్తాయి. ఈపీఎస్ సర్వీసు కాలం నిరంతరాయంగా కొనసాగుతుంది పదవీ విరమణ చేయగానే ఆర్థిక అవసరాలు ఉంటే తప్ప.. పీఎఫ్ ఖాతా నుంచి నగదు ఉపసంహరించుకోవద్దు. ఆ మొత్తాన్ని 61 ఏళ్ల వరకు పీఎఫ్ ఖాతాలో అలాగే పెట్టడం ద్వారా మెరుగైన వడ్డీ లభిస్తుంది. పైగా ఈ వడ్డీ ఆదాయంపై ఆదాయపన్ను ఉండదు ఈపీఎఫ్ ఉపసంహరణల సంఖ్య పెరిగింది. గతంలో వివాహం, ఇంటి నిర్మాణం కోసం ఈపీఎఫ్ కింద కనీసం 5-7 ఏళ్ల సర్వీసు పూర్తిచేసినవారికే అవకాశం ఉంది. కొత్త నిబంధనల కింద ఏడాది అనంతరం ఈ కేటగిరీల్లో నగదు తీసుకోవచ్చు. స్వల్పకాలిక అవసరాలు, ఇతరత్రా కారణాలతో నగదు ఉపసంహరించుకుంటూ వెళ్తే క్లెయిమ్‌ల సంఖ్య పూర్తవుతుంది. కీలకమైన సమయంలో ఖాతాలో నగదు ఉండదు. ఒకవేళ ఉన్నా ఉపసంహరణల సంఖ్య పూర్తి కావడంతో నగదు తీసుకోవడం సాధ్యం కాదు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్




**ముంబై,అక్టోబర్ 17, (మనసులోమాట)** : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం 320 పాయింట్ల లాభంతో 82,350 వద్ద ప్రారంభమైన మన సూచీలు ముగింపు సమయానికి సెన్సెక్స్ 575.45 పాయింట్లు పెరిగి 82,605.43 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 178.05 పాయింట్లు పెరిగి 25,323.55 వద్ద ముగిసింది. ఇవాళ మార్కెట్లు బాగా పుంజుకున్నాయి. అర శాతానికి పైగా లాభపడి, ప్రస్తుతం ఉన్న సానుకూల ఊపును విస్తరించగా, నిఫ్టీ సెషన్‌లో ఎక్కువ భాగం పైకి కదిలింది. అయితే చివరి గంటలో స్వల్ప లాభాల స్వీకరణ కొన్ని లాభాలను తగ్గించింది. రియాలిటీ, ఫైనాన్షియల్స్, మెటల్స్ ముందంజలో ఉన్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు రెం డూ బలమైన మార్కెట్ వెడల్పు మద్దతుతో ఆరో గ్యకరమైన లాభాలను నమోదు చేయడంతో విస్తృ త మార్కెట్ కూడా సానుకూలంగా కొనసాగింది అమెరికా-చైనా వాణిజ్య యుద్ధంలో కొంత ఉపశమనంతో కనిష్ట స్థాయి నుండి రూపాయి తిరిగి పుంజుకోవడం ఈ పెరుగుదలకు దారితీసింది. అదనంగా, ఆదాయాల సీజన్ స్థిరంగా ప్రారంభం కావడం, భారతదేశంపై రేటింగ్ ఏజెన్సీలు తమ సానుకూల దృక్పథాన్ని పునరుద్ఘాటించడం ప్రపంచ వృద్ధ, వాణిజ్య ఉద్రిక్తతల చుట్టూ ఉన్న దీర్ఘకాలిక ఆందోళనలను ఎదుర్కోవడానికి సహాయపడ్డాయి.

## మూడోరోజూ లాభాల్లోనే.. ఆల్‌టైమ్ గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ



**ముంబయి,అక్టోబర్ 17, (మనసులోమాట)** : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. ఉదయం ఐటీ షేర్లలో అమ్మకాలతో స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కార్పొరేట్ ఫలితాలు, విదేశీ మదుపర్ల పెట్టుబడుల రాక వంటి పాజిటివ్ అంశాలతో కాసేపటికే మళ్లీ పుంజుకొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 84,172 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకగా.. నిఫ్టీ కూడా 25,781.50 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని అందుకుంది. బ్యాంక్ నిఫ్టీ 57,828.30 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని చేరిందిసెన్సెక్స్ ఉదయం 83,331.78 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,467.66) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి 484.53 పాయింట్ల లాభంతో 83,952.19 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 124.55 పాయింట్ల లాభంతో 25,709.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటెర్నల్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.46 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4338 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మీ ఇంట సిరులు పండాలి



%దీపావళి.. దీపాల పండగ. కేవలం సంబరాలే కాదు, ఇది ఆర్థిక భవిష్యత్తును ప్రకాశవంతం చేసే ఒక పర్వదినం. మన ఆర్థిక లక్ష్యాలను సమీక్షించి, దీర్ఘకాలిక సంపదను సృష్టించుకునేందుకు అడుగులు వేయొచ్చు. దీపావళి సమయంలో తీసుకునే ఆర్థిక నిర్ణయాలు మీ ఇంట సిరులు పండేలా చేయడమే కాకుండా, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తాయిసిరుల పండగగా పిలుచుకునే దీపావళి కొత్త ప్రారంభాలకు శుభంగా భావిస్తారు. భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాల సాధనకు ఏం చేయాలన్నది నిర్ణయించుకునేందుకు ఇంతకన్నా మంచి ముహూర్తం ఏముంటుంది చెప్పండి. ఈ నేపథ్యంలో ఆర్థికంగా మనం విజయం సాధించేందుకు ఏం చేయాలన్నది తెలుసుకుందాంలక్ష్యాలు స్పష్టంగదీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికకు మొదటి అడుగు మీ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవడం. దీపావళి సమయంలో మీరు 5, 10 లేదా 20 ఏళ్ల తర్వాత ఆర్థికంగా ఎక్కడ డాలనుకుంటున్నారో ఆలోచించండి. ఉదాహరణకు 2030 నాటికి ఇల్లు కొనుగోలు కోసం చేతిలో రూ.40లక్షలు జమ చేయడం, 2040 నాటికి పదవీ విరమణ కోసం రూ.1కోటి నిధిని కూడబెట్టడం ఇలా లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలి. ఈ లక్ష్యాలు కచ్చితంగా, చేరుకునేలా, నిర్ణీత వ్యవధితో ఉండాలి. అప్పుడే మీ పెట్టుబడులు, పొదుపు వ్యూహాలను సమర్థంగా తీర్చిదిద్దుకోవచ్చు.విశ్లేషించండమీ ఆర్థిక పరిస్థితిని లోతుగా అర్థం చేసుకోండి. మీ నెలవారీ ఆదాయం, ఖర్చులు, ఆస్తులు, అప్పులను విశ్లేషించుకోండి. దీపావళి సమయంలో దీనికోసం కొంత సమయం కేటాయిస్తే, మీ ఆర్థిక బలాలు, బలహీనతలు తెలుస్తాయి. ఉదాహరణకు రూ.50,000 సంపాదిస్తూ, రూ.40,000 ఖర్చు చేస్తుంటే, మిగిలిన రూ.10వేలను పెట్టుబడులకు మళ్లించాలి. అనవసర ఖర్చులను గుర్తించి, వాటిని తగ్గించడం ద్వారా మీ ఆర్థిక లక్ష్యాలకు దగ్గర కావచ్చు.అత్యవసర నిధిఅనుకోని ఆర్థిక కష్టాలు ఒత్తిడికి గురిచేస్తాయి. దీని నుంచి బయటపడాలంటే అత్యవసర నిధి ఉండటం తప్పనిసరి. ఈ పండగ వేళ మీ అత్యవసర నిధిని ఒకసారి చూసుకోండి. లేకపోతే దాన్ని ప్రారంభించండి. సాధారణంగా 6-12 నెలల ఖర్చులకు సరిపోయే మొత్తం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మీ నెలవారీ ఖర్చు రూ.30వేలైతే, కనీసం రూ.1.8 లక్షలైనా ఉండేలా చూసుకోండి. ఈ డబ్బును పొదుపు ఖాతా, లిక్విడ్ ఫండ్లు, స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉంచండి. ఇది మీ ఆర్థిక భద్రతకు మూరత్ ట్రేడింగ్ నుంచే మీరూ మదుపు ప్రారంభించండి. వైవిధ్యమైన పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయండి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు, డెట్ ఫండ్లు, బంగారం, స్థిరాస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటిని పరిశీలించండి. ఉదాహరణకు దీర్ఘకాలిక లక్ష్యాల కోసం క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా నెలకు రూ.5,000 ఈక్విటీ ఫండ్లలో పదేళ్ల పాటు మదుపు చేస్తే 12 శాతం సగటు వార్షిక రాబడితో రూ.11,20,179 అయ్యేందుకు వీలుంది.





## వాడపల్లి వెంకన్న ను దర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబరు 17 :** కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ని గురువారం కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ విశిష్టత తెలిపి తీర్థప్రసాదాలు, అందజేశారు. ఆలయంలో నిర్వహించే 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు . అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఈవో, నల్లం సూర్యచక్రధర్ రావు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. జాయింట్ కలెక్టర్ వెంట తాసిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శంకరనారాయణ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి




**తాళ్ళరేవు (మనసులో మాట) అక్టోబరు 17:** తాళ్ళరేవు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న నున్న శంకరనారాయణ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతిల జాబితా లో ఆయనను కాట్రేనికొన మండల అధనపు మండల అభివృద్ధి అధికారి గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాళ్ళరేవు గ్రామ కార్యదర్శి గా పనిచేస్తున్న ఆయన పదోన్నతితో డిప్యూటీ ఎంపీడీవోగా కాట్రేనికొన వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై మరింత భాధ్యత పెరిగిందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానన్నారు. తన పదోన్నతి కి సహకరించి చేయూతనందించి ప్రోత్సహించిన వారందరికి శంకరనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎదురులంకలో చీరమేను సందడి

### మాంసాహార ప్రియులకు పండుగ





**ఐ.పోలవరం (మనసులో మాట) అక్టోబరు 17:** మాంసాహార ప్రియులకు ఎంతో ఇష్టమైన చీరమేను సందడి చేస్తోంది. ప్రతి యేటా ఇలా కనిపించి అలా వెళ్ళిపోయే చీరమేను ఈ ఏడాది మాత్రం విరివిగా లభిస్తోంది. ఐ పోలవరం మండల పరిధిలోని జాతీయ రహదారి చెంతన చీరమేను అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మాంసాహార ప్రియులు పులసల తరువాత అత్యంత ప్రీతిపాత్రంగా భావించే చీరమేను మార్కెట్లో దర్శనం ఇవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అటు అమలాపురం నుంచి ఇటు కాకినాడ వెళ్లే వాహనదారులు ఎదురులంకలో ఆగి మరి చీరమేనును కొనుగోలు చేస్తున్నారు. అయితే ధరలు ఏ మాత్రం తగ్గలేదు. సేరు చేరమేను సుమారు రూ వెయ్యికి పైగా పలుకుతుంది. అయినప్పటికీ ఏమాత్రం ఆలోచించకుండా మాంసాహార ప్రియులు చీరమేనును కొనుగోలు చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో కార్తీకమాసం వస్తుండడంతో చీరమేనుకు మరింత డిమాండ్ పెరిగింది. గత పదేళ్లతో పోలిస్తే ఈ ఏడాది అధికంగా చేరమేను లభించిందని గుత్తిని దీవి గ్రామానికి చెందిన మత్స్యకార మహిళ తిరుమడి లక్ష్మి తెలియజేసింది.

### గోదావరి ముంపునకు గురైన పంటలకు

# నష్టపరిహారం లేనట్లేనా



- విలీన మండలాలలో వ్యవసాయ, రెవిన్యూ అధికారులు ఉన్నారా లేరా
- రైతులలో అనుమానాలు
- ఉన్నదంతా ఊడ్చిపెట్టాం
- ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యం అంటున్న మిర్చి రైతులు...



చల్లకోటి రాంబాబు
మురుమూరు గ్రామం.. (మిర్చి రైతు)



గోదావరి నీటి మునిగి పూర్తిగా ఎండిపోయిన మిర్చి పంట...



రైతు పేరు : చిలకాల రమేష్
నందిగామ గ్రామం, ఎటపాక మండలం

**ఎటపాక (మనసులో మాట) అక్టోబరు 17 :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్లోని విలీన మండలాలు ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు పూర్తిగా పంటలు నష్టపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

వందల ఎకరాలలో మిర్చి పంట పూర్తిగా గోదావరి వరదకు నీట మునిగి పంట మొత్తం పనికి రాకుండా పోయింది. ఒక్కో ఎకరానికి 50వేలకు పైగా ఖర్చు చేసి పంటను వేసుకుంటే ఆ పంట గంగ పాలు కావడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వం మరియు రెవెన్యూ, వ్యవసాయ సంబంధిత అధికారులు మాత్రం ఇంతవరకు ఎక్కడా కూడా పంట నష్టపరిహారం అంచనా వేయడం గాని అసలు వ్యవసాయ సంబంధిత అధికారులు మాత్రం ఇంతవరకు ఎక్కడా కూడా పంట నష్టపరిహారం అంచనా వేయడం గాని అసలు ఈ ప్రాంతంలో గోదావరి ముంపునకు గురయ్యే పొలాలు లేనట్లు వ్యవహరిస్తున్నారు.

**నష్టపోయిన రైతు..**

ఎటపాక మండలంలోని నందిగామ గ్రామంలో సుమారు 8 ఎకరాలు మిర్చి తోటను సాగు చేశాను. ఇటీవల వచ్చిన గోదావరి వరదకు పంట పూర్తిగా గోదావరి నీరు చేరి పంట మొత్తం ఎండిపోయింది. ఒక ఎకరాకు 50వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాను కానీ అది మొత్తం గోదావరిమ్మతో ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నాను. ఇప్పటివరకు వ్యవసాయ మరియు రెవిన్యూ అధికారులు ఒక్కరు కూడా వచ్చి చూసిన పాపాన పోలేదు. ఇప్పటికైనా రైతులను చిన్నచూపు చూడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే విలీన మండలంలో రైతు అనే మాటే వినపడదు.

**పంట నష్టపోయిన మరో రైతు...**

ఎటపాక మండలంలోని మురుమూరు గ్రామంలో 9 ఎకరాల మిర్చి పంటను మరియు రెండు ఎకరాల వరి పంటను సాగు చేశాను. ఇప్పటివరకు సుమారుగా ఎకరానికి 50 నుండి 60 వేల రూపాయల వరకు ఖర్చు చేశాను. కానీ ఇటీవల వచ్చిన గోదావరికి వరదకి పంట మొత్తం నీటిపాలైంది. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి పంట నష్టపరిహారం ఇప్పించాలని లేదంటే మాకు ఆత్మహత్య శరణ్యం. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు వలన అలాగే వచ్చిన గోదావరి మరియు వర్షాలకు పంటను ఆలస్యంగా సాగు చేశాము. అధి కాస్త గోదావరి ముంపులకు గురైంది.

# బాలికల హక్కులు చట్టాలపై అవగాహన

## తాళ్లరేవులో ఘనంగా బాలికా దినోత్సవం



**తాళ్ళరేవు (మనసులో మాట) అక్టోబరు 17:** బాలికలు ఎదుర్కొంటున్న లింగ వివక్షతలను తొలగించేందుకు ఉన్న బాలికల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు తాళ్ళరేవు ఐసిడిఎస్ ఇంచార్జ్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీ దేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమంలో నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ సి డి యస్ ప్రాజెక్ట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి విజయ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అక్టోబరు 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఏటా ఒక అంశంపై అవగాహన కల్పిస్తారని, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సోషల్ వర్కర్ చినబాబు మాట్లాడుతూ బాలికల పై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించిందని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11 న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ లు కనకరత్న%శీ%, నిబావణి, రమణి పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

### న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ

# ఎమ్ ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో నిరసన



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 17 :** ఢిల్లీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ జగ్గంపేటలో ఎంఆర్పిఎస్ నాయకులు నిరసన చేపట్టారు. జగ్గంపేట నియోజకవర్గ ఎంఎస్పి ఇంచార్జ్ దూలపల్లి వెంకటరమణ , జగంపేట టౌన్ అధ్యక్షులు కొత్తపల్లి మోహన్ రావు ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో తహసీల్దార్ కు మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎఫ్ జాతీయ అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రసాద్ మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్జిలతో విచారణ చేయించాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు.చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది.ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాట్లాడుతూ దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి.అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి. అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ కోశాధికారి దారపల్లి సుబ్బారావు , ఎం ఎల్ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం చిట్టిరాజు , ఎంఎస్పి జిల్లా కో ఇన్చార్జ్ మండేటి డేవిడ్ రాజ్ , ఎంఎస్పి మండల అధ్యక్షుడు బారింగల నాగబాబు , ఎంఎస్పి జగ్గంపేట మండల అధ్యక్షులు జుత్తుగ రమణ.జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు వల్లూరి సత్యానందం , ఎంఎస్పి జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సంజీవరావు , తదితరులు పాల్గొన్నారు



### ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై

# రైతు శిక్షణ కార్యక్రమం

**జగ్గంపేట (మనసులో మాట) అక్టోబరు 17 :** జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారిని ఎ.శ్రీ వల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చనితెలిపారు.ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు,పోటాష్ 600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది.చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలోత్రిన్ 2 లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5 లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియచేసారు. మామిడిలో తేనెమంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి

# దోషులను శిక్షించాలి

### మండల ఎంఎస్పి అధ్యక్షులు గర బారపు శ్రీనివాస్ మాదిగ



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 17 :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి చేసిన దోషులను శిక్షించాలని మండల ఎంఎస్పి అధ్యక్షులు గర బారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గోకవరంమండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గరబారపు శ్రీనివాస్ మాదిగ, చాపల సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గోకవరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు తాసిల్దార్ రామకృష్ణ ను కలిసి వినతి పత్రం ఇచ్చి దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా తరాలు మారిన తలరాతలు మారటం లేదని, ప్రభుత్వాలు మారిన దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి అని ఇటువంటి దాడులు మళ్లీ పునరువృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని, కాపాడాలని ప్రజాస్వామ్యం పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు ములపర్తి నాగేశ్వరరావు మాదిగ, బొడ్డపాటి వీర చంద్ర మాదిగ, మద్దాల శ్రీను మాదిగ, జగ్గారపు చిరంజీవి మాదిగ, గంగాధర్ మాదిగ, రాజేష్ మాదిగ, రాములు మాదిగ, అరసాల జాన్ ప్రసాద్ మాదిగ, మోహన్ మాదిగ, బాతు ఆనంద్ మాదిగ, బొద్దాని రాము మాదిగ, పైడిమల్ల అప్పారావు మాదిగ, డేవిడ్ మాదిగ, బాపిరాజు మాదిగ, శ్రీను మాదిగ, చీకట్ల నాని మాదిగ, చిన్ని మాదిగ, రాజు మాదిగ, కాంతరాజు మాదిగ, సింహాద్రి మాదిగ, శేఖర్ మాదిగ, చింతాటి ఏసు మాదిగ, చిన్ని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్యలో ఈఈఈ, ఈ.సి.ఇ విభాగాలలో

# రెండురోజుల వర్క్ షాప్



**గండేపల్లి (మనసులో మాట) అక్టోబరు 17 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో డిజైన్ అండ్ సిములేషన్ ఆఫ్ పవర్ ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్ " అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డా. ఎన్. జయరామ్, డీన్ (అకాడెమిక్ అఫైర్స్), ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్ హాజరై విద్యార్థులకు పవర్ ఎలక్ట్రానిక్స్ సర్క్యూట్ డిజైన్ మరియు సిమ్యులేషన్ పై విలువైన సమాచారం మరియు సూచనలు అందించారు.ప్రో-వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్ విద్యార్థులకు పవర్ సిస్టమ్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర గురించి వివరించగా, విభాగాధిపతి డా. మానం రవీంద్ర పవర్ సిమ్యులేషన్ సర్క్యూట్ల అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రో-వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్, డీన్ (అడ్మిన్) డా. వై.కె.ఎస్. సుబ్బారావు, విభాగాధిపతి డా. మానం రవీంద్ర, కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసరావు,, ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.అలాగే ఆదిత్య యూనివర్సిటీ ఈ సి ఈ విభాగంలో రెండు రోజుల వర్క్ షాప్ ఆదిత్య యూనివర్సిటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అడ్వాన్సు డిజిటల్ డిజిటల్ అండ్ ఓరియెంటేషన్ ఆన్ ది సెమీకండక్టర్ ఇండస్ట్రీ అనే అంశంపై వర్క్ షాప్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా సి హెచ్ . హేమంత్, లీడ్ డిజైన్ ఇంజనీర్, కాడెన్స్ డిజైన్ సిస్టమ్స్, హాజరై విద్యార్థులకు సెమి కండక్టర్ ఇండస్ట్రీ లో ఉండే ఉద్యోగ అవకాశాలు గురించి మరియు వెరీ లాగ్ ఉపయోగించి డిజిటల్ సిస్టం డిజైనింగ్ చేసే విధానం తెలియచేసారు.ప్రో-వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్ విద్యార్థులకు రాబోయే రోజుల్లో సెమి కండక్టర్ ఇండస్ట్రీ లో పాత్ర గురించి వివరించగా, విభాగాధిపతి సి హెచ్ జానకి దేవి వివిధ రంగాల్లో సెమికండక్టర్ టెక్నాలజీ అభివృద్ధి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రో-వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్, డీన్ (అడ్మిన్) డా. వై.కె.ఎస్. సుబ్బారావు, డీన్ అకాడెమిక్స్ డా. పి.ఎస్.వి.వి. ఎస్. రవి కుమార్, విభాగాధిపతులు సి హెచ్ జానకి దేవి మరియు డా. ఆర్.వి.వి. కృష్ణ, కోఆర్డినేటర్. కె చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అమలాపురం ఇన్చార్జి తహసీల్దారు గా దివాకర్

**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 17:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం ఇన్చార్జి తాహసిల్దార్ గా సీనియర్ రెవెన్యూ అధికారి వాసు దివాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఉప్పలగుప్తం తహసీల్దారుగా పనిచేస్తున్నారు .అమలాపురంలో ఇటీవల జరిగిన ఎసిబి రైడ్ లో ఇక్కడ తాజసిల్దార్ గా పనిచేసిన అశోక్ ప్రసాద్ ఏసీబీ రైడ్ లో పట్టుబడటంతో వాసు దివాకర్ ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉండగా గురువారం అమలాపురం తాహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ రైడ్ లో పట్టుబడిన అశోక్ ప్రసాద్ ను రెండో రోజు శుక్రవారం ఆయన ఇంటి వద్ద ఏసీబీ అధికారులు అక్రమ ఆస్తులు కోసం దర్యాప్తు చేపట్టారు.

## ఆత్రేయపురం తహసీల్దారు కి పదోన్నతి



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబరు 17:** ఆత్రేయపురం తహశీల్దార్ గా పనిచేయుచున్న టి. రాజేశ్వరరావు డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి పొందినట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ. డిప్యూటి తహశీల్దార్ ఆర్. డి. రామచంద్రమూర్తి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. భాను, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు, రేషన్ షాపు డీలర్లు అభినందనలు తెలిపారు.

## సంపూర్ణ జీవితానికి ఆధ్యాత్మికతే శరణ్యం

**- పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** మనిషి సంపూర్ణ జీవితానికి ఆధ్యాత్మిక మార్గమే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆధ్యాత్మిక జీవనమే శరణ్యంగా మనిషి తన జీవితాన్ని మార్చుకోవాలని హితవు పలికారు. ఆధ్యాత్మిక పక్ష పత్రిక 'శ్రీ సన్నిధానం ' దీపావళి సంచికను శుక్రవారం సాయంత్రం మంత్రి దుర్గేష్ తన నివాసంలో ఆవిష్కరించారు. రెండు దశాబ్దాలుగా వీరేశలింగం పాఠశాలలో క్రీడల ఉపాధ్యాయునిగా పనిచేసిన కాళ్ళ రామారావు జీవన కథనాన్ని ప్రత్యేకంగా ప్రజలలోకి తీసుకు వెళ్ళడాన్ని ఈ సందర్భంలో మంత్రి దుర్గేష్ ప్రస్తావిస్తూ మానవ జీవితంలో ఆటలకు ఎంత ప్రాధాన్యత ఉందో ఆధ్యాత్మిక రంగానికీ అంతటి ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడలతో పాటు దేశంలోని అన్ని పుణ్య క్షేత్రాలు దర్శించిన పుణ్యశీలి కాళ్ళ రామారావు అంటూ దుర్గేష్ అభినందించారు. వీరేశలింగం పాఠశాలలో మరో ఇద్దరు పీఈటీలతో కలిసి పనిచేసిన రామారావు ప్రతి సంవత్సరం ఇరవైకి మించకుండా షీల్డులు తీసుకురావడం సామాన్యం కాదన్నారు. వీరేశలింగం ఖ్యాతిని ఇనుమడింప చేయడంలో కాళ్ళ రామారావు మాష్టారు కృషి ఘనసీయమని మంత్రి దుర్గేష్ అన్నారు బందారు ఆనంద్, గాలి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లిక్కర్ వ్యాపారంలో టీడీపీ నేతలు

- అక్రమ మద్యం వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేస్తున్న వైనం
- నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబుపై వెంటనే చర్య తీసుకోవాలి
- ఎమ్మెల్యే వాసుని బర్తరఫ్ చేయాలి
- నకిలీ మద్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- ఎక్సైజ్ అధికారులు ప్రేమేయంపై కూడా విచారణ చేయాలి
- జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాజీ ఎంపీ భరత్





**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** అక్రమ లిక్కర్ వ్యాపారంలో రాజమండ్రి టీడీపీ నేతల తీరును వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఎండగట్టారు. చర్యలకు డిమాండు చేశారు. ఈ మేరకు శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకుని, కొద్దిసేపు భైఠాయించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బీఎం మురళీకృష్ణకు..రాజమండ్రిలో అక్రమ లిక్కర్ వ్యాపారంలో టీడీపీ నేతల తీరుపై ఫిర్యాదు చేస్తూ, చర్యల కోసం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో టీడీపీ నేతల కనెక్షన్లతో మద్యం అక్రమంగా జరుగుతోందని ఆయన ఆరోపించారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని భరత్ విమర్శించారు. ఈ వ్యవహారంలో టీడీపీ ఎమ్మెల్యేను భర్తరఫ్ చేయాలని సీఎం చంద్రబాబును డిమాండు చేశారు. మద్యం దుకాణదారులతో ఫోన్లో మాట్లాడిన నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఏయే బ్రాండ్లకు ఎంతెంత వసూలు చేయాలో నిర్ణయించు కుంటున్నారని, ఆ బ్రాండ్లు ఏంటో బయట పెట్టాలన్నారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని లిమిటెడ్ కంపెనీగా మార్చేస్తున్నారని ఆయన విమర్శించారు. అక్రమాలకు బైలా రాసుకోవాలని అనుకోవడం దారుణమన్నారు. నకిలీ మద్యం తాగి జీఎస్ఎల్ ఆసుపత్రిలో ముగ్గురు యువకులు మృతిచెందారని, అందుకే రాజమండ్రిలో చెలామణి అవుతున్న నకిలీ మద్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని భరత్ డిమాండు చేశారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్ని కేసులు ఇవ్వాలో కూడా టీడీపీ నేతల ఆధ్వర్యంలో సిండికేట్ నిర్ణయం చేస్తోందని అన్నారు. అందుకే ఎక్సైజ్ అధికారులు ప్రమేయం పై కూడా విచారణ చేయాలని భరత్ డిమాండు చేశారు.

# ఆ వాయిస్ నాది కాదు... అది ఫేక్!

- ఖబడ్దార్ భరత్.. దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు
- ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశా
- దర్యాప్తు చేస్తే నిజానిజాలు వెల్లడవుతాయి
- మద్యం వ్యాపారులతో నేను మీటింగ్ పెట్టినట్లు నిరూపించగలరా..?
- కేవలం టీడీపీ మీద కక్షతోనే నాపై భరత్ ఫేక్ ఆడియోలు... వీడియోలు
- గతంలోనూ పెద్ద నాయకుల ఫేక్ వీడియోలు ఇలాగే పెట్టారు
- నా ఎదుగుదలను చూసి ఓర్వలేక కుట్ర చేశారు
- చంద్రబాబు, లోకేష్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళుతున్నా
- స్పష్టం చేసిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు



**రాజమండ్రి (మనసులో మాట) అక్టోబరు 17:** మద్యం వ్యాపారులతో మాట్లాడినట్లుగా వైరల్ అవుతున్న వాయిస్ తనది కాదని, అది ఫేక్ అని నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు స్పష్టం చేశారు. ఈ మధ్య ఏఐతో నకిలీ వీడియోలు, వాయిస్ లు సృష్టిస్తున్నట్లు చూస్తున్నామని ఇది కూడా అలాంటిదేనని అన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. స్థానిక పాత సోమాలమ్మ పుంత రోడ్డులోని శ్రీకన్య ఇన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్యాప్తు చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. మద్యం వ్యాపారులతో తాను మీటింగ్ పెట్టినట్లు నిరూపించాలని సవాల్ చేశారు. తనకు లిక్కర్ షాపులు లేవని, మద్యం వ్యాపారులతో మాట్లాడాల్సిన అవసరం లేదని, కేవలం తన ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డుకోవడానికే మాజీ ఎంపీ భరత్ ఫేక్ వీడియోలు, వాయిస్ లు చూపిస్తున్నారని, ఖబడ్దార్ భరత్ అని మజ్జి రాంబాబు అన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తిట్టినట్లు ఒక ఫేక్ ఆడియోను భరత్ సృష్టించారని, ఆయనకు ఇలాంటివి అలవాటేనని రాంబాబు అన్నారు. తనకు మద్యం షాపులు లేవని, ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి టీసుకెళ్తున్నానని, ఎమ్మెల్యే వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అలాగే టీడీపీలోని అందరి నాయకులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. నగరంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న తూర్పు కాపు సంఘం కార్యదర్శిగా చాలా ఏళ్ళు పనిచేసి, ఇపుడు అధ్యక్షుడిగా ఉన్నానని, ఎక్కడా తప్పు చేయలేదని మజ్జి రాంబాబు అన్నారు. ఇయ్యపు కూర్మారావు, రౌతు సూర్యప్రకాశరావు వంటివాళ్ళు ఉల్లిపాయల వ్యాపారం చేసి ఎదిగారని, తాను కూడా అదే వ్యాపారం చేస్తున్నానని అన్నారు. ఈ వ్యాపారాన్ని కించపరిచేలా మాట్లాడడం భరత్ కి తగదన్నారు. బహుశా వైసీపీ సిటీ ప్రెసిడెంట్ గా భరత్ ఉండటం, అందుకు సమానమైన టిడిపి నగర అధ్యక్షుడిగా తాను ఉండటంతో తట్టుకోలేక కుట్ర చేసినట్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నా వెనుక ఎవరో ఉన్నారని చెప్పడం చూస్తుంటే మొత్తం టీడీపీ మీద కక్షతోనే భరత్ అభియోగం చేస్తున్నట్లు అర్థం అవుతోందని రాంబాబు అన్నారు. కావాలని కొంత మందిని కోవర్టులుగా కూటమి పార్టీల్లోకి పంపించి పబ్బం గడుపుకోవాలని భరత్ చూస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రతిపక్షం అంటే హుందాగా ఉండేదని ఆయన సోదాహరణంగా ప్రస్తావించారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాస్యం ప్రసాద్, ఈతలపాటి రవి, బొర్రా చిన్ని, సలాది ఆనంద్, బంగారు నాగేశ్వరరావు, యర్రంశెట్టి రాజ్ కుమార్, ఆడారి లక్ష్మీ నారాయణ, దుద్దేటి నాగేంద్ర, కడియాల వాసు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నా అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 17 :** వాడపల్లి వెంకన్న ఆలయంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఎనిమిదో రోజు జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పాల్గొని తిలకించారు. ఆయనకు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ఆలయ విశిష్టత తెలిపి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయల జగన్నాథం, ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షులు ముదునూరు అంబర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు

# సర్వం సిద్ధం

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 17 :** స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించారు. నేషనల్ హైవే కి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇక్కడికి వచ్చే వెహికల్స్ కు పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని రేపు ఎమ్మెల్యే నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వేలాదిమంది అభిమానులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని నవీన్ తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, భూపాలపట్నం ప్రసాద్, తూము కుమార్, ముంగ్ర ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి కళాశాల లో ఉచిత కంటి పరీక్షల శిబిరం





**గండేపల్లి (మనసులోమాట) అక్టోబరు 17 :** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్, యన్ సీసీ విభాగాలు మరియు అంజు ఐ కేర్ కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించామని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు యన్ సీసీ విభాగాల వారు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరానికి డా డి తేజేష్ వర ప్రసాద్,డా ఎ అంజలి మరియు డా యస్ ఎ అబ్దుల్ కలామ్ అంజు ఐ కేర్ కాకినాడ వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ లో ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 17 :** మత్తుమందు లేకుండా శస్త్రచికిత్స అసాధ్యం - కిమ్స్ ఆస్పత్రి డీన్ డా. ఆనంద్ ఆచార్య అన్నారు. శుక్రవారం కిమ్స్ హాస్పిటల్ లో ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మత్తు మందు లేకుండా ఆధునిక శస్త్రచికిత్స అసాధ్యమని, దీని ఆవిష్కరణ వైద్య శాస్త్రంలో ఒక ముందడుగు అని కిమ్స్ వైద్య కళాశాల డీన్ డా.ఆనంద్ ఆచార్య తెలిపారు. 1846లో అక్టోబరు 16న ఈథర్ అనస్థీషియా పై మొదటి విజయవంతమైన ప్రదర్శనను జరిపిన దానికి గుర్తుగా "ప్రపంచ అనస్థీషియా దినోత్సవం" జరుపుకుంటున్నామని, మత్తు మందు ఆవిష్కరణ నొప్పి-రహిత శస్త్రచికిత్సను సాధ్యం చేయడం ద్వారా వైద్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.సుబ్బారావు తెలిపారు. మత్తు మందు ఆవిష్కరణ శస్త్రచికిత్సను క్రూరమైన ప్రక్రియ నుండి మానవీయ అభ్యాసంగా మార్చింది, రోగి సౌలభ్యం, ఫలితాలను గణనీయంగా మెరుగుపరిచింది అని, ప్రముఖ మత్తు వైద్యులు డా.గోపాల కృష్ణ తెలిపారు. ప్రాణాలను రక్షించే శస్త్రచికిత్సలో మత్తువైద్యులు రోగి భద్రతను నిర్ధారించి నొప్పిని నిర్వహిస్తారు మరియు ప్రక్రియలకు ముందు సమయంలో, తర్వాత కీలకమైన విధులను నిర్వహిస్తారని, ప్రముఖ మత్తు వైద్యులు డా. వై వి రావు తెలిపారు. "ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో అనస్థీషియాలజీ" అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రముఖ మత్తు వైద్యులు, మెడికల్ డైరెక్టర్ డా. హరి కిరణ్ వర్మ తెలిపారు. ప్రపంచ అనస్థీషియా దినోత్సవం జరుపుకోవడం ద్వారా రోగి భద్రత, నొప్పి నిర్వహణ మరియు క్రిటికల్ కేర్‌లో మత్తు మందు, మత్తువైద్యుల కీలక పాత్ర గురించి అవగాహన పెంచడం తమ లక్ష్యమని ప్రముఖ మత్తు వైద్యులు డా. డాట్ల శరణ్య తెలిపారు. ఈ సందర్భముగా కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు , ఎం.డి. రవి కిరణ్ వర్మ, కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య, మత్తు వైద్యుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మత్తు వైద్యులు, మత్తు విభాగ పి.జి. వైద్య విద్యార్థులు, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**కాజులూరు మనసులో మాట అక్టోబర్ 17 :** విద్యుత్తు సరఫరా లో ఏర్పడుతున్న అంతరాయాలను తొలగించేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఉదయభాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆర్యవటం సబ్ స్టేషన్ లో ఉదయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కే వీ ఫీడర్స్ లో గల ఏరియా గ్రామాలు బందనపూడి, మొగలి పాలెం, శలపాక, తనుకువాడ, శీల, ఒంటితాడి, మంజేరు, టి మామిడాడ, గొర్రి పూడి, పెనుమల్ల, అంద్రంగి, తనుమల్ల, పెడపాటి గరువు, పెద్దాపురప్పాడు, యండమూరు, విజయరాయుడుపాలెం , జగన్నాథగిరి గ్రామాల గృహ విద్యుత్ వినియోగ దారులకు, ఆక్వా మరియు ఇండస్ట్రియల్ ఏరియా లకు సబ్ స్టేషన్ అభివృద్ధి పనులు భాగంగా సప్లై నిలిపివేయిదురు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## చింతలపూడిలో నాటు సారా సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 17 :** చింతలపూడి మార్కెట్ యార్డ్ సమీపంలో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు.ఒక వ్యక్తి వద్ద నుంచి 1 లీటరు నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు అబ్దుల్ ఖలీల్, జగ్గారావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ కు ఇద్దరు విద్యార్థులు




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** "క్వాంటమ్ ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్స్ అండ్ ఛాలెంజెస్ "అనే అంశంపై జిల్లా స్థాయిలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ సెమినార్ లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ ఎస్ నెహ్రూ తెలిపారు. మొత్తం 38 మంది విద్యార్థులు, 19 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుతుకులూరు విద్యార్థి పీ కార్తికేయ వరప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండ్రాజవరం విద్యార్థి వీఎస్ఎస్ విగ్నేష్ లు నేడు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి సెమినార్ లో పాల్గొంటారన్నారు. విజేతలను జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఎస్ సుభాషిణి, సీఎంఓ శ్రీనివాసరావు అభినందించారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

### రూ 17000 నగదు స్వాధీనం

### ట్రైనీ ఎస్ఐ నాగమణి



గోకవరం (మనసులో మాట), అక్టోబరు 17 : గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తో గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్ సూచనల మేరకు ట్రైనీ ఎస్ ఐ పి నాగమణి తన సిబ్బంది తో పేకాట స్థావరం పై దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 17000/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ట్రైనీ ఎస్ ఐ పి నాగమణి తెలిపారు.

మండలంలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు, బొమ్మ బోకు, ఆన్లైన్ బెట్టింగ్లాంటి జూదాలు నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు . అలాగే ఎవరైనా మండల లోని అసాంఘిక కార్యకలాపాల సమాచారం నేరుగా గోకవరం ఎస్ ఐ 9440904830 ఫోన్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## అవాంఛనీ సంఘటనలు జరగకుండా కంట్రోల్ రూమ్ కలెక్టర్



**ఏలూరు, అక్టోబర్ 17 (మనసులో మాట)** జిల్లాలో దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి శుక్రవారం తెలిపారు.ఈనెల 18వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు జిల్లా కలెక్టరేట్ లో 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని, ఎక్కడైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సహాయం కోసం 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే వెంటనే సిబ్బంది నమోదు చేసుకుని సహాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

### ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధన తోపాటు మౌలిక సదుపాయ కల్పన లక్ష్యాలలో

# కీలక భూమి పోషించాలి

## జెసి టి నిశాంతి




**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 17:** నూతనంగా నియమితు లైన ఉపాధ్యాయులు పాఠ శాలల అభివృద్ధికి మౌలిక సదుపా యాలు కల్పన కు నాణ్యమైన విద్యాబోధన వంటి లక్ష్యాలలో కీలక భూమిక పోషించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు మెగా డీఎస్సీ 2025 లో నూతనంగా నియమి తు లైన ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి పరిచయ కార్యక్ర మం డీఈవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఉపాధ్యాయుల జీవితంలో నేడు ఒక మైలురా యని ఈరోజు నుండి గుణాత్మక విలువలు నాణ్యమైన విద్యా భ్యాసన ద్వారా మన జిల్లాను విద్యా రంగంలో రాష్ట్రస్థాయిలో అగ్ర బాగామిగా నిలపాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులకు నైతిక విలువ లుతో కూడిన ఉన్నత విద్యా భ్యాసం చేపట్టి ఉన్నత శిఖరాలు అధి రోహించేలా కీలక భూమిక పోషించాలన్నారు. జిల్లా స్థాయి లో సమగ్రంగా విద్యా ప్రమాణా లను ఆధునిక సాంకేతికతతో జోడించి ఉత్తమ భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని నూతన ఉపాధ్యా యులకు పిలుపు నిచ్చారు. కొత్తగా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు విద్యా భివృద్ధికి ప్రధాన ప్రేరణగా ఈ పరిచయవేదిక నిలుస్తుందన్నా రు.తరగతి గదిలో విద్యార్థులు చురు కుగా పాల్గొని విద్యను నేర్చుకునేలా విద్యాభ్యాసన పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. విద్యార్థిని విద్యా ర్థులలో ప్రశ్నిం చే తత్వాన్ని ఆలోచన జ్ఞానాన్ని అలవ ర్చాలన్నారు. తద్వారా విశ్లేషణా సామర్థ్య%శీ% మెరుగుప డుతుందన్నారు.పాఠ్య ప్రణాళిక, బోధనా వ్యూహాల ప్రణాళికలతో ఉత్తమ విద్యా ప్రమాణాలు అల వర్చాలన్నారు.ప్రతి పాఠానికి స్పష్టమైన లెర్నింగ్ అవుట్ కమ్స్ ఉండేలా పాఠ్య ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు పాఠశాల విద్యా క్యాలెండర్ను అనుసరించి సమగ్రమైన విద్యా బోధన ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.స్మార్ట్ క్లాస్రూమ్లు, డిజిటల్ టూల్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వనరులను బోధనలో విని యోగిస్తూ మెరికల్లాంటి భావి భారత పౌరులను తీర్చిదిద్దాల న్నారు. ఆన్లైన్ లెర్నింగ్ ప్లాట్ఫార్ములు విద్యార్థుల ఆసక్తిని పెంచుతాయన్నా రు.క్లాస్రూమ్ మేనేజ్మెంట్ విద్యార్థి అభివృద్ధికి తోడ్పడేలా పాటుపడాలన్నారు.క్రమశిక్షణా వాతావరణం ప్రోత్సాహక తరగతి వాతావరణం కనిపిం చాలన్నారు. ఆర్డీవో కే మాధవి వ్యక్తిగత విద్యార్థి అభిరు చులు, సామర్థ్యాల ను గుర్తించి మార్గ నిర్దేశం చేయాలన్నారు. తల్లి దండ్రుల సమావేశాలు నిర్వ హించి విద్యార్థుల విద్యాభ్యాస పురోగతిపై పరస్పర చర్చలు సాగించాలన్నారు. ఇది పాఠ శాల-తల్లిదండ్రుల అనుబం ధాన్ని బలోపేతం చేస్తుంద న్నారు. వినూత్న బోధనా వ్యూహాలు, పరిశోధన పద్ధతులు అవలంబింపజేయాలన్నారు శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని నైపుణ్యాలను నిరంతరం నవీకరించాలన్నారు . విద్యా ర్థుల్లో జాతీయ విలువలు, సామాజిక బాధ్యతా గుణాలు పెంపొందించేలా తర్ఫీదును ఇవ్వాలన్నారు. పాఠశాల పరి శుభ్రత, పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థుల భాగ స్వామ్యాన్ని పెంచాలన్నారు. బాల బాలికలలో అభ్యసన సంస్కృతినీ అలవర్చేలా, ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత విద్యా నైపుణ్యా లను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలన్నారు. వర్క్షాపులు, వెబినార్లు, శిక్షణా తరగతుల్లో పాల్గొనడం ద్వారా నూతన పద్ధతులు నేర్చుకుని ఆధునిక యుగానికి తగినట్లుగా విద్యాబోధన చేయాలని సూచిం చారు ఆధునిక యుగంలో ఉపాధ్యాయుల పాత్ర బహు ముఖంగా, సమాజం మారుతున్న అవసరాలకు అనుగుణంగా విస్తరించింద న్నారన్నారు. ఉపాధ్యాయుడు కేవలం బోధకుడు మాత్రమే కాకుండా మార్గదర్శి, సాంకేతిక నిపుణుడు, సామాజిక మార్గనిర్దేశకుడు వ్యక్తిత్వ వికాసానికి ప్రేరకుడిగా ఉపాధ్యాయులు మారా లన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష ప్రసంగిస్తూ ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పే వాడి పాత్రలో లేకుండా విద్యా ర్థులు స్వ తంత్రంగా ఆలోచించేలా స్ఫూర్తి కలిగించే మార్గదర్శిగా ఉండా లన్నారు.ప్రాజెక్ట్ ఆధారిత, అనుభవాధారిత పాఠాలు ఇవన్నీ ఆధునిక విద్యకు మూలమన్నారు.డిజిటల్ యుగంలో ఉపా ధ్యాయులు స్మార్ట్ బోర్డులు, ఆన్లైన్ కోర్సులు, యాప్లు, వీడియోల ద్వారా బోధనను మరింత అర్థవంతంగా చేయడం నేర్చుకోవాలన్నారు. టెక్నాలజీ పట్ల అవగాహన, దానిని సమర్థంగా విని యోగించే సామర్థ్యం ఇప్పుడు ఒక ఉపాధ్యా యునికి తప్పని సరన్నారు నైపుణ్యం సృజనాత్మకత ఆలోచనా స్వేచ్ఛఆధునిక ఉపాధ్యాయుడు విద్యా ర్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపు ణ్యాలను ప్రోత్సహించాల న్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడగడం, ప్రయోగాలు చేయడం, తమ అభిప్రా యాలు వ్యక్తపరచడం ప్రోత్సాహించా లన్నారు. ఈ ప్రక్రియ విమ ర్శాత్మక ఆలోచనకు పునాది వేస్తుందన్నారు .సామాజిక బాధ్యత విలువల బోధన తరగతి గదిలో మాత్రమే కాకుండా సమాజానికి ఉపాధ్యాయుడు తార్కికత, నైతికత, దేశభక్తి విలువలను బోధించే బాధ్యత కూడా వహించాలన్నారు. పౌర విలువలు, పర్యావరణ అవగాహన, సామాజిక ఐక్యత వంటి అంశాలలో ఉపాధ్యా యుని పాత్ర మరింత ప్రాము ఖ్యాన్ని పొందిందన్నారు. విద్యా శాఖ ఆర్జెడి జీ నాగమణి మాట్లా డుతూ నేటి ఆధునిక యుగంలో ఉపాధ్యాయుడు కూడా నిరంతరం నేర్చుకో వడం, సాంకేతికతకు అప్ డేట్ కావడం అత్యవసరమ న్నారుఆధునిక ఉపాధ్యా యుడు సమాజ నిర్మాణం లో కీలక స్తంభమని, బోధ కుడిగా మాత్రమే కాకుండా ప్రేరణదాత, మార్గదర్శకుడు, సాంకేతిక మార్పుల మధ్య దారి తప్పకుండా నడిపే జ్ఞానపూర్ణ నాయ కుడిగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, జిల్లా ఉప విద్యా శాఖ అధికారి జి సూర్య ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

### రాజమండ్రి షాపింగ్ ఉత్సవ్ లో

# ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్



- వారాంతరంలో కుటుంబ సమేతంగా రాజమండ్రి ఉత్సవ్‌కి విచ్చేయండి!
- మరో రెండు రోజుల పాటు ఉత్సవ్ ప్రదర్శన
- ప్రదర్శనకు రండి లక్కీ డిప్ లో పాల్గొనండి
- జాయింట్ కమిషనర్ బీ సుధాకర్

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** సూపర్ జీఎస్టీ సంస్కరణలు పారదర్శకత, పొదుపు, వృద్ధిని కలిపిన ప్రజల మేలుకై రూపొందించిన సంస్కరణల ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేరవేయడం మనందరి బాధ్యత అని జాయింట్ కమిషనర్ బీ సుధాకర్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పందిరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన "రాజమహేంద్రవరం ఉత్సవ్"లో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జాయింట్ కమిషనర్ బీ సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సూపర్ జీఎస్టీ సంస్కరణలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించే దిశగా రాజమండ్రి ఉత్సవ్ అక్టోబరు 14 నుంచి 19 వరకు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. జీఎస్ టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన పొందే లాభాలు ప్రతి ఇంటికీ ఉపయోగ కరమవుతాయని, ప్రజల్లోకి ఈ సమాచారాన్ని విస్తృతంగా తీసుకెళ్లడం కోసం అవగాహన కల్పించడం కోసం ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా పునరుత్పాదక ఇంధన పరికరాలపై పన్ను రేట్లు 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించబడటం రైతులు, గృహ యజమానులు, చిన్న వ్యాపారులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనాన్ని అందిస్తోందని ఆయన తెలిపారు. ఈ సంస్కరణల వల్ల సౌర పంపులు, పైకప్పు సౌర వ్యవస్థలు, బయోగ్యాస్ యూనిట్లు, విండ్ ఎనర్జీ పరికరాలు మరింత సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చి పరిశుభ్రమైన శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. రైతులకు డీజిల్ రహిత నీటిపారుదల దిశగా పెద్ద ఊతం లభిస్తోందని, మహిళా స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జీలు), రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓ లు) సమూహ సోలార్ ప్రాజెక్టులలో పాల్గొనేలా ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. "గ్రీన్ టెక్ – లీన్ ట్యాక్స్: కేవలం 5 శాతం జీఎస్టీ" అనే ట్యాగ్‌లైన్‌తో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సంస్కరణలు క్లీన్ ఇండియా, స్వచ్ఛ భారత్, విక్షిత్ భారత్ విజన్‌లకు బలమైన మద్దతునిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం షాపింగ్ ఉత్సవ్ పందిరి ఫంక్షన్ హాల్, ఆనంద్ రీజెన్సీ వద్ద ఈ నెల 14 నుండి 19వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రదర్శనలో ప్రజల భాగస్వామ్యం ప్రశంసనీయం అన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో శనివారం, ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రదర్శనను తప్పక సందర్శించాలని లక్కీ డిప్ లో పాల్గొనండి అని ఆయన ప్రజలను కోరారు.

**ఎస్జీఎస్ఎస్ ద్వారా పన్ను భారం తగ్గింపు ప్రజల ఉపశమనం..**

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ (ఎస్జీఎస్ఎస్) ద్వారా ప్రభుత్వం సాధారణ ప్రజలపై పన్ను భారం గణనీయంగా తగ్గించిందన్నారు. గతంలో పునరుత్పాదక ఇంధన పరికరాలు, గృహ వినియోగ సౌర పంపులు, ఇన్వర్టర్లు, ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ యూనిట్లు, బయోగ్యాస్ ప్లాంట్లు వంటి వస్తువులపై 12 శాతం జీఎస్టీ వసూలు చేయబడేదని, ఇప్పుడు 5 శాతానికి తగ్గించేస్తున్నారు. అదే విధంగా, మట్టి పాత్రలు, చిన్న వ్యాపారుల చేతి లవృత్తి ఉత్పత్తులు, గృహ వినియోగ ఉపకరణాలు వంటి అవసరమైన వస్తువులపై కూడా పన్ను తగ్గింపు జరిగింది. ఈ మార్పులు పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రత్యేకంగా లాభకరంగా ఉంటుందని తెలిపారు రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారులు, గృహ యజమానులు తక్కువ ధరలో శాశ్వత, పర్యావరణ హితమైన వస్తువులు, సౌర పరికరాలు, విద్యుత్తు ఉపకరణాలను పొందగలుగు తున్నారు. దీని ద్వారా ఆర్థిక భారం తగ్గి, పునరుత్పాదక ఉత్పత్తుల విస్తరణకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్సెస్ శాఖ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాయి రామ్, అల్కాట్ గార్డెన్ అసిస్టెంట్ కమిషనర్ ఏవీ శ్రీనివాస్, జీఎస్టీ ఆఫీసర్ హుస్సేన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.






### కల్తీ ఆహారం తో

# ప్రజలు ఇక్కట్లు

- నిఘా పెట్టని ఫుడ్ సేఫ్టి అధికారులు
- తూతు మంత్రం గా దాడులు



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 17:** జీవన శైలి లో వచ్చిన మార్పులతో ఆహారపు అలవాట్లు కూడా చాలా వరకూ మారిపోయాయి. ప్రస్తుతం ఉరుకులు, పరుగులు జీవితం తో చాలా మంది ఇంటి భోజనం కంటే హోటళ్లు, ధాబాలు, రెస్టారెంట్ లు, బేకరీ ఫుడ్ కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక వారాంతాల్లో చాలా మంది కుటుంబాలతో సహా బయటకు వెళ్లి బిర్యానీ లు, స్పైసి ఆహారం తినేందుకు ఇష్టపడుతున్నారు. కానీ హోటళ్ళ నిర్వాకులు మాత్రం డబ్బులు తీసుకొని ఆహారం పేరుతో అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారు. నిల్వ ఉన్న పదార్ధాలు, పలు రసాయనాలతో చేసిన వంటకాలు వడ్డిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. గత కొన్నాళ్లు గా డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో కల్తీ ఆహార పదార్థాల దందా విచ్చలవిడిగా సాగుతోంది. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు, మిర్చి బండ్లు, పానీపూరి బండ్లు విపరీతంగా పెరిగిపోయినా, వాటి నాణ్యత, పరిశుభ్రత పై పర్యవేక్షణ కొరవడింది.

**అడ్డాలుగా మారిన దాబాలు:**

కొన్ని దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏకంగా బహిరంగంగా మద్యం సిట్టింగ్‌లకు అడ్డాగా మారాయి. పగలు, రాత్రి తేడా లేకుండా ఇక్కడ మద్యం సేవించే కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఈ అడ్డగోలు కార్యకలాపాలకు ఎవరు అనుమతులు ఇస్తున్నారో, ఎవరు మద్దతు పలుకుతున్నారో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నాసిరకం వంటకాలు – పెరిగిన రోగాలు:**

హోటళ్లు, బేకరీలు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లలో వ్యాపారులు నాసిరకం, కాలం చెల్లిన పదార్థాలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. పాత లేదా కల్తీ కిరాణా సామాన్లను వాడి, తక్కువ ధరకు ఆహారాన్ని తయారు చేస్తున్నారు. టిఫిన్ సెంటర్లు, చికెన్ పకోడీ, ఫిష్ ఫ్రై దుకాణాల్లో ప్రతిరోజూ కాగిన నూనెనే తిరిగి వాడటం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు పెరుగుతోందని ప్రజారోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిషేధిత రసాయనాలు వాడకం, అపరిశుభ్రత, ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయకపోవడం వంటి లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీని ఫలితంగా కస్టమర్లకు కడుపు నొప్పి, విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.ఈ కల్తీ ఫుడ్ కారణం గానే 35 వయసు నుండి 50 ఏళ్ళు లోపు వ్యక్తులు ఎక్కువ గా హార్ట్ ఎటాక్ తో మరణిస్తున్నట్టు వైద్యులు చెప్తున్నారు

**నిబంధనలకు పాతర, అధికారుల నిద్ర:**

'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006' కింద నిబంధనలు, పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉన్నా, ఈ కేంద్రాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చాలా ఫుడ్ సెంటర్లకు కనీసం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ లైసెన్స్‌లు కూడా లేవు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత గల ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడ అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, రావులపాలెం, రాజోలు, మురముళ్ల వంటి ప్రాంతాల్లో కనబడకపోవడం తో, 'ఈ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా..?' అనే ప్రశ్నలు వెలువడుతున్నాయి. నాసిరకం, కల్తీ ఆహారం విక్రయించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయాల్సిన అధికారులు, కేవలం నామమాత్రపు జరిమానాలతోనే కేసులను ముగిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్లకు అలవాటు పడి పర్యవేక్షణను గాలికొదిలేశారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ అక్రమ వ్యాపార ధోరణిని అరికట్టడంలో సంబంధిత అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**కఠిన చర్యలు అవసరం:**

ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ మరియు స్థానిక అధికారులు ఇలాంటి కేంద్రాలపై నిఘా పెట్టి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ

# గాంధీ విగ్రహానికి వినతి




**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 17 :** సుదీర్ఘకాలంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్రవ్యాప్తపిలుపుమేరకు శుక్రవారం ఏలూరులో మున్సిపల్ కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా నవంబర్ 3 వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త నెరవేదిక సమ్మెకు సమయతంగా అవుతున్నట్లు తెలిపారు.ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 13 న మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26వేలు అమల జరపాలని 12వ పిఆర్సి ప్రకటించి,30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కోశాధికారి పి. కన్నబాబు, సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు బంగారు గురు ప్రసాద్, అంతరాజు కిరణ్, మాడుగుల జగదీష్,బి. నారాయణరావు, బి.బాబి,ఎస్. శ్రీనివాసరావు, అంతరాజు లీలా ప్రసాద్,కాకాని సుబ్బారావు,డి. వెంకటేశ్వర రావు, కె.శ్రీనివాసరావు, సిహెచ్. అప్పారావు, సిహెచ్ హరినాథ్,పివి రమణ,బి.గోపి., డి.అప్పారావు, బల్ల దుర్గారావు, కోలా భాస్కరరావు, బేతా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కమిషనర్ రాహుల్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ రేంజ్ డీఐ

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** స్థానిక నగర పాలక సంస్థ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాను రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. అర్బన్ మండలం పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఎన్ రోల్ మెంట్.. ఇటీవల డీఎస్సీ ఉపాధ్యాయ 2025 నియామకాలు.. తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు డీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీ జయంతి శాస్త్రి పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తి పై దాడికి యత్నించిన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్



**పిఠాపురం, మనసులో మాట అక్టోబరు 17..** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయిపై అక్టోబర్ 7వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ సుప్రీంకోర్టులో జరిగిన దాడి యత్నాన్ని ఖండిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో పిఠాపురం డిప్యూటీ తహసీల్దార్ డి,కమలాదేవికి శుక్రవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్నబాబు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఒక కేసు వాదోపవాదనాల సమయంలో రాకేష్ కిషోర్ అను వ్యక్తి భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై షూ తో దాడికి యత్నించడం అనాగరికమైన చర్యగా పేర్కొంటూ సదరు ఘటన కారణమైన వ్యక్తి ని వెంటనే అరెస్టు చేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి పై ఈ విధమైన దుశ్చర్యకు పూనుకున్న సదరు న్యాయవాదిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు లు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు, కాకినాడ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వల్లూరు సత్తిబాబు మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై కుట్ర జరుగుతుందని ఎన్నో కేసులలో నిష్పక్షపాతంగా న్యాయం వైపు నిలబడి తీర్పునిచ్చి ఉన్నత స్థానం లో గల వ్యక్తిపై కొన్ని దుష్టశక్తులు కావాలనే ఈ విధమైన దాడులు చేయించి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, ఈ ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని, ప్రజాస్వామిక దృక్పథం కలిగిన న్యాయమూర్తులను ఒక కమిటీ గా దర్యాప్తు కోసం నియమించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెదపాటి వెంకట రమణ,పెదపాటి నాగేశ్వరరావు, గాదంశెట్టి సురేష్, పెదపాటి సత్తిబాబు, గొడతా వీరబాబు,లక్ష్మణ్, సునీల్, వల్లూరి వెంకటేష్, దేవా, మొర్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు తహసిల్దార్ రామ్‌కుమార్‌కి యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణమూర్తి శుభాకాంక్షలు



**గొల్లప్రోలు (మనసులో మాట)అక్టోబరు 17:** గొల్లప్రోలు మండలంలో నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామ్‌కుమార్ ని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు కొడవలి జనసేన పార్టీ అధ్యక్షుడు నక్క నారాయణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామ్‌కుమార్ కి సాంప్రదాయ బద్ధంగా సాలువతో సత్కరించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ బీసీ నాయకులు నక్క బద్రి, కుక్క నాగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు, బాలికలకు అవకాశాలు కల్పిస్తే

# అద్భుతాలు సృష్టిస్తారు : కలెక్టర్



**ఏలూరు (మనసులో మాట) అక్టోబరు 17 :** స్థానిక గవరవరం సెంటెన్స్ మహిళా కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి జిల్లా కలెక్టరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో వివిధ రకాలు పోటీల్లో గెలుపొందిన 14 మంది బాలికలకు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు.లావూరి హిమబిందు తల్లితండ్రులు ఆక్వా చెరువుల్లో పనిచేయటం వలన చదువును మధ్యలో మానేశానని, అంగన్వాడి టీచర్లు ప్రోత్సాహంతో తిరిగి నేను పదవతరగతిలో చేరానని, నేను పోలీసు అధికారి గాని డాక్టరు కావాలి అనుకుంటున్నానని తన విజయగాధను తెలిపింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బాలికకు శాలువా కప్పి, ప్రశంశాపత్రం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఇటువంటి వారిని గుర్తిస్తే ఇదే రకంగా తిరిగి బడుల్లో చేర్పించడం జరుగుతుందని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టరు అన్నారు.

అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మేము సైతం అనే ఫ్లెక్సీ బోర్డుపై జిల్లా కలెక్టరు సంతకం చేశారు, మీ రక్షణ - మా కర్తవ్యం శక్తి యాఫ్ ను ఆవిష్కరించి, ప్రతి మహిళ, ప్రతి బాలిక శక్తి యాఫ్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్య అనే ఆయుధంతో ప్రతి బాలిక ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నవసమాజానికి స్ఫూర్తి దాయకంగా నిలవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, రక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా వివరించారు. మహిళలు,రక్షణ కోసం అత్యవసర సమయాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా తమ సమస్యలను చెప్పుకోవచ్చునన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నా మని, కొన్ని ప్రశ్నలు వెయ్యగా కొంతమంది బాలికలు చెప్పిన సమాధానంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇద్దరికీ నగదు బహుమతులు అందజేశారు. గతంలో భ్రూణ హత్యలు, వరకట్నాలు, ఆడపిల్లలంటే వివక్షత ఎక్కువ ఉండేదని దీనివల్ల మహిళలకు చాలా అన్యాయం జరిగేదని, మారుతున్న కాలంలో చాలా మట్టుకు తగ్గినను అక్కడక్కడ కొన్ని సంఘటన జరుగుతున్నాయని మనమంతా కలిసి రూపుమాపాలన్నారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు అడుగులు వెయ్యాలని తెలిపారు. బాలికలు విద్యలో రాణించడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రతిరంగంలో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే సమాజంలోని అన్ని రంగాలలో ఘనవిజయాలు సాధిస్తారని అన్నారు. మహిళలు, బాలికలు స్వీయ రక్షణ నైపుణ్యాలు అలవర్చు కోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యంమని, విద్యార్థి, విద్యార్థినులు చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే వారు సమాజంలో గౌరవంగా జీవించేఅవకాశం ఉంటుందని అన్నారు. స్మార్ట్ఫోన్లు, లాప్టాప్ లు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, ఐసిడి యస్ ఆర్జేడి బి.సుజాతారాణి, పిడి ఏ.శారద, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకలక్ష్మమ్మ, జిల్లా శిశు సంరక్షణ అధికారి డా.సి.హెచ్. సూర్యచక్రవేణి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయ రాజు, తహశీల్దారు గాయత్రీదేవి, నోడల్ అధికారి ఏలూరు తులసి, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, సిడిపివో లు, కళాశాల అధ్యాపకులు, జిల్లా ఐసిడియస్ ఉద్యోగినులు, అంగన్వాడి సెంటర్ల సిబ్బంది, పట్టణ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం పెంచి గంజాయి-మాదకద్రవ్యాలు రహిత సమాజం సాధించాలి

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** తూర్పు గోదావరి జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను పూర్తిగా గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే దిశగా అధికారులందరి సమిష్టి కృషి అవసరమన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం కేవలం వ్యక్తిగత సమస్య కాదని, సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో "ఈగల్ టీమ్‌లు" ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు తమ పరిధిలోని సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి, అటువంటి ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో అటువంటి ప్రాంతాల్లో గస్తీ బృందాలను ఏర్పాటు చేసి సకాలంలో తనిఖీలు చేయాలని చెప్పారు. పోలీసు శాఖ అధికారులు పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదక ద్రవ్య నిర్మూలనా కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడంలో ప్రతి శాఖా చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాల రహిత సమాజం సాధ్యమవు తుందని కలెక్టర్ నమ్మకం వ్యక్తం చేశారు. అదే విధంగా, గంజాయి, మాదక ద్రవ్యాల ప్రభావితుల పునరావాసానికి అవసరమైన సేవలు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన ర్యాలీలు, పోస్టర్ క్యాంపెయిన్లు, యువజన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ గత జూన్ నుండి ఇప్పటి వరకు జిల్లా పోలీసు, ఈగల్ టీమ్‌లు సుమారు 3,500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా 93 మంది నిందితులపై 23 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గోకవరం, కోరుకొండ, సీతానగరం ప్రాంతాల్లో గంజాయి రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. జిల్లాలో 22 గంజాయి హాట్ స్పాట్‌లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. పెద్దర్ల నివాస ప్రాంతాల్లో కూడా నిఘా ఉంచితే నేరస్తులను సులభంగా గుర్తించవచ్చని చెప్పారు. అతిక్రమణలకు పాల్పడే వ్యక్తులపై ఎన్డీపీఎస్ చట్టం కింద చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ కిషోర్ హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు రవాణా లేదా వాడుతున్నట్లు సమాచారం లభించిన వెంటనే ప్రజలు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘస్వరూప్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీటీఓ సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ డీ నాగమణి, జిల్లా ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసుదేవ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ అధికారులు షియాద్దీన్, జ్యోతి, శశాంక, తదితరులు పాల్గొన్నారు.

### సిరిపురం లో 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల

# అపూర్వ కలయిక

### తమ గురువులకు చిరు సత్కారం చేసిన విద్యార్థులు





**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 17** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో 1990 సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన 35 సంవత్సరాల తరువాత మొట్టమొదటిగా పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక సిరిపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు చిన్నంపేట గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఎల్లపు వీరభద్రరావు ( అబ్బులు)తనయుడు. ఎల్లపు సురేంద్ర రేణుక ఆర్థిక సహాయం తో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థిని విద్యార్థులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరయ్యి తమ చిన్ననాటి జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. తాము ఈ స్థాయికి వచ్చామంటే తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుల కృషినని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను గుర్రాల రథం పై మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో బాజా బజంత్రీ లతో బాణాసంచా మరియు పూల వర్షాల మధ్య ఊరంతా ఊరేగిస్తూ పాఠశాలకు ఆహ్వానం పలికారు.గురువులకు సన్మానం చేస్తూ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ శాంతికి చిహ్నమైన పావురాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు తీపి జ్ఞాపికను అందజేస్తూ కష్టంలో ఉన్న ప్రతి స్నేహితులకు ఆపదలో ఉన్న ఎవరికైనా తమ వంతు సహాయంగా కొంత సొమ్మును ప్రకటించి ప్రతి సంవత్సరం ఎవరో ఒక్కరికి సహాయం చేయాలనితీర్మానం చేశారు.

**విద్య నేర్పించిన గురువులకు చిరు సన్మానం**

విద్యాబుద్ధులను బోధించిన గురువులు ఎస్.జహరుద్దీన్ మాస్టర్ కి, ఎన్ తిరుపతిరావు మాస్టర్ కి ఐ ఎల్ ఎం రాజు మాస్టర్ కి పూలమాలతో దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులుగా పాసిల తాతారావు, మేడిది సింహాచలం, పలివెల సూర్య కుమార్, తిబిరిశెట్టి శ్రీనివాస్, షేక్ బాను, కొట్టన శ్రీను మంగా దంపతులు మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క సహాయ సహకారాలు అందించారు



## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న జేసీ, ఎస్పీ

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 17:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తో కలిసి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో తరచుగా జరిగే ప్రమాదాలు, గుర్తించిన బ్లాక్ స్పాట్లు, ప్రమాదాల ప్రధాన కారణాలు, నివారణా చర్యలపై అధికారులు కలెక్టర్ కి వివరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటు న్నాయన్నారు. నిడదవోలు, పెరవలి, రాజానగరం గామన్ బ్రిడ్జ్, నల్లజర్ల ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య అధికంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 33 ప్రమాదావకాశాలు ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించామని, వాటి వద్ద లైటింగ్ లేకపోవడం, సైన్ బోర్డులు లేకపోవడం ప్రధాన కారణాలన్నారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సైన్ బోర్డులు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాజానగరం%-%కాకినాడ ఏడీబీ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో పోలీసు, ట్రాన్స్‌పోర్ట్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖలు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, అవసరం లేని మీడియన్స్ మూసివేయాలని సూచించారు. రాజమండ్రి నగరంలో రాత్రి వేళల్లో వెలుతురు లేకపోవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నగరంలో ఉన్న ప్రతి రహదారిపై విద్యుత్తు లైట్లు సరిగా పనిచేస్తుండేలా చూడాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏడీబీ రహదారి, కొవ్వూరు జాతీయ రహదారి, గామన్ బ్రిడ్జ్, రాజమండ్రి%-%కోరుకొండ రహదారులపై డిసెంబరు నాటికి లైటింగ్ సమస్యలు లేకుండా చర్యలు పూర్తి చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు జాతీయ రహదారులపై డివైడర్లు మధ్యలో దాటకుండా ఖాళీలను మూసివేయాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు.

ప్రమాదాల నియంత్రణతో పాటు ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం చాలా అవసరమని చెప్పారు. విద్యార్థులు, డ్రైవర్లు, సాధారణ ప్రజలలో అవగాహన కల్పించేలా ట్రాఫిక్ అవగాహన శిబిరాలు, రహదారి భద్రతా వారోత్సవాలు తరచుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ

జాతీయ రహదారులపై అధిక వేగంతో వెళుతున్న వాహనాల వివరాలను జాతీయ రహదారి అథారిటీ నుంచి పోలీసు శాఖకు అందిస్తే, చలానాలు జారీ చేసే చర్యలు చేపడతామని తెలిపారు. టోయింగ్ వెహికిల్స్ సంఖ్య తక్కువగా ఉండటంతో వాటిని పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణంలో రహదారి ఆక్రమణల వల్ల రహదారులు సన్నగిల్లి ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని తొలగించే చర్యలు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీటీఓ ఆర్ సురేష్, ఆర్ అండ్ బీ ఈఈ ఎస్బీవీ రెడ్డి ఆర్టీసీ ఆర్ఎం కే మాధవ్, జాతీయ రహదారి భద్రత అధికారి, డీఐ పీఆర్వో కే లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారులు జియాద్దీన్, కేఎన్ జ్యోతి, బీ శశాంక, ఆర్ఎంసీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ నాయకుల ఆధ్వర్యంలో

# నిరసన ధర్నా

- ఈ నెల 28న చలో అమరావతి కార్యక్రమం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు




**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 17..** ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం పై ప్రతి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులంతా ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా దళితులపై ఈ దాడులు పెరిగి పోతున్నాయని,దళితులను చిన్నచూపు చూడడం తగదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 28 వ తేదిన చలో అమరావతి కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు విజ్ఞప్తి చేసారు.

## న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తూ నిరసన

కాజులూరు మనసులో మాట అక్టోబర్ 17 ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ డాక్టర్ కె సామ్రాట్ మధు సూచనల మేరకు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన పాసవిక దాడిని ఖండిస్తూ ఈ రోజు కాజులూరు మండలంలో ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర నిరసన ర్యాలీ చేపట్టి ఎమ్మార్వో జి రవీంద్రనాథ్ ఠాగూర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పలివెల ఇజ్రాయిల్ రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు, కాజులూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఖండవెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పలివెల రాజు, పలివెల ఇజ్రాయిల్ రాజు, కొమ్ము కృష్ణమూర్తి , ఇందుర్తి బుజ్జి, జొన్నకూటి వెంకటరమణ ,లాజరు , రాయి రవి పలివెల రవి , తాతపూడి ఇజ్రాయిల్, పలివెల సత్యనారాయణ, యాకోబు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఫోటో నెంబర్ కె జె ఎల్ 2 ఫోటో రైట్ అప్ తాహసిల్దార్ కి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పిఠాపురంలో ప్రమాదకరంగా ప్రచార బోర్డులు

- నిబంధనలు ఖాతారు చెయ్యని ప్రచారకర్తలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 17.** పిఠాపురం పుర పరిపాలన సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు ప్రమాదకరంగా మారుతున్నాయి, పలు వ్యాపార, వాణిజ్య, రాజకీయ ప్రచార బోర్డులు నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదకరంగా ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు భయాందోళనకు గురవుతున్నారు. జనాభా రద్దీ గల ప్రదేశాలలో తరచుగా ప్రజలు సంచరించే ప్రాంతాలలో ప్రమాదకరంగా ఫ్లెక్సీలు, ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, రహదారి మలుపులలో మరియు రోడ్డు విభాగినిలపై ఎదురు వచ్చే వాహనాలు కనబడకుండా ఫ్లెక్సీలు కట్టడం మూలంగా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజల భద్రత గాలికి వదిలేస్తున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు,

ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో అనధికారకంగా ఉన్న ప్రచార బోర్డులు తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### మహిళ కి కారుణ్య నియామక పత్రాన్ని అందించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే

## వరుపుల సత్యప్రభ రాజా

**ఏలేశ్వరం (మనసులో మాట ) అక్టోబర్ 17..** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన షేక్ శ్రీనివాసరావు ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో పని చేసే వాడు, అనారోగ్య కారణం గా 2022 వ సంవత్సరంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు.దీనితో శ్రీనివాసరావు భార్య షేక్ నాగూర్ బీబీ తను ఇద్దరు పిల్లలతో జీవనం సాగిచడం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో గ్రామ నాయకులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులతో చర్చించి మహిళలకు అదే శాఖలో నియమించే దిశగా పనిచేశారు. శుక్రవారం ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు విధులు కు హాజరయ్యే విధంగా అనుమతి పత్రాని అందించారు. ఈ నియామక పత్రాన్ని గ్రామ టిడిపి నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా నాగూర్ బిబికి అందించారు. తన కుటుంబాన్ని పోషించుకునే దిశగా పనిచేసి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే సత్య ప్రభకు గ్రామ నాయకులకు నాగూర్ బీబీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణిరామారావు, ఖాదీ చిన్న పరిశ్రమల డైరెక్టర్ కొమ్ములు కన్నబాబు, ఏలేశ్వరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, టి డి పి యువ నాయకుడు బదిరెడ్డి గోపి, ఇళ్ల అప్పారావు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 17** తణుకు పట్టణం లో గల వి.కె కన్వెన్షన్ వేదికగా తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉచితం గా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ శిబిరం ఉదయం 8గం. నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.సుమారు 1000 మంది కి పైగా వైద్య సేవలు అందించనున్నారు.ఈ వైద్య శిబిరాన్ని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి. నాగరాణి ప్రారంభించ నున్నారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం పలు ట్రస్టుల సహకారం అందిస్తున్నాయి. శిబిరానికి వచ్చిన వారు ఏదో ఒకటి ఐడి ప్రూఫ్ తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.

# ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం

- గతేడాది కన్నా 50 లక్షల మెట్రిక్ టన్నుల అధిక ధాన్యాన్ని సేకరించాలన్న లక్ష్యం
- తక్షణమే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధం..
- ధాన్యం మద్దతు ధర రూ.69 లు అధికంగా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు
- కౌలు రైతులకు ఈ ఏడాది ప్రత్యేకంగా కార్డులు అందిస్తాం
- డి. ముప్పవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా

మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 17** ధాన్యం సేకరణకు సూక్ష్మ ప్రణాళిక సిద్ధం చేశామని, గతేడాది కన్నా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా సేకరించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రూరల్ మండలంలోని డి.ముప్పవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (PACS)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం జల్లెడ, ధాన్యం నాణ్యత, గోనె సంచులు, తేమ శాతం కొలిచే యంత్రాన్ని, డిజిటల్ వెయింగ్ స్కేల్ (తూనిక యంత్రాలు) ను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. సంబంధిత పరికరాలు పనిచేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు తెలిసేలా ప్రతిరోజు నోటీసు బోర్డులో నమోదైన రైతుల సంఖ్య, మొత్తం రైతుల సంఖ్య, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, మొత్తం ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలను పొందుపరచాలని అధికారులకు సూచించారు. తక్షణమే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో మాట్లాడి 5.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాకు నగదు జమ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఆ కార్యక్రమాన్ని తూ.చా తప్పకుండా అమలు చేస్తామని భరోసానిచ్చారు. పండించిన పంటకు రూ.69 అధికంగా మద్దతు ధరను అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో ధాన్యం ఎక్కువగా పండించే నియోజకవర్గం నిడదవోలు అన్నారు. ఈ క్రమంలో తాను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో ప్రత్యేకంగా చర్చించి నిడదవోలు నియో జకవర్గంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచాలని కోరగా వెంటనే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచి రైతులకు సంతృప్తికర సహకారాన్ని అందించారని గుర్తుచేశారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపు విషయంలో అన్నదాతలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయమని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గతంలో ధాన్యాన్ని సేకరిస్తే రెండు మూడు నెలలకు గానీ డబ్బులు జమ చేసేది కాదని స్వయంగా రైతులు చెప్పిన మాటలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సభాముఖంగా వెల్లడించారు. ఎన్నికల వస్తున్నాయన్న వేళ రైతులకు ధాన్యం డబ్బులు ఎగరగొడితే గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఎర్రకాలువ ముంపుకు గురై పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించామన్నారు. కాయకష్టం చేస్తున్న కౌలు రైతులకు ఈ ఏడాది ప్రత్యేకంగా కార్డులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రుతువుల వారీగా వర్షాలు వచ్చే పరిస్థితి లేదని, ప్రకృతి వైపరీత్యాలు ముంచేస్తున్నాయని ఈ క్రమంలో ధాన్యంలో తేమ శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని తెలుపుతూ ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతులు బాగుండాలని ఆలోచించే ప్రభుత్వమని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ను రూ.4000 కు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను రూ.2000 నుండి రూ.3000 పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన సాహసోపేతమైన హామీని నెరవేర్చిందని గుర్తుచేశారు. కొత్తగా పెన్షన్లు ఇచ్చే అంశంపై చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే స్పౌజ్ పెన్షన్లు అందించిన విషయాన్ని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజనల క్రింద తొలి విడతగా రూ.7000 జమ చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, తల్లికి వందనం క్రింద కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి రూ.15,000 ఆర్థికసాయం అందించామన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. యూరియా అధికంగా వినియోగించడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని, దిగుబడి తగ్గుతుందన్న విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా దిగుబడి పెరుగుతుందని, ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘస్వరూప్ , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితా, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రెసిడెంట్ పిక్కి నాగేంద్ర, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణ, సొసైటీ ఛైర్మన్, అధ్యక్షులు, సభ్యులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, రైతులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యానాం ఎస్పి వరదరాజన్






**యానాం (మనసులో మాట) అక్టోబరు 17:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యానాం ఎస్పీ వరదరాజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశపు హాల్లో జరిగిన కార్యక్రమానికి ఎస్పి వరదరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులు చుట్ట, బీడీ, సిగరెట్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటైతే మన ఆరోగ్యం తోపాటు మన చుట్టుపక్కల వారి ఆరోగ్యాన్ని కూడా పాడు చేస్తామని అటువంటి అలవాట్లకి దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎస్సైలు పునీత్ రాజ్, సుబ్బరాజు, నూకరాజులు విద్యార్థులను ఉద్దేశించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాట్లాడారు అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీకృష్ణ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు చదువుతోని ముడిపడి ఉందని చదువు పట్ల శ్రద్ధ చూపించాలే తప్ప మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదన్నారు. అనంతరం ఎస్పీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు యానాం పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు

## ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన కల్పించండి




జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 17 జగ్గంపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ నందు జరిగినటువంటి ధాన్యం కొనుగోలు అవగాహన కార్యక్రమానికి పెద్దాపురం ఆర్డీవో ముఖ్య అతిథిగా విచ్చేశారు.రైతులకు ధాన్యం కొనుగోలు యొక్క ప్రాముఖ్యతను ధాన్యం కొనుగోలు వంటివి రైతులకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం కనుగోలులో భాగంగా ధాన్యమును సేకరించుట గురించి మరియు రైతులకు ధాన్యం కొనుగోలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయవలసిందిగా సిబ్బందికి తెలియజేసియున్నారు ప్రధానంగా జగ్గంపేట మండలంలో వరి 3892 హెక్టార్లలో సాగు చేయడం జరుగుతుంది .కావున రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొనుట కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పంటను నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసినారు. అలాగే రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయుటకు కావలసినటువంటి అన్ని సదుపాయాలను సొసైటీ వారు ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేసియున్నారు అలాగేగోనెసంచులు రైతులకు అందుబాటులో ఉంచాల్సిందిగా తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట సహాయ సంచాలకులు మరియు జగ్గంపేట మండలం వ్యవసాయ అధికారి మండల తహసీల్దార్ ,మండల ప్రజా పరిషత్ అధికారి ,గ్రామరెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సొసైటీ అధికారులు , మిల్లర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు.



## వైకాపా కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడిగా వజ్రపు వీరేష్

**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 17...** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా పిఠాపురం పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు వజ్రపు వీరేష్ ను నియమించినట్లు వైసీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేసింది, ఈ సందర్భంగా వజ్రపు వీరేష్ మాట్లాడుతూ పిఠాపురం పట్టణ వైసిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ కి, వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గండేపల్లి బాబీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని వైయస్సార్సీపీ పార్టీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి పార్టీలో చేరి సుదీర్ఘంగా కొనసాగుతున్నానని నా సేవలు గుర్తించి నాకు కాకినాడ జిల్లా వైయస్సార్సీపి యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు,

## వినసొంపుగా సాగిన సంగీత గాత్ర కచేరి






**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 17..** పిఠాపురం పట్టణంలో గల శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం వారి ఆధ్వర్యంలో బెంగళూరు కి చెందిన వినయ్ శరవ గాత్ర కచేరి శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అత్యద్భుతంగా జరిగింది. వీరు భావములోన, శివ శివ శివ యనరాద తంబూరి మీట్టిదవా, దత్తాత్రేయ త్రిమూర్తి రూప మొదలైన కీర్తనలు గానం చేసారు. భక్తిశ్రద్ధలతో శ్రోతలు కార్యక్రమాన్ని తిలకించారు, కార్యక్రమం అనంతరం కళాకారులను శ్రీ సంగమేశ్వర సంగీత సమైఖ్య బృంద సభ్యులు సత్కరించారు. కళాకారులు వయోలిన్ పై శ్రీ హరి ప్రసాద్ , మృదంగం పై వి. శ్రీనివాస్, చక్కటి సహకారాన్ని అందించారు, కార్యక్రమంలో సంగమేశ్వర సంగీత సమైఖ్య సభ్యులు, సంగీత ప్రియులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి గా శ్రీనివాస్



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 17..** కపిలేశ్వరపురం మండలం అద్దంకి వారి లంక ఎంపీటీసీ ,వైస్ ఎంపీపీ గా ఉన్న సాకా శ్రీనివాస్ శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుని గా బాధ్యులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, వర్గ విబేధాలకు తావు లేకుండా మనకప్పగించిన పనిని అంకిత భావంతో పని చేస్తానని మండపేట నియోజకవర్గం శ్రీనివాస్ అన్నారు. కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను పలువురు నాయకులు, అధికారులు అభినందించారు.దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మండల పరిషత్తు అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని జెడ్పిటిసి సభ్యులు పుట్టపూడి అబ్బు అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సిబ్బంది ఎంపీపీ శ్రీనివాస్ ను దుశ్శలువా కప్పి పూల దండలతో ఘనం గా సన్మానించారు.

### అక్రమంగా నిలవవుంచిన

## దీపావళి సామాను పట్టివేత



అనపర్తి, (మనసులో మాట) అక్టోబర్ 17: ఈరోజు రాబడిన విశ్వాసనీయ సమాచారం ప్రకారం కుతుకులూరు గ్రామంలో కుతుకులూరు గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ తరపున నెగ్గిన ఉపసర్పంచ్ అయిన సబ్బిల్ల నాగిరెడ్డి తండ్రి, పనసారెడ్డి సొంత బిల్డింగ్ లో, వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ ఆఫీసు పక్క రూమ్ లోనూ, మరియు బాత్రూంలోనూ, దీపావళి మందు గుండు సామాగ్రి తయారు చేసే ముడి పదార్థాలు, ఉన్నాయని విశ్వాసనీయ సమాచారం మేరకు అనపర్తి ఎస్సై ఎల్. శ్రీను నాయక్, అనపర్తి సిఐ సుమంత్, మరియు ట్రైని ఎస్సై వి.సుజాత, సిబ్బంది మరియు మధ్యవర్తులు సమక్షంలో సోద చేయగా జువ్వలు 11 కట్టలు, మిడతల దండు రోల్స్ 11 పాకెట్స్, షాట్స్ బాక్సులు 13, చిచ్చు బుడ్లు 17-బస్తాలు (ఒక బస్తాలో 100 ఉన్నవి ) నార బాంబులు చిన్నవి 110, నార బాంబులు పెద్దవి 110, తాటాకు టపాకాయలు 1 బస్తా, టార్చ్ లైటు బాంబులు 03, గంధకం 1కేజీ, సుర్యకారం 1 కేజీ, 999 పౌడర్1 కేజీ,పటాస్ పౌడర్ 1కేజీ, సిసింద్రి మందు 3 12 కేజీలు, రా మెటీరియల్ 04 పాకెట్స్, గుల్లలు(నారి బాంబులు) 12 బస్తాలు (03 ) ఖాళీ షాట్ బాక్సలు 01, పురి కొస 12 బస్తా, జువ్వ మెటీరియల్ మందుతో, 01 కవర్, నల్లమందు ఒక పాలిథిన్ కవర్, ఒత్తులు కట్టలు 06, మరియు ఇతర పేలుడు ముడి పదార్థాలు ఉన్నాయి. వీటన్నిటిని మధ్యవర్తుల సమక్షంలో పరిశీలించి సీజ్ చేసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయుచున్నాము అని సిఐ సుమంత్ తెలియ చేశారు.



### ఇంగ్లాండ్‌లో ఇరగదీశాడు..

# ఆసీస్‌లో అదరగొడతాడా?

ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్.. అప్పుడే సారథ్య బాధ్యతలు చేపట్టిన 'యువ' కెప్టెన్ ఎలా ఆడతాడోనని టెన్షన్. ఆ జట్టుపై అతడికేమీ గొప్ప గణాంకాలు లేవు. ఆ సమయానికి పెద్దగా ఫామ్‌లోనూ లేడు. అయినా సరే మేనేజ్‌మెంట్ కెప్టెన్‌గా నియమించింది. తొలుత బ్యాటర్‌గా వందకు వంద మార్కులు కొట్టేశాడు. ఇక సారథిగా డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించాడు. ఆ సిరీస్‌ను 2-2తో సమం చేసుకొని స్వదేశానికి తిరిగొచ్చాడు.కట్ చేస్తే..ఇంగ్లాండ్‌లో చూపించిన అద్భుత ప్రావీణ్యం ఆస్ట్రేలియా పర్యటనకు ముందు కలిసొచ్చింది. అప్పటి వరకూ సారథిగా ఉన్న సీనియర్ ప్లేయర్‌ను మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో వన్డే నాయకత్వ బాధ్యతలనూ అందుకోవాల్సిన పరిస్థితి 'యువ' కెప్టెన్‌కు వచ్చింది. ఆసీస్‌పై కాస్త ఫర్వాలేదనిపించే గణాంకాలు ఉన్న అతడు.. ఈసారి ఏం చేస్తాడనేది అభిమానుల్లో ఆసక్తి కలిగించే అంశమే. అయితే.. అంతకంటే మరో ఆసక్తికర అంశమూ ఉంది. ఇద్దరు స్టార్ ప్లేయర్లను ఎలా హ్యాండిల్ చేస్తాడు? ఆదివారం తొలిసారి శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమ్‌ఇండియా ఆస్ట్రేలియాను ఢీకొట్టబోతున్న నేపథ్యంలో.. ఈ అంశాలు చర్చకు వస్తున్నాయి. వారికే కాదు.. గిల్‌కూ పరీక్షేఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ రోహిత్, విరాట్‌కు పరీక్ష అని అంతా అనుకోవడం సహజం. ఆరేడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడుతోన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరి చూపూ వారిమీదే. వచ్చే వన్డే ప్రపంచ కప్ వరకూ కెరీర్‌ను లాక్కొస్తారా? లేదా? అనేది ఈ సిరీస్‌తో ఓ అంచనాకు రావచ్చు. అయితే, అంతకంటే ముఖ్యమైంది శుభ్‌మన్ గిల్ 'కెప్టెన్సీ' భవిష్యత్తుకు ఈ సిరీస్ తొలి అడుగు. వన్డే సారథ్యం స్వీకరించి తన సత్తా ఏంటో నిరూపించుకోవడానికి ఇదొక సదావకాశం. ఇప్పటికే టెస్టు సారథ్యంలో అద్భుతమైన ప్రతిభ చూపించిన అతడు మరో సవాల్‌కు సిద్ధమవుతున్నాడు. ఇందులోనూ నెగ్గితే.. 'ఒకే ఫార్మాట్.. ఒకే కెప్టెన్' సూత్రం అమలు చేయడం గంభీర్ - అజిత్ అగార్కర్‌కు తేలిక అవుతుంది. ఇంగ్లాండ్‌తో పోలిస్తే ఆసీస్ మరింత ప్రమాదకారి. చివరి బంతి వరకూ విజయం కోసం పోరాడేతత్వం కలిగిన టీమ్. అయితే, రోహిత్, విరాట్ సేవలను సద్వినియోగం చేసుకుని కుర్రాళ్లతో మంచి ఫలితాలను రాబడితే గిల్‌కు మున్ముందు తిరుగుండదు. ఆసీస్‌పై గణాంకాలు ఇలా..ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు గిల్ పెద్దగా ఫామ్‌లో లేడు. ఆ జట్టుపై నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించలేదు. ఎప్పుడైతే 'సారథ్యం' చేపట్టాడో.. అతడిలోని బ్యాటర్ కూడా విజృంభించడం గమనార్హం. ఐదు టెస్టుల సిరీస్‌లో 750కిపైగా పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఆసియా కప్ (టీ20 ఫార్మాట్)లో టీమ్ డిప్యూటీ కెప్టెన్‌గా ప్రమోషన్ పొందాడు. ఇప్పుడు కఠినమైన ఆస్ట్రేలియా సిరీస్‌కు వన్డే సారథిగా వచ్చాడు. మరి ఆసీస్‌పై అతడి గణాంకాలు ఎలా ఉన్నాయంటే..? ఆసీస్‌పై ఇప్పటి వరకు గిల్ 8 వన్డేలు ఆడాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. మొత్తం 280 పరుగులు చేసిన గిల్ అత్యధిక వ్యక్తిగత స్కోరు 104 కావడం విశేషం. ఈసారి మూడు వన్డేలు, ఐదు టీ20ల్లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది.



## ఇక మారవా పృథ్వీ.. ఇంకెన్ని తప్పులు చేస్తావ్?



"నువ్వు ఇంతకుమించి దిగజారవు అనుకున్న ప్రతిసారీ యు ప్రూవ్డ్ మి రాంగ్"... ఇదీ తెలుగు సినిమాలోని ఓ డైలాగ్. ఇప్పుడు ఈ డైలాగ్ ఎందుకు అంటారా? భారత యువ క్రికెటర్ 'వివాదాస్పద' ప్రవర్తనకు సరిగ్గా అతికే మాటలు ఇవి. అతడి తీరును చూసి 'ఇంకెప్పుడు' మారతావు అంటూ బయట నుంచి విమర్శలు రావడం మొదలయ్యాయి. ఆ ప్లేయర్ ఇంకెవరో కాదు పృథ్వీషా.. క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు అతడొక హాట్ టాపిక్‌మొన్నటివరకూ సరైన ప్రదర్శన ఇవ్వకుండా విమర్శలకు గురైన పృథ్వీ.. ఆటపరంగా దారిలో పడ్డాడని సంబరపడేలోగా తన 'తీరు'తో ఇక్కట్లు కొనితెచ్చుకున్నాడు. ఒకప్పుడు కలసికట్టుగా ఆడిన మాజీ సహచరుడి పైనే 'బ్యాట్' ఎత్తేవరకూ వెళ్లాడు. కాలర్ పట్టుకొని వివాదాస్పదరీతిలో ప్రవర్తించాడు. ముంబయి - మహారాష్ట్రల మధ్య జరుగుతున్న మూడు రోజుల మ్యాచ్‌లో పృథ్వీషా బరిలోకి దిగాడు. మహారాష్ట్ర తరఫున ఆడిన అతడు భారీ శతకం (181) కూడా సాధించాడు. ఇంకాస్తలో డబుల్ సెంచరీ చేయడం ఖాయమని భావించాడు. అయితే, ముంబయి బ్యాటర్ ముషీర్ ఖాన్ వేసిన లెగ్ సైడ్ బంతిని భారీషాట్‌కు యత్నించిన పృథ్వీ లాంగ్‌లో దొరికిపోయాడు. బౌలర్ ముషీర్ ఖాన్ 'థాంక్యూ' అనే మాట అనడంతోనే వివాదం మొదలైందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. దానికి సీరియస్‌గా రియాక్ట్ అయిన పృథ్వీ తన బ్యాట్‌ను ముషీర్ వైపు తిప్పాడు. కొద్దిలో ముషీర్‌ను తాకేదే కానీ, అప్పటికే అతడు తప్పించుకున్నాడు. అయినాసరే వదలని పృథ్వీ మరింత దూకుడుగా ముషీర్ వైపు వెళ్లి కాలర్ పట్టుకోవడం, ఆ తర్వాత దుర్భాషలాడటం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనతో అతడు కష్టపడి చేసిన 181 పరుగుల ఇన్నింగ్స్ కనుమరుగైంది. ఇదే మొదటిది అనుకుంటే పొరపాటే. పృథ్వీ షా కెరీర్‌లో ఇలాంటివి చాలా వివాదాలూ ఉండటం గమనార్హంసప్నా గిల్ ఉదంతం..రెండేళ్ల కిందట పృథ్వీ షా ఓ రెస్టారంట్‌కు వెళ్లినప్పుడు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్నా గిల్‌తో వివాదమైంది. సెల్ఫీలు అడుగుతూనే ఉండటంతో ఆమె నుంచి తప్పించుకొనే క్రమంలో కాస్త హార్ష్‌గా ప్రవర్తించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. దీంతో ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదులు చేసే వరకూ వెళ్లింది. ఆ తర్వాత సోషల్ మీడియాలోనూ ఇరువురి మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయిడోపింగ్‌లో విఫలమై.. సస్పెన్షన్2019లో పృథ్వీషాపై బీసీసీఐ ఎనిమిది నెలల నిషేధం విధించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సందర్భంగా డోపింగ్ టెస్టులో విఫలమయ్యాడు. నిషేధించిన మందులను వాడినట్లు అప్పట్లో తేలింది. దీంతో అతడిపై బీసీసీఐ బ్యాన్ విధించింది. గతేడాది పృథ్వీ షా ఫిట్‌నెస్ లెవల్స్ మరీ పడిపోయాయి. అతడి బాడీలో ఫ్యాట్ పర్సంటేజీ 35 శాతానికి చేరినట్లు నివేదికలు వచ్చాయి. దీంతో రంజీ, విజయ్ హజారే ట్రోఫీ స్క్వాడ్ నుంచి ముంబయి అతడిని తప్పించిందిఐపీఎల్‌లోనూ అతడి తీరు వివాదాస్పదమే. దిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పృథ్వీషా తమ జట్టు ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ పైనా విమర్శలు గుప్పించాడు. ప్రాక్టీస్ చేయమని చెబితే.. 'ఇవాళ నేను మ్యాచ్‌లో బ్యాటింగ్ చేయను' అని పృథ్వీ షా అన్నట్లుగా రికీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఆ తర్వాత అక్కడా అవకాశాలు తగ్గిపోయాయి. గత సీజన్‌లో ఎవరూ అతడిని కొనుగోలు కూడా చేయలేదు.

## సెంచరీలు చేసినా ప్లేస్ కష్టమే



న్యూఢిల్లీ, అక్టోబర్ 17: బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ ఫ్యూచర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ప్రపంచకప్‌లో వీరిద్దరూ ఆడడంపై ఇప్పుడే ఏమీ చెప్పలేనన్నాడు. ఇద్దరూ గొప్ప ఆటగాళ్లనడంలో ఎలాంటి సందేహం లేదని, ప్రస్తుత ఆసీస్ టూర్‌లో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. అయితే వరుస సెంచరీలు చేసినంత మాత్రాన జట్టులో చోటుకు గ్యారెంటీ ఇవ్వలేమంటూ అగార్కర్ చెప్పడం సంచలనంగా మారిందిపరుగులు కాదు తమకు ట్రోఫీలు ముఖ్యమంటూ అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో వరుసగా మూడు సెంచరీలు చేసినా కూడా జట్టులో ఉంటారన్నది చెప్పలేమన్నాడు. ఎందుకంటే యువ ఆటగాళ్లు చాలా మంది పోటీలో ఉన్నారని, తమ ప్రణాళికలు తమకున్నాయని చెప్పుకొచ్చా డు. యువ క్రికెటర్లు అద్భుతంగా రాణిస్తే వారిద్దరి స్థానాలను భర్తీ చేసే అవకాశముం ది కదా అంటూ చెప్పాడు. ప్రపంచకప్‌కు ఇంకా రెండేళ్లు సమయం ఉన్నందున అప్ప టి పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుంటామని తేల్చేశాడసీనియర్ ప్లేయర్స్‌కు తాము ఎంతో గౌరవం ఇస్తామని, వారితో మాట్లాడిన విషయాలు బయటకు రావు కాబట్టి అందరూ ఏదేదో ఊహించుకుంటూ ఉంటారని వ్యాఖ్యానించాడు. ఆసీస్ టూర్ కోసం జట్టు ఎంపిక సమయంలో అగార్కర్ ఇదే తరహా కామెంట్స్ చేశాడు. కాగా ఇప్పటికే టెస్టులకు, టీ ట్వంటీలకు గుడ్ బై చెప్పిన రోహిత్, కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఆస్ట్రేలియా టూర్‌లో రాణించడంపైనే వీరిద్దరి వన్డే కెరీర్ ఫ్యూచర్ ఆధారపడి ఉందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో అగార్కర్ చేసిన తాజా వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయిఇదిలా ఉంటే కోహ్లీ,రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్‌పైనా అగార్కర్ స్పందించాడు. నిజానికి ఇంగ్లాండ్ టూర్‌లో వారిద్దరినీ ఆడించాలనుకున్నామని, కానీ వాళ్లే వీడ్కోలు పలికారని చెప్పాడు. రిటైర్మెం ట్ అనేది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమని, ఎవ్వరూ ఒత్తిడి చేయరని స్పష్టం చేశాడు. గంభీర్ ఒత్తిడితోనే రోహిత్,కోహ్లీ టెస్టులకు గుడ్ బై చెప్పారని అప్పట్లో వార్తలు వచ్చా యి. అయితే రిటైర్మెంట్ అనేది ప్రతీ ఆటగాడి కెరీర్‌లో చాలా సహజమైన విషయం గా అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఇక సీనియర్ పేసర్ షమీ ఫిట్‌గా లేకపోవడంతోనే ఆసీస్ టూర్‌కు ఎంపిక చేయలేదన్నాడు.



## ఫైనల్‌కు భారత్

కౌలాలంపూర్: సుల్తాన్ జొహెూర్ కప్ ఫైనల్లోకి భారతజట్టు ప్రవేశించింది. గురువారం జరిగిన ఉత్కంఠభరిత చివరి గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో భారత హాకీ జట్టు 2-1గోల్స్ తేడాతో మలేషియాను చిత్తుచేసింది. హెూరాహెూరీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్స్ చేయలేదు. రెండో క్వార్టర్‌లో గురుజ్యోత్ సింగ్(22వ ని.)లో ఒక గోల్ కొట్టి భారత్‌ను 1-0 ఆధిక్యతలో నిలిపాడు. ఆ తర్వాత ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. మూడో క్వార్టర్ ముగుస్తుందనగా మలేషియా తరఫున నవ్‌నీష్ పనిక్కర్(43వ ని.)లో ఒక గోల్ చేయడంలో స్కోర్ 1-1తో సమమైంది. నాల్గో, చివరి క్వార్టర్ ప్రారంభంలోనే 48వ ని.లో సౌరభ్ ఆనంద్ గోల్ కొట్టి భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడు. ఈ టోర్నీలో భారత జట్టు జూనియర్ హాకీ జట్టును బరిలోకి దింపినా.. బలమైన ఆతిథ్య మలేషియాను చిత్తుచేయడం విశేషం. ముఖ్యంగా రెండో క్వార్టర్‌లో ఆతిథ్య జట్టు భారత్ గోల్ పోస్ట్‌పై పలుమార్లు దాడులు చేసినా.. గోల్ కీపర్ సమర్ధవంతంగా అడ్డుకున్నాడు. ఆదివారం జరిగే ఫైనల్లో భారతజట్టు ఆస్ట్రేలియాతో తలపడనుంది.3, 4 స్థానాలకు బ్రిటన్, పాకిస్తాన్ 5, 6 బెర్తులకు మలేషియా, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి.

## ఆ మ్యాచ్‌కు రికార్డు స్థాయిలో వ్యూస్ ..!

: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో టీమిండియా రెండు ఆటల్లో నెగ్గి %౦% మరో రెండు ఆటల్లో ఓటమిని చవిచూసింది. ఆదివారం ఇంగ్లాండ్‌తో తలపడేందుకు బరిలో దిగనుంది. అయితే, ఇప్పటివరకు జరిగిన మ్యాచుల్లో భారత్ %-% పాకిస్థాన్ పోరు హైలైట్. ఆ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో అభిమానులు వీక్షించడం గమనార్హం. అంతకుముందు ఆసియా కప్‌లో పురుషుల టీంలు మూడుసార్లు తలపడిన విషయం విదితమే. దీంతో మహిళల మధ్య మ్యాచ్ ఎలా సాగుతుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా చూసినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. తాజాగా వరల్డ్ కప్‌లోని కొన్ని మ్యాచుల వీక్షణలను ఐసీసీ, జియో హాట్‌స్టార్ విడుదల చేసింది. శ్రీలంకతో భారత్ పోరు నుంచి అభిమానులు ఎక్కువగా వరల్డ్ కప్ మ్యాచులను చూశారు. తొలి 13 మ్యాచులకు దాదాపు 60 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఇందులో భారత్ %-% పాక్, భారత్ %-% ఆస్ట్రేలియా మ్యాచ్‌కు సంబంధించిన గణాంకాలూ ఉన్నాయి. గత వన్డే ప్రపంచకప్ కంటే నిమిషాలపరంగా 12 రెట్లు అధికంగా మ్యాచ్‌లు చూశారు. ఈసారి 7 బిలియన్ల నిమిషాల వాచ్‌టైమ్ నమోదైంది. భారత్ %-% పాకిస్థాన్ మ్యాచ్‌ను దాదాపు 28.4 మిలియన్ల వ్యూయర్లు వీక్షించారు. నిమిషాలపరంగా 1.87 బిలియన్ మినిట్స్ నమోదు కావడం గమనార్హం. మహిళల క్రికెట్‌లో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఆ తర్వాత భారత్ %-% ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ఫ్యాన్స్ ఆసక్తిగా చూశారు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినప్పటికీ పోరాటం మాత్రం బాగుంది. దీంతో 4.8 మిలియన్ల వ్యూయర్‌షిప్ వచ్చింది. లీగ్ స్టేజ్‌లో భారత్ ఇంకా మూడు మ్యాచులు ఆడనుంది. అందులో ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో తలపడనుంది. సెమీస్‌కు చేరుకోవాలంటే భారత్‌కు ప్రతి మ్యాచ్ ఫలితం కీలకం. దీంతో వ్యూయర్‌షిప్‌పరంగా మరిన్ని రికార్డులు నమోదవుతాయని క్రికెట్ విశ్లేషకుల అంచనా.



## నాన్ కెప్టెన్ రోహిత్... మునుపటి 'హిట్ మ్యాన్'ని చూపిస్తాడా?



రోహిత్ శర్మ డేంజరస్ బ్యాటర్. ఇది అందరూ చెప్పేమాట. ఓ బౌలర్.. 'హమ్మయ్య.. ఈ బంతిని బాగా వేశాను' అనుకునేలోపే ఆ బాల్‌ని స్టాండ్స్‌లోకి పంపి, నెక్ట్స్ ఏంటి.. అని ప్రశ్నించే రకం. మిగతా బ్యాటర్లు బౌన్సర్లకు ఇబ్బందిపడితే.. రోహిత్ దగ్గర దానికీ సిక్స్ రూపంలో ఆన్సర్ ఉంది. అందుకే అతడు 'హిట్ మ్యాన్' అనే పేరు సంపాదించాడు. మరిప్పుడు రోహిత్ నాన్ కెప్టెన్‌గా ఏం చేస్తాడు? పాత రోహిత్ బయటకు వస్తాడా?టీమ్‌ఇండియా వన్డే చరిత్రలో ఓ అధ్యాయం ముగిసింది. భారత క్రికెట్‌లో విజయవంతమైన కెప్టెన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా.. వన్డే కెప్టెన్సీ నుంచి బీసీసీఐతప్పించింది. ఆ బాధ్యతను టీమ్‌ఇండియా యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కుఅప్పగించింది. రోహిత్ సారథ్యంలో భారత్.. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ వరకు వెళ్లింది. ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రెండుసార్లు ఆసియా కప్ (2018, 2023) సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలో.. వచ్చే వన్డే ప్రపంచకప్ (2027) వరకూ రోహిత్ శర్మను కొనసాగిస్తే బాగుంటుందనే అభిప్రాయం అతడి అభిమానుల నుంచి వ్యక్తమవుతోంది. కానీ బీసీసీఐ అనూహ్య నిర్ణయంతో కెప్టెన్సీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.కెప్టెన్‌గా తనదైన ముటీమ్‌ఇండియా వన్డే కెప్టెన్‌గా రోహిత్ తనదైన ముద్ర వేశాడు. 2017 నుంచి 2025 (అక్టోబర్ 4) వరకు వన్డే జట్టు కెప్టెన్‌గా కొనసాగాడు. అతడి సారథ్యంలో 56 వన్డే మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు 42 మ్యాచుల్లో విజయం సాధించింది. అంటే విజయాల శాతం 76. టీమ్‌ఇండియా కెప్టెన్లుగా గొప్ప పేరున్న సౌరభ్ గంగూలీ (51.70), ఎం.ఎస్.ధోని (55) కంటే హిట్ మ్యాన్ ఎక్కువ శాతం మ్యాచ్‌లు , విరాట్ కోహ్లీ (68.42) కంటే కూడా రోహిత్ పర్సంటేజీనే అధికం.ఫామ్.. ఫిట్‌నెస్.అయితే అదంతా గతం. వ్యక్తిగత ప్రదర్శనే ఇప్పుడు రోహిత్‌ని జట్టులో కొనసాగేలా చేస్తుంది. ఆస్ట్రేలియా టూర్‌కి టీమ్‌ను ప్రకటించినప్పుడు చీఫ్ సెలక్టర్ అజిత్ తార్కర్ కూడా ఇదేమాట చెప్పాడు. 2027 వరల్డ్ కప్ నాటికి రోహిత్‌కి 40 సంవత్సరాలు వస్తాయి.



## నేషా శర్మ.. హీటెక్కించేలా గ్లామర్ సెగలు

బాలీవుడ్ బ్యూటీ నేహా శర్మ సోదరిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా, తనదైన స్టైల్, గ్లామర్?తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది ఐషా శర్మ. అక్కకు ఏమాత్రం తీసిపోని అందంతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్?ను క్రియేట్ చేసుకుని, నేటితరం కుర్రాళ్లలో మంచి క్రేజ్ సంపాదించుకుందిలేటెస్ట్ గా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. డీప్ నెక్ ఉన్న స్టైలిష్ బ్లాక్ గౌన్?లో ఎంతో కాన్ఫిడెంట్?గా గ్లామరస్ గా కనిపిస్తోంది. ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్‌కి, ఫ్యాషన్ సెన్స్?కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఫొటోలకు లైకులు, కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చూపిస్తున్నారుజాన్ అబ్రహం హీరోగా నటించిన 'సత్యమేవ జయతే' సినిమాతో ఐషా శర్మ బాలీవుడ్?కు పరిచయమైంది. తన తొలి సినిమాతోనే మంచి నటిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా, తన అందంతో యూత్?ను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత ఆమె కెరీర్ దూసుకుపోతుందని అందరూ ఊహించారు. విరామం ఇచ్చి, కొన్ని మ్యూజిక్ వీడియోలు, వెబ్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. మంచి కథతో బలమైన పాత్ర ద్వారా రీ ఎంట్రీ ఇవ్వాలని ఎదురుచూస్తోంది. సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఐషా శర్మ ఎప్పుడూ యాక్టివ్?గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన స్టైలిష్ ఫొటోషూట్లతో అభిమానులకు టచ్?లో ఉంటూ, తన క్రేజ్?ను ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటోంది.

## తరగని అందంతో ఆకట్టుకుంటున్న శ్రియా శరన్!

అయితే అలాంటి శ్రియా శరన్ కి సంబంధించి తాజాగా బీచ్ లో నెట్టెడ్ దుస్తుల్లో ఉన్న ఫోటోలు ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతున్నాయి.సినిమా హీరోయిన్స్ ఏం తింటారో ఏమో కానీ ఎంత ఏజ్ వచ్చినా కూడా తమ ఏజ్ అస్సలు మొహం మీద కనిపించనివ్వరు. 50 ఏళ్లు ఉన్నా కూడా పాతికేళ్ళ అమ్మాయి లాగే కనిపిస్తారు.. అలా వయసు పెరిగినా కూడా చెక్కుచెదరని అందంతో పాతికేళ్ల అమ్మాయి లాగే ఉండే హీరోయిన్ల లో సీనియర్ నటి శ్రియా శరన్ ఒకరు..ఈమె ఏజ్ 40 దాటింది. కానీ ఇంకా అందంలో కుర్ర హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తుంది. ఈమె అందం ముందు కుర్ర హీరోయిన్లు కూడా జుజూబి.. తేలిపోతారంతే.. అలాంటి పర్ఫెక్ట్ ఫిజిక్ ని మెయింటైన్ చేస్తూ.. తల్లయినా అందాన్ని కాపాడుకుంటూ వస్తుంది శ్రియా శరణ్. అయితే అలాంటి శ్రియా శరన్ కి సంబంధించి తాజాగా బీచ్ లో నెట్టెడ్ దుస్తుల్లో ఉన్న ఫోటోలు ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతున్నాయితాజాగా శ్రియా శరణ్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో వైట్ కలర్ మెష్ బీచ్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను అభిమానులతో పంచుకుంది.. ఈ ఫోటోలలో శ్రియా శరన్ గ్లామర్ తో పాటు ఆమెత్మ విశ్వాసం కూడా కనిపిస్తోంది.. అలా శ్రియా శరన్ అద్భుతమైన షీర్ బీచ్ లుక్ లో ఉన్న ఫోటోలు ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేయడంతో ఈ ఫొటోస్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా లో దుస్తులు కనిపించేలా ఈమె నెట్ డ్రెస్ ని స్టైల్ చేసిన విధానం ఆమెలో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని బయట పెడుతుంది. అయితే అలాంటి శ్రియా శరన్ కి సంబంధించిన ఈ హాట్ ఫొటోస్ కి అభిమానులు ఆకర్షితులవ్వడమే కాదు హాట్ కామెంట్లు కూడా పెడుతున్నారుఏజ్ పెరిగినా మీలో ఉన్న అందం మాత్రం తగ్గలేదు. రోజురోజుకీ మరీ ఇంత యంగ్ గా మారిపోతున్నారు ఏంటో అని కొంతమంది కామెంట్స్ పెడుతుంటే.. మరికొంత మందేమో అన్నం తింటున్నారా.. ? అందాన్ని తింటున్నారా? అర్థం అవడం లేదు అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. ఇక శ్రియా శరన్ సినీ కెరియర్ చూసుకుంటే.. ఒకప్పుడు వరుస సినిమాలతో ఇండస్ట్రీని షేక్ చేసిన శ్రియా శరన్ అప్పటి స్టార్ హీరోలందరితో కలిసి నటించిందికొత్త హీరోయిన్ల రాకతో ఈమె హవా తగ్గడంతో స్పెషల్ సాంగ్ లలో కూడా మెరిసింది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటిస్తూ ఇండస్ట్రీలో ముందుకు వెళ్తోంది. అలా రీసెంట్గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయినా తేజ సజ్జా మిరాయ్ మూవీలో హీరో తల్లి అంబికా అనే కీ రోల్ పోషించింది. ఈ కథ మొత్తం అంబికా చుట్టే తిరుగుతుంది.. అలా ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాల్లో ముందుకు వెళుతున్న శ్రియా శరన్ అప్పుడప్పుడు ఇలాంటి హాట్ ఫోటోలతో సోషల్ మీడియా లో హీట్ పుట్టిస్తోంది అని చెప్పవచ్చు.





## చూపు తిప్పుకోనివ్వని 'మన్మథుడు' బ్యూటీ.. స్టన్నింగ్!

లేటెస్ట్ గా ఆమె షేర్ చేసుకున్న ఫొటోలు ఇంటర్నెట్?లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకుపచ్చ రంగు చీరలో, ట్రెడిషనల్ సిల్వర్ జ్యువెలరీతో అచ్చం దేవకన్యలా మెరిసిపోతోంది.%కింగ్ నాగార్జున కెరీర్?లోని క్లాసిక్ చిత్రాల్లో ఒకటైన 'మన్మథుడు' సినిమాను, అందులోని హీరోయిన్ అన్షును తెలుగు ప్రేక్షకులు అంత తేలిగ్గా మర్చిపోలేరు. తన అమాయకమైన చూపులతో, అందమైన నవ్వుతో మొదటి సినిమాతోనే కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టింది ఈ ముద్దుగుమ్మ. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా మళ్లీ అభిమానులకు టచ్?లోకి వచ్చిందిలేటెస్ట్ గా ఆమె షేర్ చేసుకున్న ఫొటోలు ఇంటర్నెట్?లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకుపచ్చ రంగు చీరలో, ట్రెడిషనల్ సిల్వర్ జ్యువెలరీతో అచ్చం దేవకన్యలా మెరిసిపోతోంది. ఈ ఫొటోలలో ఆమె అందం, గ్రేస్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 'మన్మథుడు'తో బ్లాక్?బస్టర్ హిట్ అందుకున్న అన్షు, ఆ తర్వాత ప్రభాస్ సరసన 'రాఘవేంద్ర' సినిమాలో మెరిసిందికెరీర్ మంచి ఊపులో ఉన్న సమయంలోనే వ్యక్తిగత కారణాలతో ఇండస్ట్రీకి దూరమైంది. దీంతో చాలామంది అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే, చాలా ఏళ్ల విరామం తర్వాత సోషల్ మీడియాలో రీ ఎంట్రీ ఇచ్చి తన ఫ్యాన్స్?ను సర్?ప్రైజ్ చేసింది. ఇన్?స్టాగ్రామ్?లో యాక్టివ్?గా ఉంటూ, తన ఫ్యామిలీ విషయాలతో పాటు, అదిరిపోయే ఫొటోషూట్లతో అలరిస్తోంది. వయసు 40 ఏళ్ళు దాటినా కూడా ఆమె అందంతో నేటితరం హీరోయిన్స్ పోటీని ఇచ్చేలా ఉన్నట్లు అర్థమవుతుందిఇక రీసెంట్ గా సందీప్ కిషన్ హీరోగా చేసిన మజాకా సినిమాలో ఒక స్పెషల్ క్యారెక్టర్ తో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. సెకండ్ ఇన్నింగ్స్ బిజీ అవ్వాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా, ఇండస్ట్రీకి దూరమై ఇన్నేళ్లయినా అన్షులో అందం, ఆకర్షణ ఏమాత్రం తగ్గలేదని ఈ ఫొటోలు చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికీ అదే గ్రేస్?తో, అందంతో సోషల్ మీడియాలో తన క్రేజ్?ను నిలబెట్టుకుంటోంది.



## డిసెంబర్ లో దమ్ము చూపించేందుకు వచ్చేస్తున్నారు..!

%దసరా ఫైట్ తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులను అలరించడానికి డిసెంబర్ లో వరుస సినిమాలు వస్తున్నాయి. అందులో కొన్ని క్రేజీ సినిమాలు ఉన్నాయి. డిసెంబర్ 5న బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న అఖండ 2 భారీ అంచనాలతో వస్తుంది. అఖండ తర్వాత ఈ కాంబినేషన్ లో ఆ సినిమా కన్నా భారీ ప్లానింగ్ తో అఖండ 2 తాండవం వస్తుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారుక్రిస్మస్ టార్గెట్ తో రెండు సినిమాలు.అఖండ 2 వచ్చిన వారం తర్వాత యువ హీరో రోషన్ కనకాల మోగ్లీ వస్తుంది. కలర్ ఫోటో తర్వాత సందీప్ రాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా ఇది. ప్రమోషన్స్ అయితే ఇంప్రెస్ చేస్తున్నాయి. మోగ్లీ సినిమా డిసెంబర్ రెండో వారం అంటే 12న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత రెండు వారాల గ్యాప్ తో డిసెంబర్ 25 అంటే క్రిస్మస్ టార్గెట్ తో రెండు సినిమాలు వస్తున్నాయి. అందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక హీరోగా వస్తున్న ఛాంపియన్ ఒకటి ఉందిరోషన్ హీరోగా పెళ్లిసందడి వచ్చింది. ఆ సినిమా తర్వాత గ్యాప్ తీసుకుని ఛాంపియన్ చేస్తున్నాడు. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది. డిసెంబర్ 25న ఈ మూవీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వైజయంతి, స్వప్నా సినిమాస్ చేస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై అంచనాలు ఉన్నాయి. రోషన్ మీద నిర్మాతలు భారీగానే ఖర్చు పెట్టారని టాక్అనుదీప్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్.ఇక డిసెంబర్ 25 క్రిస్మస్ కి ఫంకీతో వస్తున్నాడు విశ్వక్ సేన్. జాతిరత్నాలు, ప్రిన్స్ తర్వాత డైరెక్టర్ అనుదీప్ కెవి డైరెక్షన్ లో ఈ సినిమా వస్తుంది. రీసెంట్ గా రిలీజైన ఫంకీ టీజర్ ఇంప్రెస్ చేసింది. అనుదీప్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా వస్తుంది. ఫంకీ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె కూడా సినిమాకు హైలెట్ అవనుంసో డిసెంబర్ 25న క్రిస్మస్ కి ఫంకీ ఎంటర్టైన్ చేయబోతున్నాడు. డిసెంబర్ లో స్ట్రైట్ తెలుగు సినిమాలైతే ఈ నాలుగు వస్తున్నాయి. ఇంకా ఇవి కాకుండా డబ్బింగ్ సినిమాల రిలీజ్ లు ఉండనే ఉంటాయి. తెలుగు మార్కెట్ పై డబ్బింగ్ సినిమాల ఎఫెక్ట్ తెలిసిందే. మరి క్రిస్మస్ కి ఏ డబ్బింగ్ సినిమా వస్తుందో చూడాలిప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ రాలేదు. తమిళ సినిమాలు చాలా సినిమాలు క్యూలైన్ లో ఉన్నాయి. సూర్య కరుప్పు, కార్తీ వా వాతియార్ తో పాటు రవి మోహన్ జినీ ఇలా వరుస సినిమాలు ఉన్నాయి. ఇవి తెలుగులో కూడా మంచి రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రదీప్ రంగనాథ్ ఎల్.ఐ.కె కూడా డిసెంబర్ రిలీజ్ ఉంటుంది. డ్యూడ్ సక్సెస్ అయితే ఆ సినిమాకు తెలుగులో మంచి రిలీజ్ దొరికే ఛాన్స్ ఉంటుంది.

## దివాళీ వైబ్స్.. దీపాల వెలుగుల్లో మరింత అందంగా బుట్టబొమ్మ!

ఈ పార్టీలో రెడ్ కలర్ డ్రెస్ లో పూజా హెగ్డే అందాలు ఆరబోసింది. స్లీవ్ లెస్ డ్రెస్ తో పార్టీలో ఉన్న అందరిలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింమేడం సార్ మేడమ్ అంతే అని పూజా హెగ్డేను ఇందుకే అంటారు కావచ్చు.. తాజాగా పూజా హెగ్డేకి సంబంధించి హాట్ ఫొటోస్ వైరలవుతున్నాయి. పూజా హెగ్డే తాజాగా దివాళి సందర్భంగా బాలీవుడ్ ఫిలిం ప్రొడ్యూసర్ రమేష్ తౌరాణి ఇచ్చిన దివాలీ పార్టీలో మెరిసింది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా రమేష్ తౌరాణి దీవాలీ పార్టీ కోసం ఎంతోమంది బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించారు. అలా ఈ పార్టీకి ఎంతోమంది బాలీవుడ్ సెలబ్రిటీలు వచ్చారు. అందులో భాగంగానే ఈ పార్టీకి పూజా హెగ్డే కూడా వెళ్ళింది. ఈ పార్టీలో రెడ్ కలర్ డ్రెస్ లో పూజా హెగ్డే అందాలు ఆరబోసింది. స్లీవ్ లెస్ డ్రెస్ తో పార్టీలో ఉన్న అందరిలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిందిఅయితే ఈ ఫోటోలను పూజా హెగ్డే తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో కూడా షేర్ చేసింది. అంతేకాదు దీపావళి మొత్తం ఇక్కడే ఉంది అన్నట్లుగా "దివాళి ఇస్ హియర్" అని క్యాప్షన్ ఇచ్చింది. పూజా హెగ్డే ని ఈ డ్రెస్ లో చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు అంటూ ఈ ఫోటోలు చూసినా అభిమానులు మైమరచిపోతున్నారు.చాలామంది ఈ ఫోటోలు చూసి రెడ్ మిర్చిలా హాట్ హాట్ గా ఉన్నావు.. గార్జియస్ అద్భుతంగా ఉన్నావు..రెడ్ డ్రెస్ లో నిన్ను చూస్తుంటే మా మతిపోతుంది అంటూ చాలామంది ఫైర్ ఎమోజిస్ తో కామెంట్లు పెడుతున్నారు. ఈ రెడ్ కలర్ డ్రెస్ లో పూజా హెగ్డే ఆత్మవిశ్వాసం మరింత రెట్టింపు అయ్యిందిరెడ్ డ్రెస్ లో బుట్ట బొమ్మలా కనిపిస్తున్న పూజ హెగ్డే ని అలా చూస్తూ ఉండిపోతున్నారు ఫాలోవర్స్. అంతేకాకుండా తన రొమాంటిక్ లుక్ తో స్మైలింగ్ ఫేస్ తో చూసే వాళ్లందర్నీ తన చూపుతోనే కట్టిపడేస్తుంది. ఈ డ్రెస్సు లో పూజ హెగ్డే ఫ్యాషన్ తో పాటు ట్రెడిషన్ ని కూడా ఎంత ఫాలో అవుతుందో అర్థం చేసుకోవచ్చు.గ్లామర్ గా కనిపించడంతోపాటు ట్రెడిషన్ ని ఫాలో అవుతూ పూజ హెగ్డే వేసుకున్న డ్రెస్సు పై చాలా మంది కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. అలా ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా ఉండే పూజ హెగ్డే తాజా స్టైలిష్ ఫోటోలకి మాత్రం చాలా మంది అభిమానులు ఫిదా అయిపోతున్నారఇక గత కొద్ది రోజులుగా చూసుకుంటే పూజ హెగ్డే కెరియర్ కాస్త డౌన్ ఫాల్ అయింది అని చెప్పుకోవచ్చు. వరుస ఫ్లాపుల వల్ల ఆమె కెరియర్ కాస్త ఇరుకున పడింది. ఈ హీరోయిన్ ఈ మధ్యనే రజినీకాంత్ కూలీ మూవీలో మోనికా అనే స్పెషల్ సాంగ్ చేసింది. ఈ సాంగ్ ఇంటర్నెట్ లో ఎంత వైరల్ అయిందో చెప్పనక్కర్లేదు. కూలీ మూవీతో మళ్లీ సినిమాలలో బిజీ అయిపోయిన పూజ హెగ్డే చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. అలా దుల్కర్ సల్మాన్ తో చేస్తున్న లవ్ స్టోరీ మూవీతో పాటు రాఘవ లారెన్స్ కాంచన 4 లో కూడా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ లో హై జవానీ తో ఇష్క్ హోనా హై అనే మూవీలో కూడా చేస్తుంది..




## ఆ ఒక్క హిట్ కోసం.. నితిన్ మళ్ళీ 'ఇష్క్' మోడ్‌లోకి?

%ఒక సక్సెస్ ఎంత కిక్ ఇస్తుందో, ఒక ఫెయిల్యూర్ అంతకంటే పెద్ద పాఠాన్ని నేర్పుతుంది. యంగ్ హీరో నితిన్‌కు ఇప్పుడు సరిగ్గా అదే ఎదురవుతోంది. 'రాబిన్‌హుడ్', 'తమ్ముడు' చిత్రాలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటే, ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా నిరాశపరిచాయి. ఈ బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్లతో నితిన్ ఇప్పుడు తన కెరీర్‌ను పునసమీక్షించుకునే పనిలో పడ్డాడు. ప్రతీ అడుగును ఆచితూచి వేస్తూ, తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నాడు.ఈ పునరాలోచనలో భాగంగా, నితిన్ కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకున్నాడు. ఎంతో క్రేజ్ ఉన్న 'బలగం' ఫేమ్ వేణు యెల్దండి దర్శకత్వంలో చేయాల్సిన 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ నుంచి, అలాగే విలక్షణ దర్శకుడు విక్రమ్ కె కుమార్ స్పోర్ట్స్ డ్రామా నుంచి కూడా తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. బడ్జెట్ మార్కెట్ అంటూ రకరకాల వార్తలు వస్తున్నాయి ఇది కేవలం సినిమాలను వదులుకోవడం కాదు, తన ప్రస్తుత ఇమేజ్‌కు, మార్కెట్‌కు ఏ కథ సరిపోతుందో లోతుగా విశ్లేషించుకుంటున్నాడనడానికి నిదర్శనం.ప్రస్తుతం నితిన్ కొత్త దర్శకులు, సరికొత్త కథల వైపు చూస్తున్నాడు. 'లిటిల్ హార్ట్స్'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన సాయి మార్తాండ్‌తో ఒక ఫ్రెష్ లవ్ స్టోరీ కోసం చర్చలు జరుపుతున్నాడని టాక్ వచ్చింది.










Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*